RNI No. APTEL/2008/23088

తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

EDITOR :Boorla Venkatesham KARIMNAGAR VOLUME:18 ISSUE:138 THURSDAY ,OCTOBER 29 ,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :138 గురువారం, అక్టోబర్ 29, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI



‘ఏఐ సాక్షమ్’ కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు భట్టి విక్రమార్క




తెలంగాణ పత్రిక : ఏఐతో ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యమని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ఏఐ వినియోగ లక్ష్యమని పేర్కొన్నారు. – మిగతా2లో

ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రావద్దు..



నీటి నాణ్యత పై రాజీ పడొద్దని అధికారులను తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో ఎస్‌టీపీలు, ట్రీటెడ్ వాటర్ పై సీఎం బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎస్‌పీడీసీఎల్ ఎండీ జితేశ్ వి. పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి హాజరయ్యారు. – మిగతా2లో

ఫార్ములా ఈ కేసులో కేటీఆర్‌కు తాత్కాలిక ఊరట



-ఏసీబీ, పాస్‌పోర్ట్ అధికారులకు కోర్టు నోటీసుల జారీ

-కేసు తదుపరి విచారణ నవంబర్ 6కు వాయిదా

-కేటీఆర్ పాస్‌పోర్ట్ వివాదం.. యథాతథ స్థితి కొనసాగించాలన్న హైకోర్టు

2



కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పై మోడీ వ్యంగాస్త్రాలు 2

దేశవ్యాప్తంగా పలు రాష్ట్రాల్లో ఇటీవల జరిగిన శాసనమండలి ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పాలుకావడంపై ప్రధాని నరేంద్ర మోదీ



జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌తో ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం..!

– మిగతా2లో

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది: కాంగ్రెస్ సర్కార్ పై హరీశ్ రావు ధ్వజం

మూసీ ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా బీఆర్ఎస్ నేతలను దిగ్బంధించారన్న హరీశ్

కరవుతో అల్లాడుతున్న రైతులను ఆదుకోవడం చేతకాని ప్రభుత్వమని విమర్శ

ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్న

2

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాల జాబితాపై బండి సంజయ్ విమర్శలు

-కరవు మండలాల జాబితా అశాస్త్రీయమన్న బండి సంజయ్

-కరీంనగర్ పార్లమెంట్ పరిధికి తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపణ

-35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా విస్మరించారని ఆగ్రహం

– మిగతా2లో



తెలంగాణలో భారీగా ఐఏఎస్ ల బదిలీలు

ఐఏఎస్ అధికారుల బదిలీలు, పోస్టింగులు – ఉత్తర్వులు జారీ

పరిపాలనా అవసరాల దృష్ట్యా పలువురు ఐఏఎస్ అధికారులను బదిలీ చేస్తూ, అదనపు బాధ్యతలు అప్పగిస్తూ తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.



18

ఉమ్మడి కరీంనగర్‌లో వరి రైతులకు భలే గిరాకీ కల్లాల వద్దే తక్షణ చెల్లింపులతో ధాన్యం కొనుగోలు



తెలంగాణ పత్రిక ప్రతినిధి జగిత్యాల:ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గి, దేశవ్యాప్తంగా వరి దిగుబడి పడిపోవడంతో మార్కెట్‌లో ధాన్యానికి తీవ్ర డిమాండ్ ఏర్పడింది. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వరి రైతులకు ఊహించని రీతిలో మంచి రోజులు వచ్చాయి. ప్రభు త్వ కొనుగోలు కేంద్రాల కంటే ప్రైవేట్ వ్యాపారులే నేరుగా రైతు ల పొలాల వద్దకు వచ్చి, మద్దతు ధర కంటే ఎక్కువ చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.సాధారణంగా ప్రభుత్వ కొను గోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలంటే – మిగతా2లో

మైక్రోసాఫ్ట్‌లో భారీ బైఅవుట్ ఆఫర్.!





60 వేల మందికి స్వచ్ఛంద నిష్క్రమణ అవకాశం.. ఐటీ వర్గాల్లో చర్చ..!

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

హైదరాబాద్: ప్రపంచ సాంకేతిక దిగ్గజం మైక్రోసాఫ్ట్ తీసుకున్న తాజా నిర్ణయం ఐటీ పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సంస్థలో మారుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 60 వేల మంది ఉద్యోగులకు వర్తించేలా స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పథకాన్ని (వాలంటరీ ఎగ్జిట్ ఆఫర్) ప్రకటించింది. సంస్థాగత మార్పులతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై భారీ పెట్టుబడులు పెడుతున్న తరుణంలో ఈ ప్రకటన వెలువడింది. – మిగతా2లో

గాంధీ భవన్ వద్ద ఉద్రిక్తత హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..!

2



తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా విజన్

ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రావద్దు..

ఈ సందర్భంగా అధికారులకు పలు కీలక అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఈ సమీక్షకు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సీఎంఓ కార్యదర్శి మాణిక్ రాజ్, పాఠశాల విద్యాశాఖ డైరెక్టర్ నవీన్ నికోలస్, సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ సృజన, మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణారెడ్డి, జల మండలి ఎండీ అశోక్ రెడ్డి, టీజీఎన్‌పీడీసీఎల్ ఎండీ జితేశ్ వి. పాటిల్, కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవి, సమాచార, పౌర సంబంధాల శాఖ ప్రత్యేక కమిషనర్ ముకుందరెడ్డి హాజరయ్యారు. ట్రీటెడ్ వాటర్ ట్రీట్‌మెంట్ ప్లాంట్‌లో ఏఐ టెక్నాలజీని వినియోగించాలని మార్గనిర్దేశం చేశారు.

స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలి..

ప్రతి ప్లాంట్ దగ్గర స్పెషల్ ఆఫీసర్‌ను నియమించాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. ఈ ప్లాంట్లను కమాండ్ కంట్రోల్ సెంటర్‌తో అనుసంధానం చేయాలని సూచించారు. ఈ ప్లాంట్ల పై హైడ్రా మానిటరింగ్ ఉండాలని దిశానిర్దేశం చేశారు. ఔటర్ రింగ్ రోడ్డుతో పాటు ఇతర ప్రాంతాల్లో ల్యాండ్‌స్కేప్ లు, రోడ్ క్లీనింగ్‌కు ట్రీటెడ్ వాటర్‌ను మాత్రమే వాడాలని సూచించారు. సెక్రటేరియట్, సీఎం కార్యాలయం ల్యాండ్‌స్కేప్‌లతో పాటు పబ్లిక్ పార్కుల్లో కూడా ట్రీటెడ్ వాటర్‌ను వినియోగించాలని నిర్దేశించారు. రైల్వే డిపార్ట్‌మెంట్‌తో పాటు మెట్రో రైల్‌ను కూడా ఈ పరిధిలోకి తీసుకురావాలని తెలిపారు. ప్రభుత్వ కార్యాలయాల్లో ఇతర అవసరాల కోసం వందశాతం ట్రీటెడ్ వాటర్‌ను వాడాల్సిందేనని.. దీన్ని తప్పనిసరి చేయాలని ఆదేశించారు.

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలి..

ట్రీటెడ్ వాటర్ ట్యాంకర్లను ట్రాక్ చేయాలని.. దీని పై విస్తృత ప్రచారం కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశించారు. ఈ వాటర్ కోసం టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేయాలని సూచించారు. ట్రీటెడ్ వాటర్‌నే వినియోగించాలని.. భవన నిర్మాణ అనుమతుల సమయంలోనే ఈ నిబంధనను విధించాలని మార్గనిర్దేశం చేశారు. ట్రీటెడ్ వాటర్ ప్లాంట్లను సోలార్ పవర్‌తో నడిపే అవకాశాలను పరిశీలించాలని సూచించారు.ప్రైవేట్ ఎస్‌టీపీలను ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

నీటి సరఫరా పై నిరంతరం పర్యవేక్షించాలి..

డేటా సెంటర్లకు కూడా ట్రీటెడ్ వాటర్‌ను అందించాలని ముఖ్యమంత్రి సూచించారు. నవంబర్ 1వ తేదీ నుంచి డిసెంబర్ వరకు ఆదేశాలు అమలయ్యేలా చూడాలని ఆదేశించారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా చర్యలు ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ తాగునీటి సమస్య రాకుండా చర్యలు తీసుకోవాలని.. అధికారులు నిర్లక్ష్యంగా ఉండవద్దని హుకుం జారీ చేశారు. మంచి నీటి సరఫరా పై నిరంతరం పర్యవేక్షించాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు.

ఉమ్మడి కరీంనగర్‌లో వరి రైతులకు భలే గిరాకీ కల్లాల వద్దే తక్షణ చెల్లింపులతో ధాన్యం కొనుగోలు

ఈ ఏడాది ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తగ్గి, దేశవ్యాప్తంగా వరి దిగుబడి పడిపోవడంతో మార్కెట్‌లో ధాన్యానికి తీవ్ర డిమాండ్ ఏర్పడింది. దీంతో ఉమ్మడి కరీంనగర్ జిల్లాలోని వరి రైతులకు ఊహించని రీతిలో మంచి రోజులు వచ్చాయి. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల కంటే ప్రైవేట్ వ్యాపారులే నేరుగా రైతుల పొలాల వద్దకు వచ్చి, మద్దతు ధర కంటే ఎక్కువ చెల్లించి ధాన్యం కొనుగోలు చేస్తున్నారు.ఎసాధారణంగా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం విక్రయించాలంటే నిర్ణీత తేమ శాతం వచ్చే వరకు ఆరబెట్టడం, తూర్పార పట్టడం, హమాలీ చార్జీలు మరియు రవాణా ఖర్చులు వంటివన్నీ రైతులే భరించాల్సి వచ్చేది. కానీ ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు మరియు ఏజెంట్లు ఎటువంటి నిబంధనలు లేకుండా పచ్చి వడ్లనే నేరుగా కల్లాల వద్దే తూకం వేసి కొనుగోలు చేస్తున్నారు. కొనుగోలు చేసిన వెంటనే తక్షణమే నగదు చెల్లిస్తుండటంతో శ్రమ మరియు ఖర్చు రెండూ కలిసివస్తున్నాయని రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. ఈసారి ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా కరీంనగర్‌లో రెండు లక్షల అరవై ఐదు వేల ఎకరాలు, పెద్దపల్లిలో రెండు లక్షల పదిహేను వేల ఎకరాలు, జగిత్యాలలో మూడు లక్షల ఎకరాలు, రాజన్న సిరిసిల్ల జిల్లాలో లక్షన్నర ఎకరాల్లో వరి సాగైంది. ప్రస్తుతం ప్రభుత్వం ఏ-గ్రేడ్ రకం వరికి రెండు వేల నాలుగు వందల అరవై ఒక్క రూపాయి కనీస మద్దతు ధరగా నిర్ణయించింది. దానికి ప్రభుత్వ బోనస్ ఐదు వందల రూపాయలు కలిపితే క్వింటాకు రెండు వేల తొమ్మిది వందల అరవై ఒక్క రూపాయి దక్కుతుంది. అయితే దీనికి అయ్యే రవాణా, కూలీల ఖర్చులు తీసివేస్తే రైతుకు మిగిలేది తక్కువ మొత్తమే. ప్రస్తుతం ప్రైవేట్ వ్యాపారులు పోటీపడి కొనుగోలు చేస్తుండటంతో సాధారణ వడ్ల ధర క్వింటాకు రెండు వేల ఎనిమిది వందల నుండి మూడు వేల రూపాయల వరకు పలుకుతోంది. ముఖ్యంగా సన్న వడ్లకు విపరీతమైన డిమాండ్ ఉండటంతో పొలాల వద్దే క్వింటాకు మూడు వేల ఐదు వందల రూపాయల వరకు చెల్లించి కొనుగోలు చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాపారులతో పాటు నల్గొండ, మిర్యాలగూడ మరియు ఆంధ్రప్రదేశ్ నుంచి వచ్చిన వ్యాపారులు సైతం ఏజెంట్లను ఏర్పాటు చేసుకుని ధాన్యాన్ని తరలిస్తున్నారు. మరోవైపు ప్రస్తుతం వరి కోతలు ముమ్మరంగా సాగుతున్నాయని, నవంబర్ ఇరవై నాటికి పూర్తి కావచ్చునని వ్యవసాయ విస్తరణాధికారి రవితేజ తెలిపారు. వ్యాపారులు మద్దతు ధర కంటే తక్కువకు కొనుగోలు చేయకుండా రైతులు జాగ్రత్తపడాలని, త్వరలోనే ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను కూడా ప్రారంభిస్తామని ఆయన వెల్లడించారు. ఇక పంట చేతికొచ్చిన రైతులు ఆనందంలో ఉంటే, వర్షాభావం వల్ల ఆలస్యంగా వరి సాగు చేసిన రైతులు మాత్రం నీరు అందక పంటను కాపాడుకునేందుకు తీవ్రంగా శ్రమిస్తున్నారు. కోతలు పూర్తయ్యే వరకు వ్యాపారులు కుమ్మక్కు కాకుండా ఇదే ధర లభిస్తే ఈ ఏడాది రైతులకు మంచి లాభాలు సమకూరినట్లే...

మైక్రోసాఫ్ట్‌లో భారీ బైఅవుట్ ఆఫర్.!

హైదరాబాద్: ప్రపంచ సాంకేతిక దిగ్గజం మైక్రోసాఫ్ట్ తీసుకున్న తాజా నిర్ణయం ఐటీ పరిశ్రమలో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. సంస్థలో మారుతున్న వ్యాపార అవసరాలకు అనుగుణంగా ప్రపంచవ్యాప్తంగా సుమారు 60 వేల మంది ఉద్యోగులకు వర్తించేలా స్వచ్ఛంద ఉద్యోగ విరమణ పథకాన్ని (వాలంటరీ ఎగ్జిట్ ఆఫర్) ప్రకటించింది. సంస్థాగత మార్పులతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ), క్లౌడ్ కంప్యూటింగ్ వంటి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంపై భారీ పెట్టుబడులు పెడుతున్న తరుణంలో ఈ ప్రకటన వెలువడింది. అయితే ఈ నిర్ణయాన్ని ఉద్యోగుల అందరినీ ఒకేసారి తొలగించే చర్యగా భావించడం సరికాదు. సంస్థలోని అర్హులైన ఉద్యోగులు ఆర్థిక సహాయంతో స్వచ్ఛందంగా విడిపోయేందుకు మాత్రమే కంపెనీ ఈ వీఈఓ ఆఫర్‌ను ప్రవేశపెట్టింది. ప్రపంచవ్యాప్తంగా మైక్రోసాఫ్ట్‌లోని 2.23 లక్షల మంది పూర్తికాల ఉద్యోగుల్లో సుమారు నాలుగో వంతు సిబ్బందికి ఈ అర్హత ఉన్నప్పటికీ, ఎంతమంది ఉద్యోగులు ఈ అవకాశాన్ని వినియోగించుకుంటారనే దానిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. హైదరాబాద్ సహా దేశంలోని ప్రధాన ఐటీ కేంద్రాలపై దీని ప్రభావం ఏ స్థాయిలో ఉంటుందనేది ఆసక్తికరంగా మారింది. భారత్‌లో మైక్రోసాఫ్ట్‌కు దాదాపు 23 వేల మంది సిబ్బంది ఉన్నారు. అయితే హైదరాబాద్‌లో ఎంత మంది ఉద్యోగులకు ఈ ఆఫర్ వర్తిస్తుందనే పూర్తి వివరాలను కంపెనీ అధికారికంగా వెల్లడించలేదు. మరోవైపు భారత్‌లో క్లౌడ్, ఏఐ మౌలిక సదుపాయాల విస్తరణకు కంపెనీ భారీ పెట్టుబడులను కూడా ప్రకటించింది. కాబట్టి హైదరాబాద్‌లోని ఉద్యోగుల అందరికీ తక్షణమే ముప్పు ఏర్పడిందనే నిర్ధారణకు రావడం సముచితం కాదు.

కేటీఆర్ పాస్‌పోర్ట్ వివాదం.. యథాతథ స్థితి కొనసాగించాలన్న హైకోర్టు

ఫార్ములా ఈ రేస్ నిధుల మళ్లింపు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీ రామారావుకు తెలంగాణ హైకోర్టులో తాత్కాలిక ఊరట లభించింది. ఆయన పాస్‌పోర్ట్‌కు సంబంధించి జారీ అయిన నోటీసుల విషయంలో యథాతథ స్థితి (స్టేటస్ కో) కొనసాగించాలని న్యాయస్థానం మధ్యంతర ఉత్తర్వులు జారీ చేసింది. ఫార్ములా ఈ కేసులో విచారణ జరుపుతున్న అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ), కేటీఆర్ పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకోవాలని కోరుతూ ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయానికి (ఆర్‌పీవో) లేఖ రాసింది. ఏసీబీ అభ్యర్థన మేరకు పాస్‌పోర్ట్ అధికారులు కేటీఆర్‌కు షోకాజ్ నోటీసులు జారీ చేశారు. ఈ నోటీసులను సవాలు చేస్తూ కేటీఆర్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై విచారణ చేపట్టిన ఉన్నత న్యాయస్థానం, పాస్‌పోర్ట్ నోటీసుల ప్రక్రియలో యథాతథ స్థితిని పాటించాలని ఆదేశించింది. ప్రతివాదులుగా ఉన్న ఏసీబీ, పాస్‌పోర్ట్ అధికారులకు నోటీసులు జారీ చేస్తూ, వారి వాదనలను కౌంటర్ అఫిడవిట్ రూపంలో సమర్పించాలని సూచించింది. అనంతరం, కేసు తదుపరి విచారణను నవంబర్ 6వ తేదీకి వాయిదా వేసింది. హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులతో కేటీఆర్ పాస్‌పోర్ట్‌ను స్వాధీనం చేసుకునే ప్రక్రియకు ప్రస్తుతానికి అడ్డుకట్ట పడినట్లయింది.

తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన కరవు మండలాల జాబితాపై బండి సంజయ్ విమర్శలు

తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన కరవు మండలాల జాబితాపై కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. ఈ జాబితా అత్యంత అశాస్త్రీయంగా, పక్షపాత ధోరణితో ఉందని ఆయన ఆరోపించారు. కేవలం మొక్కుబడిగా ఈ జాబితాను తయారు చేశారని మండిపడ్డారు. ముఖ్యంగా కరీంనగర్ పార్లమెంటరీ నియోజకవర్గానికి ప్రభుత్వం తీవ్ర అన్యాయం చేసిందని బండి సంజయ్ అన్నారు. 35 శాతం వర్షపాతం లోటు ఉన్న మండలాలను కూడా జాబితాలో చేర్చకపోవడం ప్రభుత్వ ఉద్దేశాన్ని స్పష్టం చేస్తోందన్నారు. హుస్నాబాద్, వేములవాడ, సిరిసిల్ల, మానకొండూరు, చొప్పదండి, హుజూరాబాద్ నియోజకవర్గాల్లోని తీవ్ర కరవు పరిస్థితులు ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. పంట పొలాలు బీళ్లుగా మారినా, ప్రజలు తాగునీటి ఎద్దడితో అల్లాడుతున్నా ప్రభుత్వం పట్టించుకోకపోవడం దారుణమన్నారు. నష్టపరిహారం ఖర్చులు తప్పించుకోవాలనే ఉద్దేశంతోనే కరీంనగర్‌ను ఉద్దేశపూర్వకంగా విస్మరించారా? అని ఆయన నిలదీశారు. క్షేత్రస్థాయిలో అధికారులు పర్యటించి రైతులతో మాట్లాడితేనే కరవు తీవ్రత స్పష్టంగా తెలుస్తుందని సూచించారు. కరవు మండలాలను ఏ ప్రాతిపదికన, ఏ గణాంకాల ఆధారంగా గుర్తించారో తెలుపుతూ ప్రభుత్వం తక్షణమే శ్వేతపత్రం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రతి మండలానికి వర్షపాతం లోటు, సాగు విస్తీర్ణం, పంట నష్టం, భూమిలో తేమ వంటి అంశాలను విడివిడిగా పరిశీలించి, అర్హులైన అన్ని మండలాలను జాబితాలో చేర్చాలని కోరారు. ప్రభుత్వం రాజకీయ ప్రయోజనాలను పక్కనపెట్టి, వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవాలని హితవు పలికారు. లేనిపక్షంలో రైతుల పక్షాన పోరాటాన్ని మరింత ఉద్ధృతం చేస్తామని హెచ్చరించారు.

‘ఏఐ సాక్షమ్’ కార్యక్రమాన్ని ప్రారంభించిన మల్లు భట్టి విక్రమార్క

‘ఏఐ సాక్షమ్’ ప్రారంభోత్సవంలో భట్టి విక్రమార్క బుధవారం పాల్గొని, మాట్లాడారు.ప్రభుత్వ కార్యాలయాల్లో పనుల వేగం పెంచాలని అధికారులను ఆదేశించారు. ప్రజల సమస్యలను సకాలంలో పరిష్కరించాలని దిశానిర్దేశం చేశారు. ఆయా కార్యాలయాల్లో ఆదా అయ్యే సమయాన్ని ప్రజలకు కేటాయించాలని సూచించారు.

కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలి..

రైతులు, పింఛనుదారులు కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి మారాలని భట్టి విక్రమార్క తెలిపారు.ప్రభుత్వ ఉద్యోగుల సామర్థ్యం పెంపొందించేందుకే ‘ఏఐ సాక్షమ్’ను వినియోగిస్తున్నట్లు వెల్లడించారు. ప్రజాధనం వినియోగం, ప్రాజెక్టుల వ్యయాల విశ్లేషణకు ఏఐ ఉపయోగపడుతుందని వివరించారు. సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరుతున్నాయో, లేదో గుర్తించవచ్చని చెప్పుకొచ్చారు. విద్యుత్ డిమాండ్ అంచనా, పరికరాల లోపాల గుర్తింపులో ఏఐ కీలకంగా ఉపయోగపడుతుందని వెల్లడించారు.

ఏఐతో సమయం ఆదా..

ప్రభుత్వ ఉత్తర్వులు, నివేదికల తయారీలో ఏఐతో సమయం ఆదా అవుతుందని భట్టి విక్రమార్క తెలిపారు.ఏఐ ఇచ్చే సమాచారాన్ని అధికారులు తప్పనిసరిగా ధ్రువీకరించుకోవాలని సూచించారు.ప్రజల వ్యక్తిగత సమాచార భద్రతకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని ఉద్ఘాటించారు. ఏఐ నిర్ణయాలపై మానవ పర్యవేక్షణ తప్పనిసరి అని చెప్పారు. ఏఐ వినియోగంలో తప్పులకు బాధ్యత వహించే వ్యక్తి ఎవరో స్పష్టత ఉండాలని అన్నారు. చిన్నస్థాయి ప్రయోగాల తర్వాతే ఏఐ వ్యవస్థల విస్తరణ చేపట్టాలని మార్గనిర్దేశం చేశారు. ప్రజలకు పారదర్శకమైన, వేగవంతమైన సేవలే ఏఐ విజయానికి కొలమానమని మల్లు భట్టి విక్రమార్క పేర్కొన్నారు.

గాంధీ భవన్ వద్ద ఉద్రిక్తత హరీష్ రావు దిష్టిబొమ్మ దహనం చేసిన కాంగ్రెస్ శ్రేణులు..!

ఈ ఏడాది ఎల్?నినో ప్రభావం వల్ల ప్రకృతి సిద్ధంగా వచ్చిన కరువును కూడా కాంగ్రెస్ ప్రభుత్వంపై అంటకడుతూ మాజీ మంత్రి హరీష్ రావు తప్పుడు ప్రచారం చేస్తున్నారని కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజలను తప్పుదోవ పట్టించేలా రాజకీయ లబ్ది కోసం మాట్లాడటం సరికాదని మండిపడుతూ హైదరాబాద్‌లోని గాంధీ భవన్ ముందు కాంగ్రెస్ శ్రేణులు భారీ నిరసన ప్రదర్శన చేపట్టాయి. ఈ సందర్భంగా హరీష్ రావుకు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ ఆయన దిష్టిబొమ్మను దహనం చేశారు. వాస్తవాలు విస్మరించి బురదజల్లే వ్యాఖ్యలను ఉపసంహరించుకోకపోతే రాబోయే రోజుల్లో నిరసనలను మరింత ఉధృతం చేస్తామని కాంగ్రెస్ నాయకులు హెచ్చరించారు...

కాంగ్రెస్ పార్టీ ఘోర పరాజయం పై మోడీ వ్యంగాస్త్రాలు

తీవ్రస్థాయిలో వ్యంగ్యాస్త్రాలు సంధించారు. ఆ పార్టీ ఎన్ని ఎమ్మెల్సీ స్థానాల్లో గెలిచిందో ఊహించాలంటూ సోషల్ మీడియా వేదికగా ఎద్దేవా చేశారు. ఈ మేరకు సామాజిక మాధ్యమం ‘ఎక్స్’ (ట్విట్టర్) వేదికగా కాంగ్రెస్‌ను విమర్శిస్తూ ప్రధాని మోదీ ఒక పోస్ట్ చేశారు. “యూపీ, బిహార్, మహారాష్ట్ర, కర్ణాటక వంటి నాలుగు పెద్ద రాష్ట్రాల్లో మొత్తం 28 శాసనమండలి స్థానాలకు ఇటీవల ఎన్నికలు జరిగాయి. ఆ ఎన్నికలన్నీ కూడా ప్రతిపక్షాలు నిరంతరం డిమాండ్ చేస్తున్నట్లే బ్యాలెట్ పద్ధతిలోనే జరిగాయి. మరి బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఎన్ని స్థానాలు గెలుచుకుందో ఒకసారి ఊహించండి” అంటూ మోదీ కాంగ్రెస్‌పై ఘాటు సెటైర్లు వేశారు. ఈవీఎంలపై ప్రతిపక్షాలు నిరంతరం ఆరోపణలు చేస్తూ, బ్యాలెట్ పేపర్ల విధానమే కావాలని పట్టుబడుతున్న నేపథ్యంలో.. బ్యాలెట్ పద్ధతిలో జరిగిన ఎన్నికల్లోనూ కాంగ్రెస్ పరాజయం పాలవ్వడాన్ని ప్రధాని మోదీ ఈ సందర్భంగా ప్రస్తావిస్తూ కౌంటర్ ఇచ్చారు.

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్‌తో ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ ఆగ్రహం..!

జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్యపై ఎంపీ ఈటల రాజేందర్ చేపట్టిన పాదయాత్ర రెండో రోజుకు చేరింది. ఎనిమిది గ్రామాలను కలుపుతూ సాగుతున్న ఈ పాదయాత్రలో ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. ప్రభుత్వ నిర్లక్ష్యంతోనే జవహర్‌నగర్ డంపింగ్ యార్డ్ సమస్య తీవ్ర రూపం దాల్చిందని, ఇక్కడి వ్యర్థాల నిర్వహణ సరిగా లేక కాలుష్యం పెరిగి ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు వాటిల్లుతోందని ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. స్థానికులు పడుతున్న కాలుష్య తిప్పలను తొలగించేంత వరకు తమ పోరాటం ఆగదని ఆయన స్పష్టం చేశారు...

రాష్ట్రంలో ఎమర్జెన్సీ పాలన నడుస్తోంది: కాంగ్రెస్ సర్కార్ పై హరీశ్ రావు ధ్వజం

మూసీ నది ప్రాజెక్టుపై ప్రజాభిప్రాయ సేకరణకు హాజరుకాకుండా బీఆర్ఎస్ నేతలను గృహనిర్బంధం చేశారని ఆ పార్టీ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎమర్జెన్సీ తరహా పాలన సాగిస్తూ, ప్రతిపక్షాల గొంతు నొక్కుతోందని ఆయన తీవ్రస్థాయిలో విమర్శించారు. హైదరాబాద్‌లోని వాలంతరిలో మూసీ ప్రాజెక్టు పై ప్రజాభిప్రాయ సేకరణ జరగాల్సి ఉంది. ఈ కార్యక్రమానికి హాజరుకావడానికి సిద్ధమైన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, ఆమె కుమారుడు కార్తీక్ రెడ్డిలను పోలీసులు శ్రీనగర్ కాలనీలోని వారి నివాసంలో గృహ నిర్బంధం చేశారు. తెల్లవారుజాము నుంచే వారి ఇంటి వద్ద భారీగా పోలీసులు మోహరించి, బయటకు రాకుండా అడ్డుకున్నారు. ఈ ఘటన పై హరీశ్ రావు ఎక్స్ వేదికగా స్పందించారు. “కరవుతో రైతులు అల్లాడుతుంటే ఆదుకోవడం చేతకాని ప్రభుత్వం, రూ. 1.50 లక్షల కోట్లతో మూసీ ప్రక్షాళన పేరుతో కమిషన్ల కోసం ప్రాజెక్టులు చేపడుతోంది” అని ఆరోపించారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రజా వ్యతిరేక నిర్ణయాలు తీసుకుంటూ, ప్రతిపక్షాల గొంతును ఎంతకాలం అణచివేస్తారని ప్రశ్నించారు. మూసీ ప్రక్షాళన ముసుగులో జరుగుతున్న దోపిడీ యత్నాలను తెలంగాణ సమాజం తిప్పికొడుతుందని, కాంగ్రెస్‌కు తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కూడా అరెస్టులను ఖండించారు. ఇది అప్రజాస్వామిక చర్య అని, మూసీ పరీవాహక ప్రాంత ప్రజలకు అండగా నిలుస్తున్నందుకే తమను అక్రమంగా నిర్బంధించారని ఆరోపించారు. గృహనిర్బంధంలో ఉన్న బీఆర్ఎస్ నేతలను తక్షణమే విడుదల చేయాలని పార్టీ తరఫున డిమాండ్ చేశారు.

భూపాలపల్లి రూరల్ మండలంలో రూ.1.62 కోట్ల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి
(తెలంగాణ పత్రిక)అక్టోబర్, 28

జయ శంకర్ భూపాలపల్లి నియోజకవర్గంలోని భూపాలపల్లి రూరల్ మండల పరిధిలోని పలు గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సమైక్య భవనాలు, గ్రామపంచాయతీ కార్యాలయాల నిర్మాణానికి భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా మొత్తం సుమారు రూ. 1.62 కోట్ల వ్యయంతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఆయన శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల సమగ్ర అభివృద్ధే లక్ష్యంగా ప్రజల అవసరాలకు అనుగుణంగా నిధులు మంజూరు చేయించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, మహిళా సమైక్య భవనాలు, గ్రామపంచాయతీ



కార్యాలయాల నిర్మాణానికి అవసరమైన నిధులను సమకూర్చినట్లు పేర్కొన్నారు. ప్రతి గ్రామంలో అవసర మైన మౌలిక సదుపాయాలను కల్పించి, ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి తీసుకురావడమే తన లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా రాంపూర్, చికెన్‌పల్లి, దూదేకులపల్లి, నందిగామ, ఆజంనగర్, బూర్కపల్లి, రాజీవ్‌నగర్, ఆముదాలపల్లి, ఎస్ ఎం కొత్తపల్లి , శ్యామ్‌నగర్ తదితర గ్రామాల్లో అంగన్వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, మహిళా సమైక్య భవనాల నిర్మాణానికి శంకుస్థాపనలు చేశారు. ఒక్కో భవన నిర్మాణానికి సుమారు రూ.10 లక్షల నుంచి రూ. 15 లక్షల వరకు నిధులు వెచ్చిస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాలను బలోపేతం చేయడంతో పాటు మహిళా సంఘాలకు మెరుగైన వసతులు కల్పించడం, చిన్నారులకు అంగన్వాడీ సేవలను మరింత సమర్థవంతంగా అందించడం, గ్రామపంచాయతీలకు సొంత భవనాలను అందుబాటులోకి తీసుకురావడం ఈ పనుల ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక ప్రజాప్రతినిధులు, సర్పంచులు, మండల పార్టీ అధ్యక్షులు, మండల కాంగ్రెస్ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవం





ముధోల్:28అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ప్రపంచ చేతుల పరిశుభ్రత దినోత్సవాన్ని మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో మహిళా అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఏపీఎంఎస్ వాష్ ప్రాజెక్ట్ అధికారి ప్రవీణ్ మాట్లాడుతూ.. విద్యార్థులు చేతులను పరిశుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. భోజనానికి ముందు, తర్వాత చేతులను సబ్బుతో శుభ్రంగా కడుక్కున్నట్లయితే ఏలాంటి అంటు వ్యాధులు దరిచేరమవన్నారు. అదేవిధంగా కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ ఫరత్ బేగం మాట్లాడుతూ.. హాస్టల్లో వ్యక్తిగత పరిశుభ్రత తో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకున్నట్లయితే ఆరోగ్యంగా ఉంటారని విద్యార్థులకు సూచించారు. నీటిని పొదుపుగా వినియోగించాలన్నారు. అనంతరం విద్యార్థులచే చేతులు శుభ్రం చేసుకునే ఆరు దశల పోస్టర్లను ప్రదర్శించారు. చేతులు కడుక్కునే విధానం, పద్ధతి పై పోస్టర్ల రూపంలో తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం గురుచరణ్, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పరిశ్రమ కాలుష్యంతో ఉక్కిరిబిక్కిరి.. కందివనం గ్రామాల ప్రజల ఆవేదన

-ఓం శివశక్తి పరిశ్రమపై గ్రామస్తుల నిరసన
-కాలుష్యపు నీటితో చెరువులకు ముప్పు.. పొగతో పంటలకు నష్టం జరుగుతోందని ఆరోపణలు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

పరిశ్రమ నుంచి వెలువడుతున్న పొగ, కాలుష్యపు నీటితో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్‌నగర్ మండలం కందివనం గ్రామ పరిసర ప్రాంతాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేశారు. కందివనం పరిధిలోని ఓం శివశక్తి పరిశ్రమ కారణంగా పర్యావరణానికి నష్టం కలుగుతోందని ఆరోపిస్తూ బుధవారం పరిశ్రమ ఎదుట ధర్నా నిర్వహించారు. కాలుష్యాన్ని తక్షణమే నియంత్రించి తమకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

చెరువుల్లో కలుషిత నీరు.. పంట పొలాలపై పొగ ప్రభావం

పరిశ్రమ నుంచి వెలువడుతున్న కాలుష్యపు నీరు సమీప చెరువుల్లోకి చేరుతోందని, దీంతో చేపలు మృత్యువాత పడుతున్నాయని గ్రామస్తులు ఆరోపించారు. మరోవైపు పరిశ్రమ నుంచి వెలువడుతున్న దట్టమైన పొగ, దుమ్ము పంట పొలాలపై ప్రభావం



చూపుతున్నాయని తెలిపారు. కందివనంతో పాటు చౌలపల్లి, గుండెగాని తండా, పిట్టలగడ్డ తండా ప్రజలు కాలుష్య సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. విద్యార్థులు, గ్రామస్తుల ఆరోగ్యాలపై కూడా ప్రభావం పడుతుందేమోనని ఆందోళన వ్యక్తం చేశారు.

అధికారులు స్పందించాలి

కాలుష్య సమస్యపై పలుమార్లు ఫిర్యాదు చేసినా పరిశ్రమ నిర్వాహకులు పట్టించుకోవడం లేదని గ్రామస్తులు ఆరోపించారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పరిశ్రమలో కాలుష్య నియంత్రణ



చర్యలను పరిశీలించాలని కోరారు. ప్రజల ఆరోగ్యాలు, పంటలు, జలవనరులను కాపాడేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్య పరిష్కారం కాకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని, అవసరమైతే పరిశ్రమ మూసివేత కోసం పోరాటం కొనసాగిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జెమిని అమ్రు నాయక్, డిప్యూటీ సర్పంచ్ విజయ యాదగిరి, మాజీ సర్పంచ్ శివ జ్యోతి, మాజీ డిప్యూటీ సర్పంచ్ గోపాల్ గౌడ్, గ్రామ పెద్దలు శంకరయ్య గౌడ్, ఆంజనేయులు, వార్డు సభ్యుడు మల్లేష్, మహేష్, మహేందర్, చింత కింది చంద్రయ్య, వీరు నాయక్‌తో పాటు పలువురు మహిళలు, యువకులు పాల్గొన్నారు.

గంజాయి పట్టివేత విలువ రూ.6.50 లక్షలు.. ఒకరు అరెస్టు

హైదరాబాద్(తెలంగాణ పత్రిక):



ఒడిశా నుంచి హైదరాబాద్‌కు గంజాయి సరఫరా చేస్తున్న వ్యక్తిని కమిషనర్స్ టాస్క్‌ఫోర్స్ (జూబ్లీహిల్స్ జోన్), బోరబండ పోలీసులు సంయుక్తంగా అరెస్ట్ చేశారు. ఎస్‌పీఆర్ హిల్స్ వద్ద నిందితుడి నుంచి 13 కిలోల ఎండు గంజాయి, ఒక మొబైల్ ఫోన్‌ను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గంజాయి విలువ సుమారు రూ.6.50 లక్షలుగా పోలీసులు అంచనా వేశారు. పోలీసుల తెలిపిన వివరాల ప్రకారం.. యూసుఫ్‌గూడలోని శ్రీరామ్ నగర్‌కు చెందిన మహమ్మద్ ఆయాజ్ అలియాస్ నిస్సార్ అలియాస్ బాండ్ (28) ఏసీ టెక్నీషియన్‌గా పనిచేస్తున్నాడు. సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో ఒడిశాలోని ఖోర్ధా జిల్లా, టాంగి గ్రామానికి చెందిన ఓ వ్యక్తి నుంచి గంజాయిని కొనుగోలు చేసి, హైదరాబాద్‌లో పరిచయమున్న వినియోగదారులకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది. ఎస్‌పీఆర్ హిల్స్‌లోని బహిరంగ మైదానం సమీపంలో వినియోగదారుడి కోసం వేచి ఉన్న సమయంలో పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఈ ఆపరేషన్‌ను జూబ్లీహిల్స్ జోన్ టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్ జె. రాజశేఖర్, ఎస్ఐ డి. రవిరాజ్, వారి సిబ్బంది, బోరబండ పోలీసుల సమన్వయంతో నిర్వహించారు. ఈ వివరాలను టాస్క్‌ఫోర్స్ డీసీపీ గాయక్వాడ్ వైభవ్ రఘునాథ్ వెల్లడించారు. మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు హెచ్చరించారు. అనుమానాస్పద కార్యకలాపాలు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని, అత్యవసర సహాయం కోసం డయల్ 100కు ఫోన్ చేయాలని ప్రజలకు సూచించారు.

రేవంత్ రెడ్డి నిరుద్యోగులకు బహిరంగ క్షమాపణ చెప్పాలి







-ఉద్యోగాలు ఇస్తామని- మోసం చేశారు
-ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలి
-మీ ఓటుతోనే ప్రభుత్వానికి సమాధానం చెప్పాలి
:మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పాలకుర్తి అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక):

పాలకుర్తి మండల కేంద్రంలోని సోమేశ్వర ఫంక్షన్ హాల్లో నిర్వహించిన గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ఓటరు నమోదు, సన్నాహక సమావేశంలో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..... అర్హులైన ప్రతి గ్రాడ్యుయేట్ ఓటు నమోదు చేసుకోవాలి. ఓటు హక్కు ప్రజాస్వామ్యం లో అత్యంత కీలకమైన ఆయుధం. ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు. ఆరు గ్యారంటీల పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలపై సమాధానం చెప్పాలి. రైతులు, మహిళలు, నిరుద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రభుత్వం ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. నిరుద్యోగులకు ఉద్యోగాలు, యువతకు ఉపాధి, రైతులకు సాగునీరు, ప్రజలకు సంక్షేమం అందించడంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు ఎంతవరకు జరిగిందో ప్రజలు ప్రశ్నించాలి. ప్రశ్నించే గొంతుకకు ఓటే బలం. ప్రభుత్వ పనితీరును అంచనా వేసి, ప్రజాసమస్యలపై తమ అభిప్రాయాన్ని ప్రజాస్వామ్యబద్ధంగా వ్యక్తం చేసే అవకాశం గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికలు కల్పిస్తాయి. పట్టభద్రులందరూ ఓటరు నమోదుపై నిర్లక్ష్యం చేయకుండా, అర్హులైన ప్రతి ఒక్కరూ నిర్ణీత గడువులో తమ పేరును నమోదు చేసుకోవాలి. పార్టీ నాయకులు, కార్యకర్తలు క్షేత్రస్థాయిలో ప్రచారం నిర్వహించి నమోదు ప్రక్రియను విస్తృతంగా చేపట్టాలని కోరారు. పట్టభద్రుల సమస్యలను మండల స్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు బలంగా వినిపించేలా ఓటరు నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

జాతీయ అవార్డుకు నామినేట్ అయిన సీతంపేట బంజారా గ్రామ పంచాయతీని సందర్శించిన కేంద్ర బృందం.



భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 28



సుజాతనగర్ మండలంలోని సీతంపేట బంజారా గ్రామ పంచాయతీ, "క్లీన్ అండ్ గ్రీన్ పంచాయతీ" (పరిశుభ్రత పచ్చదనం) విభాగంలో జాతీయ పంచాయతీ అవార్డుకు నామినేట్ అయింది. ఈ నేపథ్యంలో, నేడు కేంద్ర బృందం గ్రామ పంచాయతీని సందర్శించి, పారిశుద్ధ్యం, మొక్కల పెంపకం, పర్యావరణ పరిరక్షణ తదితర అంశాల్లో గ్రామ పంచాయతీ చేపట్టిన కార్యక్రమాలు, సాధించిన పురోగతిని పరిశీలించింది. ఈ సందర్భంగా గ్రామస్థులతో బృందం ముఖాముఖి చర్చించి, అమలు చేస్తున్న పరిశుభ్రత పచ్చదనం కార్యక్రమాల వివరాలను, వాటి ప్రభావాన్ని తెలుసు కుంది. అదేవిధంగా, 2023--24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించింది. ఈ కేంద్ర బృందంలో పినాకి తహబిల్దార్, కార్యదర్శి, కేంద్ర పంచాయతీరాజ్ మంత్రిత్వ శాఖ (ఎం ఓ పి ఆర్) సత్యజిత్ పాత్రో, కన్సల్టెంట్, ఎస్ ఓ ఈ పి ఆర్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి బి. అనూష , కొత్తగూడెం డివిజనల్ పంచాయతీ అధికారి కె. ప్రభాకర్, ఎంపీడీఓ బి. భారతి, ఎంపీఓ జె.ఎల్.జి. గాంధీ, గ్రామ సర్పంచ్ గూగులోత్ జానకిరామ్ పంచాయితీ కార్యదర్శి అజ్మీర నరసింహారావు ఇతర పంచాయతీ కార్యదర్శులు గ్రామా స్తులు పాల్గొన్నారు.

మున్సిపల్ పరిధిలో నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోండి

-బిజెపి కౌన్సిలర్లు నాయకుల ధర్నా

కామారెడ్డి, అక్టోబర్ 28 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



భారతీయ జనతా పార్టీ కామారెడ్డి పట్టణ శాఖ ఆధ్వర్యంలో కామారెడ్డి మున్సిపల్ లో గత బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా ఏర్పాట్ల లో నిర్లక్ష్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని, శానిటేషన్, వీధి దీపాల సమస్య పరిష్కరించాలని, అన్ని శాఖలలో అవినీతి పేరుకు పోయిందని నిరసిస్తూ మున్సిపల్ ప్రధాన గేటు వద్ద ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మునిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ బతుకమ్మ, దసరా పండగల సందర్భంగా మున్సిపల్ అధికారులు కనీస సౌకర్యాలు కల్పించలేరని, హిందూ పండగల పై అధికారుల నిర్లక్ష్య వైఖరీ సిగ్గు చేటని అన్నారు. పండగ ఏర్పాట్ల లో నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యలు తీసుకోవాలనీ అన్నారు. అంతే కాకుండా అధికారులకు వసూళ్లపై ఉన్న శ్రద్ధ సమస్యల పరిష్కారంపై లేదనీ అన్నారు. అధికారులు స్వచ్ఛ కామారెడ్డి బదులు వసూళ్ల కామారెడ్డిగా మార్చారని అన్నారు. ఒకటి కాదు రెండు కాదు అన్ని శాఖల్లో అవినీతే అని, అందుగలదు ఇందు లేదని లేదు ఎందెందు వెతికినా అవినీతే కలదనీ అన్నారు. అధికారులు వసూళ్లు మాని పాలనపై శ్రద్ధ చూపాలని అన్నారు. ప్రజా సమస్యలు గాలికి వదిలి వసూళ్లకై అధికారుల పరుగులు పెడుతున్నారని, అధికారులకు బిల్లుల చెల్లింపు పై ఉన్న శ్రద్ధ
పనులు చేయటంపై లేదని,
కామారెడ్డి పట్టణంలో పారిశుధ్య సమస్యను పరిష్కరించాలనీ అన్నారు. కామారెడ్డి పట్టణంలో ప్రతి వీధి దీపాలు వెలిగేలా చూడాలనీ అన్నారు. క్రమం తప్పకుండా చెత్త బండి వచ్చేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. శానిటైజేషన్ శాఖలో అవినీతిపై విచారణ చేపట్టాలనీ, మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో అవినీతిని రూపుమాపాలనీ అన్నారు. రోడ్ల పై చెత్తను ప్రతి రోజు తీసివేయాలనీ అన్నారు. పాడైన మోటార్లను వెంటనే రిపేరు చేయాలని, ఇంటింటికి త్రాగు నీటి సరఫరాపై అధికారులు నిర్లక్ష్యం వీడాలనీ అన్నారు. కామారెడ్డి మున్సిపల్ లో అవినీతి అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలని అన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ మహా పాదయాత్ర ఏర్పాట్ల పరిశీలన



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

ఎస్ఐఆర్ పై కాంగ్రెస్, ఇండీ కూటమి చేస్తున్న దుష్ప్రచారానికి వ్యతిరేకంగా నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహా పాదయాత్రకు సంబంధించి ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి సునీల్ బన్సల్ హాజరుకానున్న నేపథ్యంలో, హెలిప్యాడ్ ఏర్పాట్ల కోసం బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కార్యక్రమానికి సంబంధించి చేపట్టాల్సిన ఏర్పాట్లను పరిశీలించి, నాయకులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు జమాల్, సాదం అరవింద్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజి నరేష్,జింక సురేందర్, ఈశ్వర్, కూన శశాంక్, మాజీ కౌన్సిలర్లు బిట్లింగ్ నవీన్, నరేందర్, నాయకులు కందుల హరీష్, భరత్ ,స్వాప్నిక్ , నేరేళ్ల సాయి తదితరులు పాల్గొన్నారు.

నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీ మహా పాదయాత్రను విజయవంతం చేద్దాం రావుల రాంనాథ్



నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

ప్రజాస్వామ్యాన్ని రక్షిద్దాం అరాచకవాదాన్ని అంతం చేద్దాం!” అనే నినాదంతో నవంబర్ 3న నిర్మల్‌లో బీజేపీఎల్పి నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి నేతృత్వంలో నిర్వహిస్తున్న బీజేపీ మహా పాదయాత్రను విజయవంతం చేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు రావుల రాంనాథ్ పిలుపునిచ్చారు. మహా పాదయాత్రకు సంబంధించిన ఏర్పాట్లు, కార్యాచరణపై బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలతో చర్చిస్తూ, బూత్ అధ్యక్షులు సమన్వయంతో పనిచేసి కార్యక్రమంలో ప్రజలను భాగస్వాములను చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ మరియు పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల పార్టీ వ్యవహారాల ఇన్‌చార్జ్ సునీల్ బన్సల్ ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు ,మేడిసేమ్మే రాజు, సాదం అరవింద్, కౌన్సిలర్లు గంజి రాజు, శ్రీరామోజి నరేష్,జింక సురేందర్, ఈశ్వర్, అర్జున్ వోడిసేల కూన శశాంక్,సాత్వీక్ , సూరజ్ నాయక్, మాజీ కౌన్సిలర్లు బిట్లింగ్ నవీన్, నరేందర్, నాయకులు కందుల హరీష్, భరత్ ,స్వాప్నిక్ , నేరేళ్ల సాయి, జాప ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

పేదలకు వరం కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ పథకాలు

-37 మందికి చెక్కులు అందజేసిన ఎమ్మెల్యే అనిల్ జాదవ్



ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

నెరడిగొండ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 37 మంది లబ్ధిదారులకు బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ హాజరయి కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ పేద కుటుంబాలకు ఆడబిడ్డల వివాహం ఆర్థిక భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని అన్నారు. అర్హులైన పేద కుటుంబాలకు అందిస్తున్న ఆర్థిక సాయం ఎంతో భరోసానిస్తుందని పేర్కొన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఆనాడు కేసీఆర్ ప్రారంభించిన ఇలాంటి పథకాలు ఎంతగానో దోహదపడతాయని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదిగి స్వశక్తితో నిలబడాలి :ఎమ్మెల్యే యశస్విని రెడ్డి







-మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

పాలకుర్తి, అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక):

మహిళలు స్వయం ఉపాధి ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెంది, తమ కుటుంబాలకు అండగా నిలవాలనే లక్ష్యంతో పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని రెడ్డి మైనారిటీ మహిళలకు అండగా నిలిచారు. బుధవారం పాలకుర్తి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో వారు పాల్గొని మైనారిటీ లబ్ధిదారులకు కుట్టు మిషన్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా స్వావలంబన సాధించడం ద్వారా కుటుంబ అభివృద్ధితో పాటు సమాజ అభివృద్ధిలోనూ కీలక పాత్ర పోషించగలరని పేర్కొన్నారు. మహిళలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, వారి నైపుణ్యాలను ప్రోత్సహించడం ద్వారా వారు తమ కాళ్లపై తాము నిలబడేలా చేయడం ఎంతో ముఖ్యమని తెలిపారు. కుట్టు మిషన్లు మహిళలకు స్వయం ఉపాధి కల్పించడంలో ఎంతగానో ఉపయోగపడతాయని, కుట్టుపని నేర్చుకున్న మహిళలు ఇంటి వద్దనే పని చేసుకుంటూ ఆదాయం సంపాదించవచ్చని అన్నారు. కుటుంబ బాధ్యతలను నిర్వర్తిస్తూనే ఆర్థికంగా ఎదిగేందుకు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని లబ్ధిదారులకు సూచించారు. కష్టపడే తత్వం, పట్టుదల, నైపుణ్యంతో మహిళలు తమ జీవితాల్లో ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని పేర్కొన్నారు. మహిళలు ఇతరులపై ఆధారపడకుండా స్వయంగా ఆదాయం సంపాదించుకునే స్థాయికి ఎదగాలని, తమ కుటుంబాల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకోవాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. చిన్న తరహా స్వయం ఉపాధి కార్యక్రమాలు మహిళల జీవితాల్లో సానుకూల మార్పులు తీసుకురావడంతో పాటు కుటుంబాలకు ఆర్థిక భరోసాను అందిస్తాయని తెలిపారు.మహిళా సాధికారతకు ప్రాధాన్యం ఇవ్వడం, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు ఉపాధి అవకాశాలను అందించడం ద్వారా సమాజంలో సమాన అభివృద్ధికి బాటలు వేయవచ్చని ఆమె పేర్కొన్నారు. ముఖ్యంగా మైనారిటీ మహిళలు అందుబాటులో ఉన్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ నైపుణ్యాలను మరింత అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం అయినప్పుడే కుటుంబాలు మరింత అభివృద్ధి చెందుతాయని, మహిళల ఆత్మవిశ్వాసం పెరిగినప్పుడు సమాజం కూడా ప్రగతి పథంలో ముందుకు సాగుతుందని ఎమ్మెల్యే తెలిపారు. మహిళల సంక్షేమం, అభ్యున్నతి, స్వయం ఉపాధి కల్పనకు సంబంధించిన కార్యక్రమాలు ఎంతో ప్రాధాన్యమైనవని పేర్కొన్నారు.ఈ సందర్భంగా కుట్టు మిషన్లు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యే యశస్విని రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. తమకు అందించిన ఈ సహకారం ఉపాధి పొందేందుకు, కుటుంబానికి ఆర్థికంగా తోడ్పడేందుకు ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, సంబంధిత ప్రతినిధులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వే జీఎం కార్యాలయం ఎదుట కాంగ్రెస్ మెరుపు ధర్నా

-ఢిల్లీ నిరసనకు ప్రత్యేక రైళ్లు కేటాయించాలని డిమాండ్.. నేతల అరెస్ట్

హైదరాబాద్(తెలంగాణ పత్రిక):

ఢిల్లీలో నవంబర్ 1న నిర్వహించనున్న కాంగ్రెస్ పార్టీ నిరసన కార్యక్రమానికి తెలంగాణ నుంచి వెళ్లేందుకు ప్రత్యేక రైళ్లు కేటాయించాలని కోరినా.. దక్షిణ మధ్య రైల్వే నుంచి సానుకూల స్పందన రాకపోవడంతో కాంగ్రెస్ నాయకులు ఆందోళనకు దిగారు. ఈ నేపథ్యంలో దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ కార్యాలయం ఎదుట మెరుపు ధర్నా నిర్వహించారు. అనంతరం రైల్వే స్టేషన్ వద్ద కూడా నిరసన కొనసాగించడంతో ఉద్రిక్తత నెలకొంది. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నవంబర్ 1న ఢిల్లీలో జరిగే నిరసన కార్యక్రమానికి తెలంగాణ నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు హాజరయ్యేందుకు వీలుగా హైదరాబాద్ నుంచి ఢిల్లీకి ప్రత్యేక రైళ్లు ఏర్పాటు చేయాలని పార్టీ నేతలు రైల్వే శాఖను కోరారు. అయితే దీనిపై అనుకూల స్పందన రాకపోవడంతో రైల్వే జీఎం కార్యాలయం ఎదుట ధర్నా చేపట్టారు. ఈ ఆందోళనలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే వి. నవీన్ యాదవ్, ఎమ్మెల్యే శ్రీ గణేశ్, ఎంపీ రఘురామ్ రెడ్డి, డీసీసీ అధ్యక్షులు మోత రోహిత్, దీపక్ జాన్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్పొరేషన్ చైర్మన్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఢిల్లీలో నిర్వహించనున్న పార్టీ నిరసనకు ప్రత్యేక రైళ్లు కేటాయించకుండా ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా అడ్డుకుంటున్నారని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రైల్వే స్టేషన్ వద్ద కూడా కాంగ్రెస్ నాయకులు ధర్నా కొనసాగించడంతో పోలీసులు రంగంలోకి దిగారు. ఈ క్రమంలో టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్, రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, ఎమ్మెల్యేలు వి. నవీన్ యాదవ్, శ్రీ గణేశ్‌తో పాటు పలువురు కాంగ్రెస్ ముఖ్య నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.





మేడి అఖిల్ హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

-హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 28


భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన మేడి అఖిల్ హత్య కేసులో పరారీలో ఉన్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు టెక్నికల్ టీమ్ సహకారంతో సాంకేతిక ఆధారాలను విశ్లేషించి కేసును ఛేదించినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్సై అఖిల తన సిబ్బందితో కలిసి కొత్తగూడెం బస్‌స్టాండ్ సమీపంలో నిందితులు దంత్యాల గణేష్ అలియాస్ గని, సిరిపురం సాత్విక్ అలియాస్ చిన్ను, ముద్దంగుల వెంకటేష్ అలియాస్ చిన్ని, తరాల ప్రదీప్‌లను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, గతంలో జరిగిన గొడవలు, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ప్రధాన నిందితులుగా పేర్కొన్న గణేష్, సాత్విక్‌లు అఖిల్‌పై పగ పెంచుకొని హత్యకు పథకం రచించారు. ఇందులో భాగంగా మద్యం తాగిస్తామని నమ్మించి అఖిల్‌ను ఎదురుగడ్డ గ్రామంలోని రేకుల షెడ్డు సమీపంలోని ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లారు. 19.10.2026 తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో గణేష్ కత్తితో అఖిల్ మెడపై పలుమార్లు పొడిచి, సిమెంట్ ఇటుకతో ముఖంపై దాడి చేయగా, సాత్విక్ కూడా సిమెంట్ ఇటుకతో దాడి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ దాడిలో అఖిల్ మృతి చెందాడు.ఈ హత్యకు సంబంధించి మిగిలిన నిందితుల సైతం ముందస్తు పథకంలో భాగంగా సహకరించినట్లు, మద్యం కొనుగోలు తదితర అవసరాల కోసం ఫోన్‌పే ద్వారా నగదు లావాదేవీలు జరిగినట్లు విచారణలో గుర్తించారు. నిందితుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, ఫోన్‌పే లావాదేవీలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలు ఉన్న దుస్తులను స్వాధీనం చేసుకొని, తదితర ఆధారాలకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా డీఎస్పీ ఆదినా రాయణ మాట్లాడుతూ, వ్యక్తిగత కక్షలు, పాత గొడవల కారణంగా హింసాత్మక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నచిన్న వివాదాలను పెద్దవిగా చేసుకొని నేరాలకు పాల్పడవద్దని, సమస్యలు తలెత్తినప్పుడు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. నేరాలకు పాల్పడిన వారు ఎంతకాలం పరారీలో ఉన్నా సాంకేతిక ఆధారాలు, పోలీసుల దర్యాప్తు ద్వారా గుర్తించి చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు.ఈ కేసులో నిందితుల పాత్ర, ఆర్థిక లావాదేవీలు, ఇతరుల ప్రమేయం తదితర అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితులపై చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో టెక్నికల్ టీమ్ సహకారం కీలకంగా నిలిచిందని డీఎస్పీ ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అఖిల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



ఎన్ హెచ్ ఎం ఉద్యోగుల సమ్మెకు బిఎస్పీ మద్దతు

కరీంనగర్ జిల్లా అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

జాతీయ ఆరోగ్య మిషన్ (ఎన్.హెచ్.ఎం) ఉద్యోగులు కరీంనగర్ కలెక్టరేట్ వద్ద చేపట్టిన నిరవధిక సమ్మె నేటికి 16వ రోజుకు చేరింది ఈరోజు ఈ సమ్మెకు బీఎస్పీ నాయకులు వారికి సంఘీభావం తెలిపారు ఎన్ హెచ్ ఎం ఉద్యోగులను ఇప్పటికైనా ప్రభుత్వం కనికరించి వీరి యొక్క డిమాండ్లను నెరవేర్చి వెంటనే క్రమబద్ధీకరించి సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది మీ యొక్క సమస్యలు గవర్నమెంట్ ఒప్పుకునేంతవరకు ఈ సమ్మెను ఇలాగానే కొనసాగించాలని వారికి ధైర్యాన్ని చేకూర్చారు



చారకొండలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదుపై బీఆర్ఎస్ అవగాహన సదస్సు







-నవంబర్ 6లోగా పట్టభద్రులంతా ఓటు నమోదు చేసుకోవాలి: మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తెలంగాణ పత్రిక చారకొండ అక్టోబర్ 28:

నాగర్ కర్నూలు జిల్లా చారకొండ మండల కేంద్రంలో బీఆర్ఎస్ అధిష్టానం పిలుపు మేరకు చారకొండ మండలంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు అవగాహన సదస్సును మండల పార్టీ నాయకులు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే గుర్కా జైపాల్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై పార్టీ నాయకులు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జైపాల్ యాదవ్ మాట్లాడుతూ, గ్రామాల్లో డిగ్రీ పూర్తి చేసిన ప్రతి ఒక్కరినీ గుర్తించి, నవంబర్ 6లోగా పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటు నమోదు చేసుకునేలా కార్యకర్తలు కృషి చేయాలని పిలుపు నిచ్చారు. రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మండలంలో పార్టీ శ్రేణులంతా సమన్వయంతో పనిచేయాలని సూచించారు.బీఆర్ఎస్ అగ్రనేత జూపల్లి భాస్కరరావు మాట్లాడుతూ, చారకొండ, మాడ్గుల మండలాల ఇన్‌చార్జిగా బాధ్యతలు అప్పగించారని, కార్యకర్తలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో యువతకు ఉద్యోగాలు, ఫీజు రీయింబర్స్‌మెంట్ ద్వారా ప్రయోజనాలు కలిగాయని పేర్కొంటూ, కాంగ్రెస్ ప్రభుత్వ ఉద్యోగాల భర్తీపై విమర్శలు చేశారు.చారకొండ సర్పంచ్ గుండె విజేందర్ గౌడ్ మాట్లాడుతూ,కల్వకుర్తి ఇంచార్జ్ విడుదల రజిని సాయి చందు, అచ్చంపేట ఇన్చార్జి శుభ్రపథ్ పటేల్ కు చారకొండ మండల మంచి అత్యధిక మెజార్టీ బిఆర్ఎస్ పార్టీ తరఫున బహుమతి అందిద్దాం అన్నారు. గ్రామాల్లోని పట్టభద్రులు ఓటు నమోదు చేసుకునేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు బాధ్యతగా వ్యవహరించాలని, దరఖాస్తు ప్రక్రియలో వారికి సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కల్వకుర్తి ఇన్‌చార్జి విడుదల రజిని సాయి చందు, అచ్చంపేట ఇన్‌చార్జి పటేల్, వెల్దండ సింగిల్ విండో చైర్మన్ జూపల్లి భాస్కరరావు, చారకొండ సింగిల్ విండో చైర్మన్ గురువయ్య గౌడ్, మాజీ మార్కెట్ చైర్మన్ విజితా రెడ్డి, పార్టీ నాయకులు, సర్పంచులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

1వ తేదీన ఆదిలాబాద్ పట్టణంలో జరిగే రైతు గర్జన సభను విజయవంతం చేయాలి

- బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్

-రైతులు ఆత్మహత్యలు చేసుకోకుండా భరోసా ఇవ్వడానికే రైతు గర్జన సభకు కేటీఆర్ హాజరవుతున్నారు

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)



ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల రైతులు ఆత్మహత్యలు చేసుకోవడం పట్ల వారికి భరోసా కల్పించడానికి మాజీ మంత్రి జోగు రామన్న, బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ కోరిక మేరకు నవంబర్ 1వ తేదీన ఆదిలాబాద్ డైట్ కాలేజి మైదానంలో సాయంత్రం 5 గంటలకు నిర్వహించే రైతు గర్జన సభకు కేటీఆర్ హాజరవుతున్నారు. ఈ సందర్భంగా రైతు గర్జన సభకు సంభందించి హలొ రైతు ఛలో ఆదిలాబాద్ పోస్టర్ ను మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ విప్ బాల్క సుమన్ తో కలిసి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ గారు మాట్లాడుతూ... రైతుల ఆత్మహత్యలు ఆగాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఆనాడు ఎదిరించి రాష్ట్రం సాధించిన రైతు కేసీఆర్ గారు రైతులకు అండగా నిలిచి వారిని రాజు చేశారు. మళ్ళీ కాంగ్రెస్ పాలనలో రైతుల ఆత్మహత్యలు పెరగడం బాధాకరమని అన్నారు. ఆదిలాబాద్ జిల్లాలో ఇటీవల ఆత్మహత్యలు చేసుకున్న రైతు కుటుంబాలను కేటీఆర్ కలవనున్నారన్నారు. అనంతరం డైట్ మైదానాన్ని సందర్శించి పనులని పరిశీలించారు. జిల్లాలోని ప్రతీ రైతు నవంబర్ 1వ తేదీన రైతు గర్జన సభకు హాజరుకావలన్నారు.

ఎస్ఐఆర్ ప్రక్రియను పారదర్శకంగా పూర్తి చేస్తాం

-అర్హులైన ఒక్క ఓటరు ఓటు హక్కు కోల్పోకుండా చర్యలు

-రాజకీయ పార్టీల సహకారం అభినందనీయం: కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)





జిల్లాలో ఎస్ఐఆర్ (స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్) ప్రక్రియను పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. అర్హత ఉన్న ఏ ఒక్క ఓటరు ఓటు హక్కును కోల్పోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఎస్ఐఆర్ ప్రక్రియపై కలెక్టర్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గాల వారీగా ఫామ్-6, ఫామ్-8 దరఖాస్తుల స్వీకరణ, పరిష్కారం, తిరస్కరణకు గల ప్రధాన కారణాలను వివరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో రాజకీయ పార్టీలు అందిస్తున్న సహకారం అభినందనీయమని కలెక్టర్ అన్నారు. ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, నిబంధనల ప్రకారం పారదర్శకంగా పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. ఓటర్లకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్లువెంకట మాధవ రావు, రాథోడ్ రమేష్, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఉట్నూర్ సబ్ కలెక్టర్ ప్రణయ్ కుమార్, ఆర్డీవో దేవీదాస్, డిప్యూటీ కలెక్టర్ రాకేష్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చారకొండలో మాంసం విక్రయ కేంద్రాల తనిఖీ

-గొర్రె మాంసాన్ని మేక మాంసంగా విక్రయిస్తే కఠిన చర్యలు

తెలంగాణ పత్రికచారకొండ, అక్టోబర్ 28:



చారకొండలో మాంసం విక్రయ కేంద్రాలను మండల పశువైద్యాధికారి డా. ఆర్. శివకుమార్, గ్రామ పంచాయతీ కార్యదర్శి గణేష్ బుధవారం తనిఖీ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి ఇచ్చిన లేఖ ఆధారంగా ఈ తనిఖీలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాంసం విక్రయ కేంద్రాల్లో పరిశుభ్రత, పారిశుద్ధ్య నిర్వహణ, నాణ్యత ప్రమాణాలను అధికారులు పరిశీలించి, విక్రయదారులకు పలు సూచనలు చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనలకు అనుగుణంగా మాంసం విక్రయించాలని ఆదేశించారు.ముఖ్యంగా గొర్రె మాంసాన్ని మేక మాంసంగా చూపించేందుకు గొర్రెకు మేక తోకను అమర్చి విక్రయించడం వంటి మోసపూరిత చర్యలకు పాల్పడవద్దని హెచ్చరించారు. మాంసం రకాన్ని తప్పుగా పేర్కొనడం, కల్తీకి పాల్పడటం, వినియోగదారులను మోసం చేయడం వంటి చర్యలను సహించబోమని స్పష్టం చేశారు.మాంసం విక్రయ కేంద్రాల యజమానులకు నిబంధనలు, పరిశుభ్రత ప్రమాణాలపై అధికారిక నోటీసులు జారీ చేయాలని పంచాయతీ కార్యదర్శి గణేష్‌కు పశువైద్యాధికారి సూచించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై సంబంధిత చట్టాల ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజలకు సురక్షిత మైన, నాణ్యమైన మాంసం అందేలా సంబంధిత శాఖల సమన్వయంతో తనిఖీలు కొనసాగిస్తామని అధికారులు తెలిపారు.

డీఐఈఓ చేతుల మీదుగా ఎస్‌జీఎఫ్ అండర్--19 నెట్‌బాల్ టోర్నమెంట్ ప్రారంభం

-రాష్ట్రస్థాయి క్రీడాకారులకు టీషర్టు స్పాన్సర్ చేసిన ఎస్‌వీజేసీ డైరెక్టర్లు

కరీంనగర్, అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక



ఉమ్మడి కరీంనగర్ జిల్లా జూనియర్ కళాశాలల ఎస్‌జీఎఫ్ అండర్--19 బాలుర, బాలికల నెట్‌బాల్ టోర్నమెంట్‌ను బుధవారం కరీంనగర్‌లోని ఎస్‌వీజేసీ జూనియర్ కళాశాల ప్రాంగణంలో డీఐఈఓ సత్యనారాయణ ఆంజనేయ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సూపరింటెండెంట్ బల్బీర్ సింగ్, కళాశాల డైరెక్టర్లు వి. మహిపాల్ రెడ్డి, ఎం. వర ప్రసాద్, కె. రామ్ రెడ్డి, ఎస్. హరికృష్ణ, వి. సంతోష్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా డీఐఈఓ మాట్లాడుతూ, విద్యార్థుల శారీరక, మానసిక వికాసానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని, క్రీడాకారులు క్రమశిక్షణతో సాధన చేసి ఉన్నత స్థాయికి ఎదగాలని సూచించారు. బల్బీర్ సింగ్ మాట్లాడుతూ, క్రీడాకారులను ప్రోత్సహిస్తూ రాష్ట్ర, జాతీయ స్థాయిల్లో రాణించేలా కృషి చేయాలని అన్నారు. రాష్ట్రస్థాయి నెట్‌బాల్ క్రీడాకారులకు టీషర్టు స్పాన్సర్ చేస్తున్నట్లు ఎస్‌వీజేసీ డైరెక్టర్లు ప్రకటించారు. క్రీడల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పీడీలు సుష్మ, అశోక్, రాజశేఖర్, భానోత్ రాజు, డానియల్, శైలజ, శ్రీవిద్య, వరలక్ష్మి, దీపక్, విజయ్, అంజన్ సాయి, వంశీ తదితరులు పాల్గొన్నారు. బాలుర, బాలికల జట్లు ఉత్సాహంగా పోటీల్లో పాల్గొన్నాయి.

ఆధ్యాత్మిక చింతన తోనే మానసిక ప్రశాంతత

-బసవ కళ్యాణ్ పీఠాధిపతి శ్రీ మాధవానందా సరస్వతి స్వామి వారు...



పెద్ద శంకరం పేట మండల కేంద్రానికి సమీపం లో ఉన్న ప్రముఖ స్వయంభూ శైవ క్షేత్రం కొప్పోల్ ఉమా సంగమేశ్వర స్వామి వారి ఆలయం లో శ్రీ సహజానంద సరస్వతి స్వామి వారి 16 వ వార్షిక ఆరాధన కార్యక్రమం లో ప్రత్యేక పూజ లో పాల్గొన్న బసవ కళ్యాణ్ పీఠాధిపతి శ్రీ మాధవానందా సరస్వతి స్వామి వారు భక్తులను ఉద్దేశించి ఆధ్యాత్మిక ప్రసంగం చేశారు. భక్తులు తరచూ ఆలయాలు సందర్శిస్తూ ధార్మిక చింతన కలిగి ఉండాలని సర్వ ప్రాణుల పట్ల ప్రేమాభిమానములు కలిగి ఉండాలని హితబోధ చేశారు. ఈ ప్రత్యేక పూజ లో నాచారం పీఠాధిపతి శ్రీ మధుసూదనానంద సరస్వతి స్వామి వారు మరియు బ్రాహ్మీభూత శ్రీ సహజానంద సరస్వతి స్వామి వారి పూర్వాశ్రమ జ్యేష్ఠ కుమారుడు ప్రముఖ వేద పండితులు , చండీ ఉపాసకులు శ్రీ నరహరి శర్మ గారు దైవిక క్రతువు నిర్వహించారు. రాష్ట్ర అర్చక సంఘం ఉపాధ్యక్షులు గుడి చంద్ర శేఖర్,రాఘవేంద్ర చారి. సంతోష్ కుమార్,ప్రముఖ వేద పండితులు శిలాంకోట. ప్రవీణ్ శర్మ, గుడి. శ్రీనాథ్, శ్రీనందన్, బోగయ్యగారి. నాగరాజు శర్మ, ఆలయ పూజారి సంగప్ప మరియు స్వామివారి శిష్యులు ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు....

సూరమ్మ అమ్మవారిని దర్శించుకున్న

-ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:



జిల్లా రుద్రంగి మండల కేంద్రంలోని దట్టమైన అటవీ ప్రాంతంలో కొలువై ఉన్న సూరమ్మ అమ్మవారిని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ బుధవారం దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా అటవీ ప్రాంతంలోని ఆధ్యాత్మిక ప్రదేశాన్ని సందర్శించారు.

జగిత్యాల జిల్లాలో మెగా రక్తదాన శిబిరం

-రక్తదానం చేసి ప్రాణాలను కాపాడాలి: జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28

పోలీసు అమరవీరుల సంస్మరణలో భాగంగా జగిత్యాల ట్రాఫిక్ శిక్షణ సంస్థలో పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపీఎస్ హాజరయ్యారు. వివిధ సర్కిళ్ల పోలీసు అధికారులు, సిబ్బంది, యువత స్వచ్ఛందంగా రక్తదానం చేశారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని, ఆపదలో ఉన్నవారి ప్రాణాలను కాపాడాలని పిలుపునిచ్చారు. రక్తదాన శిబిరానికి సహకరించిన భారతీయ రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, పోలీసు అధికారులను అభినందించారు. అలాగే,ఎల్‌నినో ప్రభావంతో వాతావరణ పరిస్థితుల్లో మార్పులు వచ్చే అవకాశమున్నందున ప్రజలు నీరు, విద్యుత్‌ను పొదుపుగా వినియోగించాలని సూచించారు. సహజ వనరుల సంరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో డీఎస్పీలు పురుషోత్తం రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి సుజాత, పోలీసు అధికారులు, సిబ్బంది, రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, యువత పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ఎమ్మెల్సీ ఓటు నమోదుపై విద్యార్థులకు అవగాహన

-డిగ్రీ పూర్తి చేసినవారు ఓటరుగా నమోదు చేసుకోవాలి: పందిరి నాగిరెడ్డి



చిలుకూరు, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):

2027లో జరగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకోవాలని ఎంఎస్ విద్యాసంస్థల చైర్మన్ పందిరి నాగిరెడ్డి సూచించారు. ఈ మేరకు బుధవారం చిలుకూరు మండల కేంద్రంలోని ముత్యాలమ్మ ఆలయ ప్రాంగణం, గ్రంథాలయం వద్ద విద్యార్థులకు ఎమ్మెల్సీ ఓటరు నమోదు కరపత్రాలను పంపిణీ చేశారు. శ్రీ సాయి వికాస్ డిగ్రీ కళాశాల, తేజ ఫార్మసీ కళాశాలల్లో 2023 వరకు డిగ్రీ పూర్తి చేసిన విద్యార్థులతో పాటు, అర్హత కలిగిన ఇతర పట్టభద్రులు కూడా ఎమ్మెల్సీ ఓటు నమోదు ప్రక్రియను పూర్తి చేసుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పందిరి నాగిరెడ్డి మాట్లాడుతూ, పట్టభద్రులు ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలంటే ఓటు హక్కును వినియోగించుకోవడంతో పాటు, ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకోవడం ముఖ్యమన్నారు. ఎమ్మెల్సీ ఓటు నమోదుకు సంబంధించిన వివరాలు, సహాయం కోసం ఎంఎస్ విద్యాసంస్థల కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఎస్ విద్యాసంస్థల సీఈవో ఎస్.ఎస్.రావు, సీనియర్ అధ్యాపకులు పి. గంగాధర్ రావు, గ్రామస్తులు అంజయ్య, పిల్లుట్ల కృష్ణ, కొండా నరసింహారావు, రామకృష్ణ, వీరబాబు, విష్ణు, గోవర్ధన్, సిద్ధు తదితరులు పాల్గొన్నారు.

పాపన్నపేట ఉన్నత పాఠశాలలో వ్యక్తిత్వ వికాస తరగతులు



పాపన్నపేట, అక్టోబర్ 28:(తెలంగాణ పత్రిక)

మండల పరిధిలోని పాపన్నపేట ఉన్నత పాఠశాలలో బుధవారం నాడు వ్యక్తిత్వ వికాస తరగతులు కెరీర్ గైడెన్స్ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేశ్వర్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రముఖ మానసిక వ్యక్తిత్వ వికాస నిపుణులు కిషోర్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ మనోధైర్యాన్ని కలిగి ఉండాలని కుంగుబాటుకు గురి కావద్దని సూచించారు. ప్రతి ఒక్కరు ఏదో ఒక రంగంలో విశిష్టమైన నైపుణ్యం ఉంటుంది దానిని వెలికి తీసి ముందుకు వెళ్లాలని అన్నారు. అదేవిధంగా కెరీర్ గైడెన్స్ పైన డిగ్రీ కళాశాల స్కిల్ డెవలప్మెంట్ మెంటార్ ఆంజయ్య విద్యార్థులకు పదవ తరగతి తర్వాత ఏ ఏ కోర్సుల్లో చేరాలి ఏ అవకాశాలుంటాయో వివరంగా తెలిపారు. తదనంతరం కెరీర్ గైడెన్స్ కరపత్రాలను ఆవిష్కరించి ,విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటేశం నాగరాజు ,అంజాగౌడ్ ,ప్రవీణ్ ,మోహన్ రావు ,రియాజ్ ,విశ్వనాథ్, శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

పట్టభద్రులంతా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపు

-నాగులపల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకో వాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఫరూఖ్‌నగర్ మండలం నాగు లపల్లి గ్రామంలో హైదరాబాద్--మహబూ బ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన, పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, గత పాలనతో పాటు ప్రస్తుత పాలనలోని విధానాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. యువతకు విద్య, ఉపాధి తదితర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం, యువత భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మోత్కుల గూడా మాజీ సర్పంచ్ వానరసి నర్సిములు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

దృష్టిబాధితులకు భరోసా 30 మంది దివ్యాంగులకు మొబిలిటీ స్టిక్స్ పంపిణీ

-దివ్యాంశక్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో తనూర్ కేంద్రంలోని ఓంకార్ హాస్పిటల్ డాక్టర్ జోగ్ దండే చంద్రకాంత్

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

దృష్టి లోపంతో బాధపడుతున్న దివ్యాంగులు ఎవరి పైనా ఆధారపడకుండా, స్వతంత్రంగా సమాజంలో తిరగడానికి మొబిలిటీ స్టిక్స్ ఎంతో దోహదపడతాయని డాక్టర్ జోక్ దండే చంద్రకాంత్ పేర్కొన్నారు. స్థానిక భైంసా పట్టణంలోని పి ఆర్ టి యూ భవన్ లో నిర్వహించిన ఒక ప్రత్యేక సేవా కార్యక్రమంలో భాగంగా 30 మంది దృష్టి లోపం ఉన్న దివ్యాంగులకు ఉచితంగా మొబిలిటీ (వాకింగ్) స్టిక్స్‌ను అందజేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ జోక్ దండే చంద్రకాంత్,ఎల్వి ప్రసాద్ బాబురావు,ఏకలవ్య ఫౌండేషన్ ట్రస్ట్ దిగంబర్,



దివ్యాంశక్తి ఫౌండేషన్ ఫౌండర్ పంచగుడి మహేష్, శ్యామ్,లక్ష్మణ్,పరమేష్, సాయి,ప్రముఖులు మాట్లాడుతూ..దివ్యాంగులకు సహాయం చేయడం సమాజంలో ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సాధారణంగా దృష్టి లోపం ఉన్నవారు నడవడానికి పడే ఇబ్బందులను తొలగించేందుకు, వారు సురక్షితంగా ప్రయాణించేందుకు ఈ ఆధునిక స్టిక్స్ ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.సర్వే ద్వారా గుర్తించిన అత్యంత నిరుపేద కుటుంబాలకు చెందిన 30 మంది దృష్టిబాధితులను ఎంపిక చేసి ఈ స్టిక్స్ అందించారు.ఈ చేతికర్రల సాయంతో వారు రోడ్లపై, ఇళ్లలో అడ్డంకులను గుర్తిస్తూ సులభంగా నడవగలరని, ఇది వారిలో ఆత్మవిశ్వాసాన్ని నింపుతుందని నిర్వాహకులు ఆశాభావం వ్యక్తం చేశారు.మొబిలిటీ స్టిక్స్ అందుకున్న దివ్యాంగులు తమ నడకకు ఈ కర్రలు ఎంతో ఆసరాగా నిలుస్తాయని హర్షం వ్యక్తం చేస్తూ, నిర్వాహకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, స్థానిక నాయకులు, దివ్యాంగుల సంక్షేమ సంఘం సభ్యులు మరియు లబ్ధిదారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా మంత్రి పొంగులేటి జన్మదినం

-చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జేమ్స్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు

చుంచుపల్లి, అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక...)

తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా చుంచుపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు జేమ్స్ సునీల్ కుమార్ ఆధ్వర్యంలో ధన్‌బాద్ గ్రౌండ్‌లో మహా అన్నదాన కార్యక్రమంతో పాటు రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని సేవా కార్యక్రమాలను విజయవంతం చేశారు.ఈ కార్యక్రమానికి భద్రాద్రి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవి ప్రసన్న, మాజీ జిల్లా పరిషత్ చైర్‌పర్సన్



కంచర్ల చంద్రశేఖరరావు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. అలాగే పెద్దబాబు, నాగేంద్ర త్రివేది, ఐఎన్‌టీయూసీ ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్, అచ్చ నాగరాజు, జె. రాజేశ్వరరావు, కీర్తి కుమార్, బానోత్ బిచ్చ, గాంధీ కనకరాజు, కిషన్, రుద్రంపూర్, గౌతంపూర్ ప్రాంతాలకు చెందిన పలువురు సీనియర్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.రక్తదానం చేసిన యువకులుజన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాల రూపంలో నిర్వహించడంలో భాగంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో బైపల్లి శంకర్, హైట్ శివ, ఓర్సు ఐలు, పల్లపు ఈశ్వర్, శశి, కొంకటి వేణు, సుమంత్, శివతో పాటు మరో పది మంది రక్తదానం చేశారు. రక్తదానం ద్వారా ఆపదలో ఉన్న రోగుల ప్రాణాలను కాపాడేందుకు యువకులు ముందుకు రావడం అభినందనీయమని నిర్వాహకులు పేర్కొన్నారు. మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని అన్నదానం, రక్తదానం వంటి సేవా కార్యక్రమాలను నిర్వహించడం ద్వారా ప్రజాసేవ పట్ల తమ నిబద్ధతను చాటుకున్నామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు, కార్యకర్తలు, రక్తదాతలకు నిర్వాహకులు కృతజ్ఞతలు తెలిపారు.

నవంబర్ 3న సిరిసిల్లలో 'తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ' ఆవిర్భావ వేడుకలు

-మంత్రి గడ్డం వివేక్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలకు ఆహ్వాన పత్రం అందజేత

రాజన్న సిరిసిల్ల,తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

తెలుగు ఫోక్ అసోసియేషన్, తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రోగ్రాం కన్వీనర్ ఎండి సత్తార్ ఆధ్వర్యంలో ప్రతినిధి బృందం బుధవారం హైదరాబాద్‌లోని కార్మిక, బొగ్గు గనుల శాఖ మంత్రి గడ్డం వివేక్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యలను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసింది. రాబోయే నవంబర్ 3 మంగళవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించనున్న "తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ ఆవిర్భావ వేడుకల" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరు కావాలని కోరుతూ ఆహ్వాన పత్రాన్ని అందజేశారు. ఈ వేడుకలను విజయవంతం చేయడానికి తమ వంతు సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి



చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... ఈరోజు జానపద కళాకారులు సినిమా రంగానికి ఏమాత్రం తీసిపోకుండా తమ నైపుణ్యంతో అద్భుతమైన పాటలను రూపొందిస్తున్నారని తెలిపారు. అయితే, నిర్మాణ వ్యయం మరియు పెట్టుబడులు ఎక్కువకావడంతో కళాకారులు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. సినిమా రంగానికి ఇస్తున్నట్లే జానపద రంగానికి, కళాకారులకు కూడా ప్రభుత్వ ప్రోత్సాహం అందేలా కృషి చేయాలని కోరారు.

సానుకూలంగా స్పందించిన మంత్రి, విప్

ప్రతినిధుల విజ్ఞప్తిపై మంత్రి గడ్డం వివేక్, ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య సానుకూలంగా స్పందించారు. రాష్ట్రంలోనే మొట్టమొదటిసారిగా సిరిసిల్ల జిల్లా కేంద్రంలో 'తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ' ఆవిర్భావ వేడుకలు నిర్వహించడం రాజన్న సిరిసిల్ల జిల్లాకే గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమానికి తమ పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని మరియు కార్యక్రమానికి హాజరవుతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఫోక్ ఇండస్ట్రీ రాష్ట్ర అధ్యక్షులు పత్తిపాటి రమణకర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉ ప్రోగ్రాం కన్వీనర్ ఎండి సత్తార్, కోశాధికారి ఎర్రం గజ్వేల్ వేణు, ప్రచార కార్యదర్శి ఆకునూరి దేవయ్య, మాల మహానాడు జాతీయ కార్యదర్శి రాగుల రాములు తదితరులు పాల్గొన్నారు.

ఎల్‌నినో ప్రభావంపై రైతులకు అవగాహన

-పంటల వైవిధ్యీకరణపై రైతులకు సూచనలు ఇస్తున్న ఏవో రాజు

కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 28.

కోటగిరి మండలంలోని ఎత్తొండ రాంపూర్ గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి రాజు ఆధ్వర్యంలో ఎల్‌నినో ప్రభావం, భవిష్యత్తులో వ్యవసాయం పై సంభావ్య ప్రభావాలు, పంటల వైవిధ్యీకరణ ఆవశ్యకతపై రైతులకు అవగాహన సదస్సులను నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రైతులతో మాట్లాడుతూ.... రాబోయే యాసంగి సీజన్‌లో ఎల్‌నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉండటంతో పాటు, భూగర్భ జలమట్టాలు రోజురోజుకూ తగ్గుతున్న పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని రైతులు వరి సాగుకు దూరంగా ఉండాల



న్నారు. ప్రత్యామ్నాయ ఆరుతడి పంటల సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలని రైతులకు సూచించారు. వరి పంటకు అధిక మొత్తంలో నీరు అవసరమవుతుందని, భూగర్భ జలాలపై ఆధారపడి వరి సాగు చేపట్టడం వల్ల భవిష్యత్తులో సాగునీటి కొరత తీవ్రతరం అయ్యే అవకాశం ఉందని వివరించారు. అందుబాటులో ఉన్న నీటి వనరులను సంరక్షించుకోవడంతో పాటు, నీటి వినియోగాన్ని తగ్గించే పంటలను ఎంపిక చేసుకోవడం అత్యంత అవసరమని తెలిపారు. రైతులు తమ భూముల స్వభావం, నేల రకం, నీటి లభ్యతను బట్టి శనగ, కుసుమ, పొద్దుతిరుగుడు వంటి ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవాలన్నారు .పంటల ఎంపికలో వ్యవసాయ శాఖ అధికారుల సలహాలు పాటిస్తూ, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా ముందస్తు సాగు ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు భూగర్భ జలాలను పరిరక్షించడం, నీటి వనరులను పొదుపుగా వినియోగించడం, వాతావరణ అనిశ్చితుల వల్ల వ్యవసాయానికి కలిగే నష్టాలను తగ్గించడం లక్ష్యంగా రైతులు పంటల వైవిధ్యీకరణను ఆచరించాలని మండల వ్యవసాయ అధికారి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గ్రామ సర్పంచులు, శ్వేతా సూర్యకాంత్ సామ్మి బాయి శంకర్ ఏఈఓలు గౌస్, సుప్రియ రైతులు తదితరులు పాల్గొన్నారు.

తలమడుగును కరువు ప్రాంతంగా ప్రకటించాలని డిమాండ్

-బోథ్ కాంగ్రెస్ ఇంచార్జ్ ఆడే గజేందర్ మాజీ జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో కలెక్టర్‌కు వినతి

ఉమ్మడి ఆదిలాబాద్ బ్యూరో అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

తలమడుగు మండలాన్ని తక్షణమే కరువు ప్రాంతంగా ప్రకటించాలని బోథ్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ ఆడే గజేందర్ డిమాండ్ చేశారు. జిల్లాలో 20 మండలాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి, తీవ్రంగా నష్టపోయిన తలమడుగు మండలాన్ని మినహాయించడం అన్యాయమన్నారు బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని ఆడే గజేందర్, మాజీ



జడ్పీటీసీ గోక గణేష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ,మండలంలో సరైన పంట దిగుబడి లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని కలెక్టర్‌కు వివరించారు. దీనిపై స్పందించిన కలెక్టర్, ప్రభుత్వానికి నివేదికలు పంపి తలమడుగు రైతులకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కె. ప్రతాప్, మాజీ జెడ్పీటీసీ బి. బాబన్న, మాజీ ఎంపీపీ కె. లక్ష్మి రాజేశ్వర్, నాయకులు ప్రకాష్ రావు, వెంకన్న, రమేష్ రెడ్డి, ప్రవీణ్ రెడ్డి, సాంబశివ్, సర్పంచులు నగేష్, వెంకటేష్, మార్కెట్ డైరెక్టర్ పోశెట్టి,యూత్ కాంగ్రెస్ సాయి కిరణ్, ఎస్సీ సెల్ రాజేశ్వర్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారులి

కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్‌తో పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా

-షాబాద్‌లో లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కాలే యాదయ్య, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూధన్ రెడ్డి

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)



రంగారెడ్డి జిల్లా, షాబాద్ మండలంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. బుధవారం షాబాద్ మండల ఎంపీడీవో కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్యతో కలిసి రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలుగంటి మధుసూధన్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులు అందజేశారు. పేద కుటుంబాల్లో ఆడపిల్లల వివాహాల కు ఆర్థిక సహాయం అందించడమే లక్ష్యంగా ఈ పథకాలు అమలు చేస్తున్నట్లు ఈ సందర్భంగా వివరించారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందించడం ద్వారా వారి కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన ప్రతి ఒక్క రూ వినియోగించుకోవాలని, సంక్షేమ కార్యక్ర మాల అమలులో అధికారులు సమన్వయంతో పనిచేయా లని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్దార నగర్ మార్కెట్ చైర్మన్ సురేందర్ రెడ్డి, గుడిమ ల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్, షాబాద్ తాసిల్దార్ అన్వర్ , ఎంఈఓ, మండల కాంగ్రెస్ అధ్య క్షుడు పెంట రెడ్డి, సర్పంచులు ప్రభాకర్ రెడ్డి, సబితా గోవర్ధన్ రెడ్డి, సవిత సుభాష్ చంద్ర,శాంతమ్మ యాద య్య, లావణ్య చెన్నయ్య, సరూప మహేందర్ గౌడ్, నవనీత స్వామి, స్వాతి మాణిక్యం,సందీప్ మంగమ్మ పోచయ్య, ప్రజాప్రతి నిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అధికారు లు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కరువు ప్రభావిత మండలాల జాబితాలో అర్హత కలిగిన మండలాలను చేర్చాలి

-బీజేపీ జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి

-జిల్లాలోని అన్ని మండలాల్లో సమగ్ర శాస్త్రీయ సర్వే నిర్వహించాలి

-జిల్లా కలెక్టర్ గరీమ అగ్రవాల్ కు వినతిపత్రం సమర్పణ

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:



జిల్లాలో నెలకొన్న కరువు పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, వాస్తవంగా కరువు ప్రభావాన్ని ఎదు ర్కొంటున్న అర్హత కలిగిన మండలాలను కరువు ప్రభా విత మండలాల జాబితాలో చేర్చేందుకు తక్షణ చర్య లు తీసుకోవాలని బీజేపీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి కోరారు. ఈ మేరకు ఈరోజు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ శ్ గరీమ అగ్రవాల్‌ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల ప్రక టించిన కరువు ప్రభావిత మండలాల జాబితాలో రాజన్న సిరిసిల్ల జిల్లాకు చెందిన కేవలం రెండు మండలాలను మాత్రమే చేర్చడం పట్ల ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని పలు మండలాల్లో కరువు పరిస్థితులు నెలకొన్నాయని, వర్షాభావం, సాగునీటి కొరత, భూగర్భ జలమట్టాలు తగ్గిపోవడం వంటి సమస్యలతో రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ నేపథ్యంలో జిల్లాలోని అన్ని మండలాల వాస్తవ పరిస్థితులను సమగ్రంగా పరిశీలించి, అర్హత కలిగిన మండలాలకు న్యాయం చేయాలని కోరారు. సకాలంలో తగిన వర్షాలు కురవకపోవడం, సాగునీటి వనరుల్లో నీటి లభ్యత తగ్గడం, విద్యుత్ సరఫరా సమస్యలు వంటి కారణాలతో వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం పడుతోందని పేర్కొన్నారు. పం టల దిగుబడులు దెబ్బతినడంతో రైతులు ఆర్థిక ఇబ్బ ందులను ఎదుర్కొంటున్నారని, పలు ప్రాంతాల్లో సాగు నీరు, తాగునీటి కొరత కూడా ప్రజలకు సమస్యగా మారుతోందని తెలిపారు.

కరువు పరిస్థితులపై శాస్త్రీయ సర్వే నిర్వహించాలి

కరువు ప్రభావిత మండలాలను గుర్తించే సమయంలో కేవలం సాధారణ వర్షపాతం గణాంకాల ఆధారంగానే నిర్ణయాలు తీసుకోకుండా, ప్రతి మండలంలోని వాస్త వ పరిస్థితులను శాస్త్రీయంగా అంచనా వేయాలని రెడ్డబోయిన గోపి కోరారు. మండలాల వారీగా నమో దైన వర్షపాతం, వర్షాలు కురవని రోజుల వ్యవధి, నేలలో తేమ శాతం, పంటల నష్టం, సాగునీటి లభ్య త, భూగర్భ జలమట్టాలు, చెరువులు, ఇతర నీటి వన రుల పరిస్థితులను సమగ్రంగా పరిశీలించాలని విజ్ఞప్తి చేశారు. అదేవిధంగా ఉపగ్రహ చిత్రాలు, వ్యవసాయ శాఖ క్షేత్రస్థాయి నివేదికలు, రెవెన్యూ శాఖ పరిశీ లనలు, రైతుల నుంచి అందిన ఫిర్యాదులను పరిగ ణనలోకి తీసుకొని కరువు తీవ్రతను అంచనా వేయా లని కోరారు. ప్రస్తుతం కరువు ప్రభావిత మండలాల జాబితాలో చోటు పొందని మండలాల్లోనూ క్షేత్రస్థాయి పరిశీలన నిర్వహించి, వాస్తవంగా కరువు పరిస్థితులు ఉన్నాయా అనే అంశాన్ని నిర్ధారించాలని తెలిపారు. రైతు సంక్షేమం, వ్యవసాయ పరిరక్షణ, గ్రామీణ ఆర్థిక వ్యవస్థ స్థిరత్వాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం ఈ అంశంపై తక్షణమే స్పందించాలని రెడ్డబోయిన గోపి కోరారు. అర్హత కలిగిన మండలాలను గుర్తించి, నిబ ంధనల ప్రకారం కరువు ప్రభావిత మండలాల జాబి తాలో చేర్చేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌కు విజ్ఞప్తి చేశారు. కరువు పరిస్థితులను ఎదుర్కొంటున్న రైతులకు ప్రభుత్వ సహాయం అందేలా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర నాయకులు లింగంపల్లి శంకర్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొన్నాల తిరుపతిరెడ్డి, జిల్లా కోశాధికారి ఆసాని రామ లింగారెడ్డి, సిరిసిల్ల పట్టణ అధ్యక్షుడు దుమాల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ఘనంగా మండల స్థాయి జానపద నృత్య కళా ప్రదర్శన పోటీలు

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:

(తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28





జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండల కేంద్రం లో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మం డల స్థాయి జానపద నృత్య కల పదర్శన పోటీలు ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి పాఠశా ల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయురాలు భాగ్యశ్రీ అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా ఎంఈఓలింగాల కు మారస్వామి పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ కార్యక్రమ ముఖ్య ఉద్దేశ్యాన్ని తెలియజేస్తూ ఈ పోటీలలో పాల్గొనే విద్యార్థిని విద్యార్థులు పాటించా ల్సిన నియమ నిబంధనలు తెలిపారు. అనంతరం పోటీలు ప్రారంభించగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠ శాల ఇస్సీపేట విద్యార్థులు మొదటి స్థానంలో మరి యు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల వేములపల్లి విద్యార్థులు ద్వితీయ స్థానంలో నిలిచారు.ఈ కార్యక్ర మంలో జడ్జిలుగా కే ప్రవీణ్ ,కళ్యాణి, విజయ భాస్కర్ లు వ్యవహరించారు. మండలంలోని వివిధ పాఠశాలల విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల గైడ్ టీచర్లు స్థానిక పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యా యులు మరియు ఎం ఆర్ సి స్టాప్ సి ఆర్ పి లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు

మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తప్పవు

-మహిళను వేధించిన యువకుడి పై రౌడీషీట్ అరెస్ట్ రిమాండ్ కు తరలింపు

-సిరిసిల్ల డి ఎస్ పి. నాగేంద్ర చారి

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:



ఎల్లారెడ్డిపేట మహిళలను వేధిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, చట్టాలు కఠినంగా అమలు చేస్తామని సిరిసిల్ల డి.ఎస్.పి నాగేంద్ర చారి అన్నా రు. ఎల్లారెడ్డిపేట సర్కిల్ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎల్లారెడ్డిపేట మండలానికి చెందిన ఓ యువతిని ప్రేమ పేరుతో వెంబడించి, అసభ్యక రంగా ప్రవర్తించిన ఎల్లారెడ్డిపేటలోని కెసిఆర్ ఆత్మగౌరవ కాలనీలో నివాసముంటున్న జుబేర్ కొన్ని రోజులుగా ప్రేమ పేరుతో వెంటాడుతూ, అసభ్యకర మెసేజ్ లు పంపడమే కాకుండా సదరు యువతి పై అత్యాచార యత్నానికి ఒడిగట్టాడని డి.ఎస్.పి తెలిపారు. సదరు యువతిని వేధించగా మంగళవా రం సాయంత్రం జుబేరును కొంతమంది యువ కులు పట్టుకొని దేహశుద్ధి చేసి పోలీసులకు అప్పగిం చారు. జుబేర్ మంగళవారం యువతి నివసిస్తున్న గ్రామానికి వెళ్లి అత్యాచారం చేయడానికి ప్రయత్నిం చగా ఆమె కేకలు వేయడంతో చుట్టుపక్కల ఉన్న వారు రావడంతో పరుగులు తీశాడని డిఎస్పి తెలిపారు. ఇతడి పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుతో పాటు అత్యాచారయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు డి.ఎస్.పి నాగేంద్ర చారి తెలిపారు.నిందితుడు జుబేర్ పై గతంలో హుజురాబాద్ లో పోక్సో కేస్ కూడా అయి జైలు కి వెళ్ళి వచ్చినాడనీ జుబేర్ నేర ప్రవృత్తిని పరిగణలోకి తీసుకొని అతనిపై రౌడీ షీట్ ఓపెన్ చేయడం జరుగుతుందని సిరిసిల్ల డిఎస్పీ కే.నా గేంద్ర చారి తెలిపారు.ఈ సందర్భంగా డిఎస్పి మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఉద్వేగాలకు లోన్ కాకు ండా సమయమనం పాటిస్తూ పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ఎవరు చట్టాన్ని దాటి ప్రవర్తించ రాదని హెచ్చరించారు.

నిర్భయంగా పోలీసులకు ఫిర్యాదు చేయండి

మహిళలకు డిఎస్పి విజ్ఞప్తి ఎవరైనా మహిళలు వేధింపులకు గురైతే నేరుగా ఫిర్యాదు చేయాలని లేదంటే 112 కు ఫిర్యాదు చేసిన వారికి న్యాయం చేస్తామని డిఎస్పి కోరారు. మహిళలు నిర్భయంగా స్థానిక పోలీస్ స్టేషన్లో కానీ, డీఎస్పీకి కానీ, సిఐకి కానీ ఫిర్యాదు చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో సిఐ ఓదెల వెంకటేష్ ఎస్సై ఎన్ రమేష్ పాల్గొన్నారు.

ప్రభుత్వం కరువు మండలం గా ప్రకటించాలి

--సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లెడ కిష్టయ్య

ముధోల్:28అక్టోబర్(తెలంగాణ పత్రిక)

ముధోల్ మండలాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించాలని బోరిగాం సర్పంచ్,మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు కల్లెడ కిష్టయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావే శంలో ఆయన మాట్లాడారు. ముధోల్ మండలం వ్యవసాయమే జీవన ఆధారమని ఈ యేడు ఎల్ నినో ప్రభావంతో వర్షాలు తక్కువ మోతాదులో కృషి అన్నారు. రైతులు ఖరీఫ్ లో వేసిన పంటలకు దిగుబడి రాక అప్పుల ఊబిలో కూరుకుపోయారని పేర్కొన్నారు. పెట్టిన పెట్టుబ డులు కూడా రావడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. రబీలో వర్షపాతం లేకపోవడంతో పంటలు చేయలేని దుస్థితి దాపురించిందన్నారు. వెంటనే అధికారులు క్షేత్రస్థా యిలో పర్యటించి ముధోల్ మండలంలో నష్టం అంచనా వేసి కరువు మండలంగా ప్రకటించి రైతులకు తగిన పరిహారం అందిం చాలని కోరారు.లేని యెడల మండల సర్పంచ్ ల ఆధ్వర్యంలో పోరాటం చేస్తామని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు.



రోడ్డు ప్రమాదంలో గాయపడిన డ్యాన్స్ మాస్టర్ శేఖర్‌కు పరామర్శ

-రూ.5 వేల ఆర్థిక సాయం అందజేసిన గోలి శ్రీనివాస్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక



కల్వకుర్తి: రోడ్డు ప్రమాదంలో తీవ్ర ంగా గాయపడి ఆసుపత్రిలో చికిత్స పొందిన డ్యాన్స్ మాస్టర్ శేఖర్‌ను తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి, కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం పరా మర్శించారు. శేఖర్ నివాసానికి వెళ్లిన ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదంలో తలకు తీవ్ర గాయం కావడంతో పాటు కాలు ఫ్రాక్చర్ అయిన నేపథ్యంలో ఆయన త్వరగా కోలుకుని, సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి సాధారణ జీవితం కొనసాగించాలని ఆకాంక్షిం చారు.ఈ సందర్భంగా డ్యాన్స్ మాస్టర్ శేఖర్‌కు రూ.5,000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో కల్వకుర్తి మండల పార్టీ అధ్యక్షుడు సింగం విజయ్ గౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సాహెద్, మాజీ ఉపసర్పంచ్ నిరంజన్, కౌన్సిలర్ రాములు, జిల్లా నాయకులు నాగులు నాయక్, మాజీ సర్పంచ్ అంజి నాయక్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు జోగయ్య, వార్డు సభ్యులు నరేష్, కిషోర్, ప్రవీణ్, బుచ్చిబాబు, జంగిర్, నగేష్, రామకృష్ణ, బర్కం గణేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసించాలి

-లక్ష్మీ నగర్ (బి) పాఠశాలలో విద్యార్థులకు స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ



పాపన్నపేట, అక్టోబర్ 28:(తెలంగాణ పత్రిక)

విద్యార్థులు క్రమశిక్షణతో విద్యను అభ్యసిస్తూ ఉన్నత స్థాయికి ఎదగాలని, కష్టంతో కాకుండా ఇష్టపడి చదివి ఉన్నత శిఖరాలను చేరుకోవాలని లక్ష్మీ నగర్ (బి) గ్రామస్తులైన బానోతు గోవింద్ నాయక్, పానుగోత్ శ్రీను నాయక్ ఆకాంక్షించారు. బుధవారం గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి చేతులమీదుగా విద్యా ర్థులకు స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. ఆయా కార్యక్రమాల్లో కాంప్లెక్స్ హెచ్ఎం భూజాత, పాఠశాల హెచ్ఎం శిరీష, సర్పంచ్ బుజ్జి, ఉపసర్పంచ్ మురళి, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీను, వార్డు సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం దాతలైన బానోతు గోవింద నాయక్, పానుగోత్ శ్రీను నాయక్ లను ఘనంగా సత్కరించారు.

హైద్రాబాద్ లో మెదక్ ఎంపీ రఘునందన్ రావును కలిసిన పాపన్నపేట బీజేపీ నాయకులు



పాపన్నపేట,అక్టోబర్ 28:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని ఆయా గ్రామాలలో అభివృద్ధి పనులను మంజూరు చేయాలని కోరుతూ బుధవారం రోజు మెదక్ జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్యనారాయణ ముదిరాజ్ ఆధ్వర్యంలో మెదక్ ఎంపీ రఘునందన్ రావును హైద్రాబాద్ లోని ఆయన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి పాపన్నపేట మండల పరిధిలోని సిసి రోడ్డు,సైడ్ డ్రైన్స్,ఫ్లీట్ లైట్స్, అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు.ఈ సందర్భంగా ఎంపీ సానుకూలంగా స్పందించినట్లు సత్యనారాయణ స్పష్టం చేశారు.ఎంపీనీ కలిసిన వారిలో నార్సింగి గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ దారబోయిన మల్లేశం, నార్సింగి ఉప సర్పంచ్ శ్రీరాం నరేష్,బీజేపీ మండల ప్రధాన కార్యదర్శి,కొడపాక బుల్లెట్, దుర్గా ప్రసాద్, ఎస్టీ మోర్చా మండల అధ్యక్షులు వెంకట్, తదితరులు కలిసిన వారిలో ఉన్నారు.

రక్తదానమే మహా దానం... ప్రాణాదానంలో పోలీసుల ముందడుగు

-పోలీస్ అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా



భీమారం, అక్టోబర్28, తెలంగాణ పత్రిక:

భీమారంమండల కేంద్రం లోని స్థానిక పోలీస్ స్టేషన్‌లో పోలీస్ అమరవీరుల వారోత్సవాలలో భాగంగా రక్తదాన శిబిరంనిర్వహించడం జరిగింది .ఈ రక్తదాన శిబిరానికి మండలంలోని యువకుల నుంచి విశేష స్పందన వచ్చింది. అదేవిదంగా మండలంలోని వివిధ గ్రామాలకు సంబంధించిన యువకులు రక్తదానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా భీమారం పోలీసులు మాట్లాడుతూ... రక్తదానం చేయడం వల్ల మరొకరి ప్రాణం కాపాడే అవకాశం ఉంటుందని ప్రతి ఒక్కరూ రక్త దానం చేయాలి అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో భీమారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ కే అశోక్, హెడ్ కానిస్టేబుల్లు మన్నె మాచర్ల, ముత్తయ్య, మండల సర్పంచ్ లు దుర్గం తిరుపతి, కుమారస్వామి, మల్లేష్ లు, మండల కాంగ్రెస్ నాయకులు అలకాటి తిరుపతి, దాసరి ప్రకాష్, వార్డు సభ్యులు బోగె శ్రీనివాస్, యువకులు, ఆటో యూనియన్ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ సమావేశం

-రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ ఆధ్వర్యంలో



భీమారం, అక్టోబర్ 28, తెలంగాణ పత్రిక :

తెలంగాణ రాష్ట్ర కార్యాలయం డాక్టర్ రాజా బహదూర్ గౌర్ విజ్ఞాన్ కేంద్రం హిమాయత్ నగర్ హైదరాబాద్ లో రాష్ట్ర కార్యవర్గ సమావేశం లో ముఖ్య అతిథిగా వృత్తి సంఘాల సమాఖ్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపాముల వెంకట్రాములు హాజరై మాట్లాడుతూ... గొర్రెల మేకల పెంపకం వృత్తిదారుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. చేనేత గీత వృత్తిదారులకు ఇచ్చినట్లుగా గొల్ల కురుమలకు 50 సంవత్సరాలకు పెన్షన్ ఇవ్వాలని, ఆసరా పెన్షన్ ను 5వేలకు పెంచి అమలు చేయాలని సమస్యల పరిష్కారానికై వృత్తిదారు లంతా ఐక్యంగా పోరాడాలన్నారు. కేంద్ర ప్రభుత్వం దేశ జనగణనలో కులగణన చేయకుండా మోసం చేస్తున్నదన్నారు. కులగణన నిర్వహించి కులాల లెక్కలు తీసి జనాభా ప్రాతిపదికన వారి అభివృద్ధికి సంక్షేమానికి పాటుపడాలని లేకుంటే బీసీ ఉద్యమాలను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ కొమ్ము అశోక్ యాదవ్ మాట్లాడుతూ... గొర్రెలు మేకలని అడవిలో మేపుకొనుటకు కేంద్ర ప్రభుత్వం పాలసీ ప్రకటించాలని దానికి రాష్ట్ర ప్రభుత్వం సహక రించాలని నేషనల్ లైవ్ స్టాల్ మిషన్ 5 లక్షల నుండి 10 లక్షల లోపు ఎలాంటి షరతులు లేకుండా గొల్ల కురుమలకు రుణాలు మంజూరు చేయాలని రాష్ట్ర కేబినెట్ లో గొల్ల కురుమలకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలనన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లోడంగి శ్రావణ్ కుమార్ యాదవ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కటిక రెడ్డి బుచ్చన్న యాదవ్, బాలయ్య యాదవ్, జిల్లాల అధ్యక్షులు చిల్లరపు సంతోష్ యాదవ్, గజ్జి రమేష్ యాదవ్ వేల్పుల సారంగపాణి యాదవ్,అందే అశోక్ యాదవ్, సంఘం నాయకులు మద్దూరి గట్టయ్య,దాడి రాజబాబు యాదవ్, కేశవేణి సత్యనారాయణ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

పెద్దాపూర్ పంచాయతీ నిధులపై విచారణ జరపాలి

- గత ఐదేళ్ల రికార్డులు, ఆదాయ వ్యయాల వివరాలు వెల్లడించడం లేదని డీపీఓకు ఫిర్యాదు



ఆత్మకూరు, అక్టోబర్ 28 (తెలంగాణ):

పెద్దాపూర్ గ్రామపంచాయతీలో గత ఐదేళ్ల నిధుల వినియోగం, ఆదాయ వ్యయాల వివరాలపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రస్తుత సర్పంచ్, ఉపసర్పంచ్, వార్డు సభ్యులు జిల్లా పంచాయతీ అధికారికి (డీపీఓ) ఫిర్యాదు చేశారు. మాజీ సర్పంచ్ గ్రామపంచాయతీకి సంబంధించిన గత ఐదేళ్ల రికార్డులను అందించకుండా, ఆదాయ వ్యయాల వివరాలను వెల్లడించడం లేదని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. అదేవిధంగా గ్రామపంచాయతీ భవన నిర్మాణంలో నాణ్యత లోపాలు ఉన్నాయని, భవనం పెచ్చులూడుతున్నట్లు ఆరోపిస్తూ సంబంధిత అధికారులతో విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలుకటి రవి, ఉపసర్పంచ్ జిల్లపెల్లి కుమారస్వామి, డీసీసీ జనరల్ సెక్రటరీ కమలాపురం రమేష్, వార్డు సభ్యులు కొమ్ముల సర్జన్, రాణి, బోనాల రాంబాబు, ఎలుక ప్రియాంక, లాసాని విలన్, కొమ్ముల సురేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపిన శ్రీకాంత్ గౌడ్

-శంషాబాద్ ను కరువు మండలంగా ప్రకటించడం హర్షణీయం
- రైతులకు ఎంతో ఉపశమనం కలిగింది
-నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ నియోజకవర్గంలోని శంషాబాద్ మండ లాన్ని కరువు మండలంగా ప్రభుత్వం ప్రకటించడం హర్షనీయమని నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ అన్నారు.కరువు మండలాల జాబితాలో శంషాబాద్ మండలానికి చోటు దక్కడం పట్ల రైతులకు ఎంతో ఉపశమనం కలిగిందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా అనేగౌని శ్రీకాంత్ గౌడ్ స్థానిక ఎమ్మెల్యే టీ.ప్రకాష్ గౌడ్ కలిసి



ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.మండలంలో నెల కొన్న కరువు పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని,క్షేత్రస్థాయిలో పరిస్థితులను అంచనా వేసి శంషాబాద్ ను కరువు మండలంగా ప్రకటించడం రైతులకు ఉప యోగకరంగా ఉంటుందని అన్నారు. ఎల్‌నినో ప్రభా వంతో పాటు ప్రకృతి వైపరీత్యాల కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని,ఈ దుర్భర పరిస్థితులను తట్టుకునేందుకు ప్రభుత్వం కరువు మం డలాలను ప్రకటించడం అభి నందనీయమని శ్రీకాంత్ గౌడ్ తెలిపారు.కరువు మండలంగా గుర్తింపు లభిం చడంతో రైతులకు ప్రభు త్వం నుంచి లభించే సహా యక చర్యలు,ఉపశమన కార్యక్రమాలకు మార్గం సుగ మం అవుతుందని ఆశా భావం వ్యక్తం చేశారు. కరు వు మండలంగా శంషా బాద్ ను ప్రకటించడంలో చొరవ చూపిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ కు ఈ సంద ర్భంగా శ్రీకాంత్ గౌడ్ ప్రత్యే క ధన్యవాదములు తెలిపారు.

పోలీసు అమరులు చేసిన త్యాగాలను ప్రతి ఒక్కరు స్మరించుకోవాలి



-విద్యార్థులు, యువత, పోలీస్ అధికారులు, సిబ్బందితో కలిసి ఉత్సాహంగా 2k రన్‌లో పాల్గొన్న
-జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

సిరిసిల్ల పట్టణంల.ఈసందర్భంగా ఎస్పీ మాట్లా డుతూ...ప్రజల క్షేమం, రక్షణ కోసం విధులు నిర్వహి స్తూ ప్రాణత్యాగం చేసిన పోలీసు అమరవీరుల సేవలు, త్యాగాలను ప్రతి ఒక్కరూ స్మరించుకో



వాలన్నారు. అమరవీరుల ఆశయ సాధన కోసం సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా మెల గాలని సూచించారు.ప్రజా రక్షణలో, శాంతి భద్రతల పరిరక్షణలో నిబద్ధతతో విధి నిర్వహణ చేస్తూ ప్రాణా లను సైతం లెక్క చేయకుండా ముందుకు సాగుతున్న పోలీసుల కృషి అభినందనీయమని చెప్పారు.పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల ముఖ్య ఉద్దేశం అమరవీరుల త్యాగాలను ప్రజలకు తెలియజేయ డంతో పాటు, పోలీసుల సేవలు, విధి నిర్వహణలో



వారు ఎదుర్కొనే సవాళ్లపై ప్రజల్లో అవగాహన కల్పించడమేనన్నారు.ప్రజలు పోలీసులకు సహకరిస్తూ చట్టాలను గౌరవించాలని, సమాజంలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతను నిర్వర్తించాలని సూచించారు. ఈ 2కె రన్ లో డిఎస్పీ లు నాగేంద్రచారి, శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు,సిఐ లు శ్రీనివాస్, నాగేశ్వరరావు, వెంకటేష్,ఆర్.ఐ మధుకర్, ఎస్.ఐ లు , విద్యార్థులు, పోలీస్ సిబ్బంది, వాకర్స్ పాల్గొన్నారు.

డ్రగ్స్ వాడకంతో నష్టాలపై సమన్వయంతో అవగాహన కల్పించాలి

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్
-జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి ఐ డీఓసీలో జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశం

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలు, ఇబ్బందులపై అన్ని శాఖల అధికారులు సమన్వయంతో విస్తృత స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్, ఎస్పీ మహేష్ బి గితె తో కలిసి వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదా యంలో బుధవారం జిల్లాస్థాయి నార్కోటిక్ కంట్రోల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న ఎన్ డీపీఎస్ కేసులు, గంజాయి సాగు నివారణ చర్యలు, మాదక ద్రవ్యాల నియంత్రణ చర్యలు, శాఖల వారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు, డ్రగ్స్ వినియోగం వల్ల కలిగే నష్టాలపై చేయాల్సిన విస్తృత ప్రచారం, డీ అడిక్షన్ కేంద్రంలో వైద్య సేవలు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లా డుతూ.. డ్రగ్స్, మాదకద్రవ్యాల నియంత్రణ కోసం జిల్లా నార్కోటిక్ సమావేశంలో పాల్గొనే ప్రతి శాఖ ప్రత్యేక కార్యచరణ రూపొందించుకొని అమలు చేయా లని సూచించారు. డ్రగ్స్, మాదకద్రవ్యాల వినియో



గంతో కలిగే నష్టాలపై పోలీస్, ఎక్సైజ్, వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో సమన్వయంతో అవగాహన కార్యక్ర మాలు నిర్వహించాలని ఆదేశించారు. ఫుడ్ ఇన్స్పెక్టర్ షాప్ లలో తనిఖీ చేయాలని సూచించారు. మాదక ద్రవ్యాలకు బానిసైన వారిని గుర్తించి అవసరమైన చికిత్స, కౌన్సిలింగ్ అందించాలని, డీ అడిక్షన్ సెంటర్ లో జిల్లా వైద్యాధికారిని ఆదేశించారు.అటవీ శాఖ, వ్యవసాయ శాఖ అధికారులు వారి పరిధిలోని అటవీ భూములు పరిశీలించి గంజాయి సాగు కనిపిస్తే వెంటనే పోలీస్ అధికారులకు సమాచారం అందించాలని సూచించారు.జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థా లు, ఇబ్బందులపై క్రమం తప్పకుండా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. వైద్య ఆరోగ్యశాఖ, ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలోని 10 డిగ్రీ కళాశాలలు, 20 జూనియర్ కళాశాలల్లో



దాదాపు 2,600 మంది విద్యార్థులకు అవగాహన కల్పించామని తెలిపారు. జిల్లాలోని పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి విద్యార్థులను సభ్యులుగా ఒక కమిటీ ఏర్పాటు చేసి ప్రతిరోజు ప్రార్థన సమయాల్లో డ్రగ్స్ వాడకంతో కలిగే అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని వెల్లడించారు.పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లాలో నిరంతరం తనిఖీలు నిర్వహిస్తు న్నామని ఎస్పీ మహేష్ బి గితె తెలిపారు. గంజాయి, డ్రగ్స్ వినియోగంతో కలిగే అనర్థాలపై పోలీస్ శాఖ ఆధ్వర్యంలో విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని వివరించారు. సమావేశంలో ఆర్డీ వోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, జిల్లా వైద్యా ధికారి ఏంజెలా ఆల్ఫ్రెడ్, జిల్లా విద్యాధికారి విజ య్ సాగర్, ఇంటర్ విద్యాధికారి శరత్, మున్సి పల్ కమి షనర్లు ఖదీర్ పాషా, లోకేష్, జిల్లా ఎక్సైజ్ అధి కారి హిమశ్రీ, ఫుడ్ ఇన్స్పెక్టర్ అనూష, వ్యవ సాయ, కార్మి క, అటవీ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

భైంసా సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్

-2040 అవసరాలకు అనుగుణంగా మౌలిక వసతుల కల్పన
-జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నిర్మల్ జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

భైంసా పట్టణ సమగ్రాభివృద్ధికి మాస్టర్ ప్లాన్ కీలకంగా దోహదపడుతుందని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. పట్టణంలో పెరుగుతున్న జనాభా, భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు మాస్టర్ ప్లాన్‌ను రూపొందిస్తున్నట్లు తెలిపారు. బుధవారం భైంసా పురపాలక కార్యాలయంలో మాస్టర్ ప్లాన్ అమలుపై రెండో కన్సల్టేటివ్ వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. మాస్టర్ ప్లాన్‌పై సంబంధిత స్టేక్‌హోల్డర్లతో ఇప్పటికే కలెక్టరేట్‌లో తొలి కన్సల్టేటివ్ సమావేశం నిర్వహించినట్లు తెలిపారు. ప్రస్తుత ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై అధికారులకు, ప్రజాప్రతినిధులకు, సంబంధిత వర్గాలకు ఏవైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. తాజా గణాంకాల ప్రకారం భైంసా పట్టణ జనాభా సుమారు 60 వేల వరకు ఉందని, భవిష్యత్‌లో జనాభా మరింత పెరిగే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా పట్టణ



ప్రణాళిక ఉండాల్సిన అవసరం ఉందన్నారు. 2040 నాటికి పట్టణ అవసరాలను దృష్టిలో ఉంచుకొని రహదారులు, విద్యాసంస్థలు, ఆసుపత్రులు, మైదా నాలు, పార్కులు తదితర మౌలిక సదుపాయాల అభివృద్ధికి మాస్టర్ ప్లాన్‌లో ప్రాధాన్యం ఇస్తున్నట్లు పేర్కొన్నారు. అందరి సహకారం, సూచనలతో భైంసా మాస్టర్ ప్లాన్‌ను అమలు చేసి పట్టణ సర్వతోము ఖాభివృద్ధికి కృషి చేద్దామని ముధోల్ ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ అన్నారు. మాస్టర్ ప్లాన్ అందరికీ ఆమోదయోగ్యంగా ఉండేలా రూపొందించాలని సూచి ంచారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై ఎవరికైనా సందేహాలు, అభ్యంతరాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా పారిశ్రామిక, వాణిజ్య, నివాస ప్రాంతాలను ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం



ఉందన్నారు. పట్టణ మౌలిక వసతుల మెరుగుదలకు మాస్టర్ ప్లాన్ ఎంతో కీలకమని పేర్కొన్నారు. కన్సల్టేటివ్ వర్క్‌షాప్‌లో డైరెక్టరేట్ ఆఫ్ టౌన్ ప్లానింగ్ అండ్ కంట్రీ ప్లానింగ్ ఏడీ అశ్విని పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ముసాయిదా మాస్టర్ ప్లాన్‌ను వివరించారు. పారిశ్రామిక, వాణిజ్య, నివాస జోన్లకు సంబంధించిన పటాలను, భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలను సమగ్రంగా వివరించారు. ముసాయిదా మాస్టర్ ప్లాన్‌పై పలువురు వ్యక్తం చేసిన సందేహాలను ఆమె నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ దత్తాత్రి, వైస్ చైర్మన్ కుతిజా సిద్దికీ, భైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్, ఏఎస్పీ సాయి కిరణ్, మున్సిపల్ కమిషనర్ సంతోష్ కుమార్, కౌన్సిల్ సభ్యులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మేడి అఖిల్ హత్య కేసులో నలుగురు నిందితుల అరెస్ట్

-హత్యకు ఉపయోగించిన ఆయుధాలు, సెల్‌ఫోన్లు స్వాధీనం.

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 28



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన మేడి అఖిల్ హత్య కేసులో పరారీలో ఉన్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు టెక్నికల్ టీమ్ సహకారంతో సాంకేతిక ఆధారాలను విశ్లేషించి కేసును ఛేదించినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు. నమ్మదగిన సమాచారం మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్సై అఖిల తన సిబ్బందితో కలిసి కొత్తగూడెం బస్‌స్టాండ్ సమీపంలో నిందితులు దంత్యాల గణేష్ అలియాస్ గని, సిరిపురం సాత్విక్ అలియాస్ చిన్సు, ముద్దంగుల వెంకటేష్ అలియాస్ చిన్ని, తరాల ప్రదీప్‌లను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో వెల్లడైన వివరాల ప్రకారం, గతంలో జరిగిన గొడవలు, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ప్రధాన నిందితులుగా పేర్కొన్న గణేష్, సాత్విక్‌లు అఖిల్‌పై పగ పెంచుకొని హత్యకు పథకం రచించారు. ఇందులో భాగంగా మద్యం తాగిస్తామని నమ్మించి అఖిల్‌ను ఎదురుగడ్డ గ్రామంలోని రేకుల షెడ్డు సమీపంలోని ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లారు. 19.10.2026 తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో గణేష్ కత్తితో అఖిల్ మెడపై పలుమార్లు పొడిచి, సిమెంట్ ఇటుకతో ముఖంపై దాడి చేయగా, సాత్విక్ కూడా సిమెంట్ ఇటుకతో దాడి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. ఈ దాడిలో అఖిల్ మృతి చెందాడు. ఈ హత్యకు సంబంధించి మిగిలిన నిందితులు సైతం ముందస్తు పథకంలో భాగంగా సహకరించినట్లు, మద్యం కొనుగోలు తదితర అవసరాల కోసం ఫోన్‌పే ద్వారా నగదు లావాదేవీలు జరిగినట్లు విచారణలో గుర్తించారు. నిందితుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, ఫోన్‌పే లావాదేవీలకు సంబంధించిన స్క్రీన్‌షాట్‌లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయోగించిన కత్తి, రక్తపు మరకలు ఉన్న దుస్తులను స్వాధీనం చేసుకొని, తదితర ఆధారాలకు సంబంధించి తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది. ఈ సందర్భంగా డీఎస్పీ ఆదినారాయణ మాట్లాడుతూ, వ్యక్తిగత కక్షలు, పాత గొడవల కారణంగా హింసాత్మక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నచిన్న వివాదాలను పెద్దవిగా చేసుకొని నేరాలకు పాల్పడవద్దని, సమస్యలు తలెత్తినప్పుడు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. నేరాలకు పాల్పడిన వారు ఎంతకాలం పరారీలో ఉన్నా సాంకేతిక ఆధారాలు, పోలీసుల దర్యాప్తు ద్వారా గుర్తించి చట్టం ముందు నిలబెడతామని స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితుల పాత్ర, ఆర్థిక లావాదేవీలు, ఇతరుల ప్రమేయం తదితర అంశాలపై పోలీసులు లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. నిందితులపై చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు. ఈ కేసును ఛేదించడంలో టెక్నికల్ టీమ్ సహకారం కీలకంగా నిలిచిందని డీఎస్పీ ఆదినారాయణ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అఖిల, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

లింగన్నకు దిక్కెవరు? సమయం సమీపిస్తున్నా అధికారుల్లో చలనం ఏదీ

-పెద్దగట్టు జాతరకు రెండు నెలలే గడువు.. శాశ్వత అభివృద్ధి పనులపై నిర్లక్ష్యమెందుకు?

-జాతరకు కనీసం రూ.50 కోట్లు కేటాయించాలి: మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్

తెలంగాణ పత్రిక అక్టోబర్ 28



సూర్యాపేట జిల్లా: తెలంగాణలో రెండో అతిపెద్ద జాతరగా పేరొందిన సూర్యాపేట జిల్లాలోని పెద్దగట్టు (గొల్లగట్టు) శ్రీ లింగమంతుల స్వామి జాతరకు సమయం సమీపిస్తున్నా, శాశ్వత అభివృద్ధి పనులపై సంబంధిత అధికారుల్లో ఆశించిన స్థాయిలో చలనం కనిపించడం లేదని మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్ మద్ది శ్రీనివాస్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. మరో రెండు నెలల్లో జాతర ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇప్పటికైనా దేవాదాయ శాఖ అధికారులు, జిల్లా యంత్రాంగం స్పందించి భక్తులకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనపై దృష్టి సారించాలని కోరారు.

తాత్కాలిక పనులతో ఎంతకాలం?

ప్రతి జాతరకు పది రోజుల ముందు హడావుడిగా తాత్కాలిక పనులు చేపట్టడం వల్ల ప్రజాధనం సక్రమంగా వినియోగమవుతోందా అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయని మద్ది శ్రీనివాస్ యాదవ్ పేర్కొన్నారు. ఏళ్ల తరబడి లక్షలాది మంది భక్తులు తరలివచ్చే జాతరకు శాశ్వత సౌకర్యాలు కల్పించకుండా ప్రతిసారీ తాత్కాలిక ఏర్పాట్లకే పరిమితం కావడం సరికాదన్నారు. సమ్మక్క--సారలమ్మ జాతర తరహాలో పెద్దగట్టు జాతరకు కూడా ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా యంత్రాంగం సమన్వయంతో పెద్దగట్టు అభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలని సూచించారు.

రూ.50 కోట్లతో శాశ్వత అభివృద్ధి చేపట్టాలి

జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా కనీసం రూ.50 కోట్ల నిధులు కేటాయించాలని మద్ది శ్రీనివాస్ యాదవ్ ప్రభుత్వాన్ని కోరారు. గుట్టపైకి చేరుకునేందుకు ఘాట్ రోడ్డు సౌకర్యం, భక్తులకు కనీస వసతి, తాగునీరు, పారిశుద్ధ్యం, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని సూచించారు. గుట్ట చుట్టూ ఉన్న ప్రభుత్వ భూములను పరిరక్షించడంతోపాటు, అవసరమైన భూములను చట్టబద్ధంగా సమకూర్చుకొని భవిష్యత్తు తరాలకు ఉపయోగపడేలా సమగ్ర అభివృద్ధి ప్రణాళిక రూపొందించాలని కోరారు. భక్తుల రద్దీకి అనుగుణంగా శాశ్వత సదుపాయాలు ఏర్పాటు చేస్తే జాతర నిర్వహణ మరింత సులభతరం అవుతుందని పేర్కొన్నారు.

ముందుగానే ధర్మకర్తల మండలి ఏర్పాటు చేయాలి

జాతరకు రెండు నెలల ముందుగానే ధర్మకర్తల మండలిని ఏర్పాటు చేస్తే సభ్యులకు ఆలయ నిర్వహణ, అభివృద్ధి పనులు, జాతర ఏర్పాట్లపై అవగాహన కలుగుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. అలాగే ఉత్సవ కమిటీని కూడా ముందుగానే ఏర్పాటు చేసి బాధ్యతలు అప్పగించాలని కోరారు. జాతరకు కొద్దిరోజుల ముందు కమిటీలను ఏర్పాటు చేయడం వల్ల వాటి పాత్ర ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం, వచ్చే ప్రముఖులకు శాలువాలు కప్పడం వంటి కార్యక్రమాలకే పరిమితమవుతోందని విమర్శించారు. జాతర నిర్వహణలో ముందస్తు ప్రణాళిక, పారదర్శకత, బాధ్యతాయుతమైన పర్యవేక్షణ ఉండాలని స్పష్టం చేశారు.

యాదవులకు తగిన ప్రాతినిధ్యం కల్పించాలి

పెద్దగట్టు జాతరను యాదవుల సంప్రదాయ పండుగగా గుర్తిస్తున్నప్పటికీ, జాతర నిర్వహణకు సంబంధించిన సమావేశాలు, నిర్ణయాల్లో యాదవ పెద్దలకు తగిన ప్రాతినిధ్యం కల్పించడం లేదని మద్ది శ్రీనివాస్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా కలెక్టర్ నిర్వహించే సమావేశాలకు యాదవ ప్రముఖులను, మాజీ ధర్మకర్తల మండలి చైర్మన్‌ను ఆహ్వానించి వారి సూచనలు తీసుకోవాలని కోరారు. ఈసారి జాతరలో ఎలాంటి అవినీతి ఆరోపణలకు తావులేకుండా, ప్రజాధనం దుర్వినియోగం కాకుండా, యాదవుల సంప్రదాయాలు, ఆత్మగౌరవం కాపాడేలా నిర్వహణ జరగాలని భక్తులు కోరుకుంటున్నారని తెలిపారు. పెద్దగట్టు లింగమంతుల స్వామి జాతరకు ఇప్పటికైనా ప్రభుత్వం, దేవాదాయ శాఖ, జిల్లా యంత్రాంగం సమన్వయంతో స్పందించి శాశ్వత అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టాలని మద్ది శ్రీనివాస్ యాదవ్ విజ్ఞప్తి చేశారు.

పట్టభద్రులంతా ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

-మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపు

-నాగులపల్లిలో పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)



అర్హత కలిగిన ప్రతి పట్టభద్రుడు ఎమ్మెల్సీ ఎన్నికల కోసం ఓటరుగా నమోదు చేసుకోవాలని మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ పిలుపునిచ్చారు. ఫరూఖ్ నగర్ మండలం నాగులపల్లి గ్రామంలో హైదరాబాద్--మహబూబ్‌నగర్--రంగారెడ్డి పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలను పురస్కరించుకుని నిర్వహించిన ఓటరు నమోదు కార్యక్రమంలో ఆయన, పట్టభద్రుల ఎన్నికల ఇన్‌చార్జ్ బైకని శ్రీనివాస్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంజయ్య యాదవ్ మాట్లాడుతూ పట్టభద్రులు తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని, గత పాలనతో పాటు ప్రస్తుత పాలనలోని విధానాలను పరిశీలించి నిర్ణయం తీసుకోవాలని సూచించారు. యువతకు విద్య, ఉపాధి తదితర రంగాల్లో బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కృషిని వివరించారు. పట్టభద్రుల సమస్యల పరిష్కారం, యువత భవిష్యత్తు కోసం బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థికి మద్దతు తెలిపి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీ వైస్ చైర్మన్ ఈట గణేష్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు లక్ష్మణ్ నాయక్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ నటరాజన్, సర్పంచ్ రాధిక అశోక్ రెడ్డి, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, మోత్కుల గూడా మాజీ సర్పంచ్ వానరసి నర్సిములు,పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

పేద కుటుంబానికి జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ ఆర్థిక సహాయం

-దహన సంస్కారాల కోసం రూ.14 వేల అందజేత

మంగపేట, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):



ములుగు జిల్లా మంగపేట మండలం కమలాపురం గ్రామంలోని మాలవాడకు చెందిన జెట్టి సుమిత్ర (భర్త జెట్టి కుమారస్వామి, దివంగతుడు) అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. ఆమెది నిరుపేద కుటుంబం కావడంతో దహన సంస్కారాలు నిర్వహించేందుకు కూడా ఆర్థిక ఇబ్బందులు ఎదురయ్యాయి. ఈ పరిస్థితుల్లో బాధిత కుటుంబ సభ్యులు జ్వాలా చారిటబుల్ ట్రస్ట్‌ను సహాయం కోరారు. దీంతో ట్రస్ట్ చైర్మన్ కోడెల నరేష్ ఆదేశాల మేరకు ట్రస్ట్ సభ్యులు సామాజిక మాధ్యమాలు, వాట్సాప్ ద్వారా దాతలకు సమాచారం అందించి ఆర్థిక సహాయం కోరారు. స్పందించిన పలువురు దాతలు తమకు తోచినంత విరాళాలు అందించడంతో మొత్తం రూ. 14,000 సమకూరాయి. ఈ మొత్తాన్ని ట్రస్ట్ సభ్యులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబానికి అండగా నిలిచిన జ్వాలా చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు, సహాయం అందించిన దాతలపై పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గోలి నరేష్, గంగుల చంటి, నిమ్మల నరేష్, మావిళ్ల నాగరాజు, కర్రి లక్ష్మయ్య, తోగరి సురేష్, తోగరి ఆనంద్, తోగరి అరుణ్, సాధనపల్లి సాంబయ్య, జెట్టి రవి, గద్దల ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమం అభినందనీయం మిద్దెల జితేందర్



జగిత్యాల (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28

గాంధీభవన్‌లో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర అధ్యక్షుడు మిద్దెల జితేందర్ ఆధ్వర్యంలో లక్ష పోస్ట్‌కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. సీఇసీ జ్ఞానేశ్ కుమార్‌ను కమిషనర్ పదవి నుంచి తొలగించాలని రాష్ట్రపతికి పోస్ట్‌కార్డులు పంపించే ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి బోగోజి ముకేశ్ కన్నా చేపట్టారు. ఈ సందర్భంగా మిద్దెల జితేందర్ మాట్లాడుతూ సర్ కార్యక్రమం ద్వారా పౌరుల ఓటు హక్కుకు భంగం కలుగుతోందని ఆరోపించారు. ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ నాయకత్వంలో పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. లక్ష పోస్ట్‌కార్డుల ఉద్యమాన్ని చేపట్టిన ముకేశ్ కన్నాను అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ నాయకులు, మహిళా సేవాదళ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ ఓటర్ నమోదు పక్రియను విజయవంతం చేయాలి గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపు



కల్వకుర్తి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక



కల్వకుర్తి ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు పార్టీ నాయకులు ప్రజా ప్రతినిధులు పట్టభద్రులు సమన్వయంతో పని చేయాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు ఎస్ కన్వెన్షన్ హాల్లో ఆయన ఆధ్వర్యంలో నిర్వహించిన ముఖ్య నాయకుల సమావేశంలో ఎమ్మెల్సీ ఓటర్ నమోదు ప్రక్రియపై నాయకులకు దిశా నిర్దేశం చేశారు ఓటర్ నమోదు ప్రక్రియలో అర్హులైన ప్రతి పట్టభద్రుడికి అవగాహన కల్పించి వారు ఓటరుగా నమోదు చేసుకునేలా నాయకులు కృషి చేయాలని గోలి శ్రీనివాస్ రెడ్డి సూచించారు ఈ సమావేశానికి కల్వకుర్తి ఎమ్మెల్సీ ఇన్చార్జి రజిని సాయి చందు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు వారితోపాటు కల్వకుర్తి మాజీ మున్సిపల్ చైర్మన్ సత్యం మరియు వెల్దండ మాజీ జెడ్పిటిసి విజితా రెడ్డి అజిలాపూర్ సర్పంచ్ రమేష్ గౌడ్ మాజీ ఎంపీటీసీ శోభా శేఖర్ రెడ్డి జ్యోతి నిరంజన్ మాజీ కౌన్సిలర్ తహీర్ ఆలీ మాజీ సర్పంచ్ శంకర్ నాయక్ మాజీ కోఆప్షన్ సభ్యుడు రుక్మిద్దీన్ వార్డు సభ్యులు ముత్యాల నరేష్ కిషోర్ సునీత ఆనందుతోపాటు మాజీ పల్లి లో పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

పోక్సో చట్టంపై అవగాహన పోస్టర్ విడుదల



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక)అక్టోబర్ 28

జగిత్యాల జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాలలో పోక్సో చట్టం--2012పై న్యాయ అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీఎల్ఎస్ఏ కార్యదర్శి శ్రీమతి సరిత మట్టా హాజరై విద్యార్థినులకు చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా బాలలపై లైంగిక వేధింపులు, దాడులను అరికట్టేందుకు పోక్సో చట్టం కల్పించే రక్షణను వివరించారు. ఎవరైనా అనుచితంగా ప్రవర్తిస్తే భయపడకుండా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు తెలియజేయాలని సూచించారు. అనంతరం పోక్సో చట్టంపై అవగాహన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సెల్ కె. చంద్ర మోహన్, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ సురేష్, న్యాయవాదులు మమత, స్వప్న, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినె

మహిళల చట్టాల గురించి విద్యార్థిని విద్యార్థులు ప్రజలుఅవగాహన కలిగి ఉండాలి

-(పి ఎల్ వి)పార లీగల్ వాలంటీర్ మొగుళ్ళపల్లి..
మంగళపల్లి శ్రీనివాస్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి : (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండల కేంద్రంలో భూ పాలపల్లి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో మహిళలు గృహ హింస, వరకట్న వేధింపులు ఫోక్స్ కేస్ వంటి చట్టాల గురించి వాల్ పోస్టర్లను మహాత్మ జ్యోతిరావు పూలే రెసిడెన్షియల్ స్కూలు అలాగే తాసిల్దార్ కార్యాలయంలో, మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అంటించడం జరిగింది అనంతరం పి ఎల్ వి మంగళపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ మహోన్నతమైన కార్యక్రమాన్ని చేపట్టి జిల్లాలోని వివిధ మండలాలలో స్కూల్స్ అలాగే వివిధ ఆఫీసులలో బస్టాండ్ లో గ్రామపంచాయతీ ఆవరణలో పోస్టర్లను అంటిస్తూ ప్రజలకు అవగాహన కలుగుతుందని ప్రజలు దీన్ని గమనించి విద్యార్థులకు ఉండబడిన హక్కులను ఎవరు కాలరాయొద్దని అలాగే వరకట్నం ఎవరు ఇచ్చిన లేదా తీసుకున్న చట్టపరమైన చర్యలు ఉంటా యని దీని ద్వారా ఎంతో కొంత మందికి ఈ చట్టాలపై అవగాహన కలుగుతుందని అదేవిధంగా మహిళలు వారు పనిచేస్తున్న ప్రదేశాలలో వేధింపులకు గురి అయితే అత్యవసర న్యాయ సహాయం కోసం 15 100 అలాగే 112 నెంబర్లను సంప్రదించి న్యాయ సహాయం పొందవచ్చని ఆయన అన్నారు.

ఎనికెపల్లిలో మొసలి ప్రత్యక్షం

-భయాందోళనలో రైతులు
-మంజీరా నదిలో నీరు లేకపోవడంతో పొలాల్లోకి వచ్చిందంటున్న రైతులు
-సురక్షితంగా పట్టుకునేందుకు చర్యలు చేపడుతున్న అటవీ శాఖ సిబ్బంది



పాపన్నపేట, అక్టోబర్ 28:(తెలంగాణ పత్రిక)

పాపన్నపేట మండల పరిధిలోని ఎనికెపల్లి గ్రామ శివారులోని మంజీరా నది ఒడ్డున ఉన్న వ్యవసాయ పొలాల్లో బుధవారం ఉదయం మొసలి ప్రత్యక్షమైంది. దీంతో గ్రామస్తులు అటవీ శాఖ అధికారులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న అటవీ శాఖ సిబ్బంది గ్రామానికి చేరుకొని సురక్షితంగా మొసలిని పట్టుకునేందుకు చర్యలు చేపడుతున్నారు. సంగారెడ్డి జిల్లా నుంచి రెస్క్యూ టీం వచ్చి మొసలిని పట్టుకుంటారని ఎఫ్ఆర్ఓ క హిమచందన తెలిపారు. మంజీరా నదిలో నీరు ఇంకిపో వడంతో మొసలి వ్యవసాయ పొలాల్లోకి వచ్చిందని పేర్కొన్నారు. వ్యవసాయ పొలాల్లోకి మొసలి రావడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. మంజీరా నది కాలువలో ఇంకా మొసళ్ళు ఉండే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఎఫ్ ఆర్ ఓ హిమచందన, సెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్, బీట్ ఆఫీసర్ శారద, సిబ్బంది ఉన్నారు.

బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రేసులో రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డి ఎల్ ఎన్ రెడ్డి



కల్వకుర్తి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

ప్రతిపాదించిన కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యేజైపాల్ యాదవ్,రజని సాయిచంద్,ఉప్పల వెంకటేష్ హైదరాబాద్, రంగా రెడ్డి,మహబూబ్ నగర్ పట్టభద్రుల మీజ ఎన్నికల ఓటరు నమోదు సన్నాహక కార్యక్రమంలో భాగంగా తలకొండపల్లి,ఆమనగల్ మండలం,అమనగల్ మున్సిపాలిటీ పరిధిలో జరిగిన ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశంలో ఓటరు నమోదు కొరకు చేపట్టవలసిన చర్యలు గురించి వివరించారు. అదే క్రమంలో బీఆర్ఎస్ పార్టీ పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థిగా రాష్ట్ర సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డి ఎల్ ఎన్ రెడ్డి పేరును ప్రతిపాదించినట్లు మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ సమావేశంలో పేర్కొన్నారు. గిడ్డంగుల రాష్ట్ర మాజీ చైర్మన్ రజనిసాయి చంద్ మిషన్ భగీరథ వైస్ చైర్మన్ ఉప్పల వెంకటేష్ బీఆర్ఎస్ పార్టీ మండల పార్టీ అధ్యక్షులు కంబాల పరమేష్, శంకర్ ,అర్జున్ రావు,నిరంజన్ గౌడ్ ,బీ ఆర్ ఎస్ పార్టీ నాయకులు గూడూరు లక్ష్మీ నరసింహా రెడ్డి ఎల్ ఎన్ రెడ్డి) పేరును బలపరిచారు.

మంత్రి పొంగులేటి జన్మదినం సందర్భంగా ఉచిత మెగా వైద్య శిబిరం



-వైద్య శిబిరానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

తెలంగాణ పత్రిక -- దమ్మపేట, అక్టోబర్ 28

రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని బుధవారం దమ్మపేట మండల కేంద్రంలోని శ్రీ వినాయక ఫంక్షన్ హాల్‌లో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని నిర్వహించారు. రాష్ట్ర మాజీ సాగునీటి అభివృద్ధి సంస్థ చైర్మన్ ముప్పా విజయబాబు సారథ్యంలో, ఆయన కుమారుడు ధనుష్ ప్రణవ్ ఆధ్వర్యంలో హైదరాబాద్‌కు చెందిన ఇండస్ ఇంటర్నేషనల్ స్కూల్ సహకారంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారా యణ హాజరై వైద్య సేవలను పరిశీలించారు. ప్రజ లకు ఉచితంగా వైద్య సేవలు అందించేందుకు ముం దుకొచ్చిన నిర్వాహకులను అభినందించారు. పేదలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురా వడంలో ఇటువంటి శిబిరాలు ఎంతో ఉపయోగ కరంగా ఉంటాయని పేర్కొన్నారు.





సాయిబాబా మందిరంలో ప్రత్యేక పూజలు

మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జన్మదినాన్ని పురస్క రించుకుని మందలపల్లి సాయిబాబా మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజల్లో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ పాల్గొన్నారు. అనంతరం మందలపల్లి కూడలిలో యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో నిర్వహిం చిన జన్మదిన వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమాల్లో మండల ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అఖిల్ హత్య కేసును ఛేదించిన పోలీసులు

-పరారీలో ఉన్న నలుగురు నిందితుల అరెస్ట్
-సాంకేతిక ఆధారాలతో కేసును ఛేదించిన పోలీసు బృందం

కొత్తగూడెం: అక్టోబర్ 26 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లక్ష్మీదేవిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని ఎదురుగడ్డ గ్రామానికి చెందిన మేడి అఖిల్ హత్య కేసులో పరారీలో ఉన్న నలుగురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు సాంకేతిక బృందం సహకా రంతో ఆధారాలను విశ్లేషించి కేసును ఛేదించినట్లు కొత్తగూడెం డీఎస్పీ ఆదినారాయణ వెల్లడించారు.

పాత గొడవలు, వ్యక్తిగత కక్షలే హత్యకు కారణం

పోలీసుల కథనం ప్రకారం.. గతంలో జరిగిన గొడవలు, వ్యక్తిగత కక్షల నేపథ్యంలో ప్రధాన నిందితులుగా పేర్కొన్న దంత్యాల గణేష్ అలియాస్ గని, సిరిపురం సాత్విక్ అలియాస్ చిన్ను అఖిల్‌పై పగ పెంచుకున్నారు. ఈ క్రమంలో హత్యకు పథకం రచించి, మద్యం తాగిస్తామని నమ్మించి అఖిల్‌ను ఎదురుగడ్డ గ్రామంలోని రేకుల షెడ్డు సమీపంలోని ఖాళీ ప్రదేశానికి తీసుకెళ్లారు. ఈ నెల 19వ తేదీ తెల్లవారుజామున సుమారు 3 గంటల సమయంలో



గణేష్ కత్తితో అఖిల్ మెడపై పలుమార్లు పొడిచి, సిమెంట్ ఇటుకతో ముఖంపై దాడి చేసినట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. సాత్విక్ సైతం సిమెంట్ ఇటుకతో దాడి చేసినట్లు పోలీసులు తెలిపారు. ఈ దాడిలో అఖిల్ మృతి చెందినట్లు పేర్కొన్నారు.

ఫోన్‌పే లావాదేవీల ఆధారంగా దర్యాప్తు

ఈ కేసులో మిగిలిన నిందితులు సైతం ముందస్తు పథకంలో భాగంగా సహకరించినట్లు, మద్యం కొనుగోలు తదితర అవసరాల కోసం ఫోన్‌పే ద్వారా నగదు లావాదేవీలు జరిగినట్లు విచారణలో గుర్తించా రు. నమ్మదగిన సమాచారం మేరకు లక్ష్మీదేవిపల్లి ఎస్సై అఖిల తన సిబ్బందితో కలిసి కొత్తగూడెం బస్‌స్టాండ్ సమీపంలో నిందితులు దంత్యాల గణేష్, సిరిపురం సాత్విక్, ముద్దంగుల వెంకటేష్ అలియాస్ చిన్ని, తరాల ప్రదీప్‌లను అదుపులోకి తీసుకున్నారు. నిందితుల వద్ద నుంచి మూడు సెల్‌ఫోన్లు, ఫోన్‌పే లావాదేవీలకు సంబంధించిన తెరచిత్రాలను పోలీ సులు స్వాధీనం చేసుకున్నారు. హత్యకు ఉపయో గించిన కత్తి, రక్తపు మరకలు ఉన్న దుస్తులను కూడా స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

నేరాలకు పాల్పడితే కఠిన చర్యలు


ఈ సందర్భంగా డీఎస్పీ ఆదినారాయణ మాటా ్లడుతూ.. పాత గొడవలు, వ్యక్తిగత కక్షలతో హింసా త్మక చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. చిన్నచిన్న వివాదాలను పెద్దవిగా చేసుకొని నేరాలకు పాల్పడవద్దని, సమ స్యలు తలెత్తినప్పుడు చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకుండా పోలీసులను ఆశ్రయించాలని సూచించారు. నేరాలకు పాల్పడిన వారు ఎంతకాలం పరారీలో ఉన్నా సాంకే తిక ఆధారాలతో గుర్తించి చట్టం ముందు నిలబె డతామని స్పష్టం చేశారు. ఈ కేసులో నిందితుల పాత్ర, ఆర్థిక లావాదేవీలు, ఇతరుల ప్రమేయం తదితర అంశాలపై పోలీసులు మరింత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. కేసును ఛేదించడంలో సాంకేతిక బృందం సహకారం కీలకంగా నిలిచిందని డీఎస్పీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సై అఖిల, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

షాబాద్ మండల మైనారిటీ కాంగ్రెస్ అధ్యక్షుడిగా హష్మత్ పాషా

-పార్టీ బలోపేతానికి కృషి చేయాలి -- నాయకుల ఆకాంక్ష

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల మైనారిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా హష్మత్ పాషా నియమితుల య్యారు. చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి పామెన భీమ్ భారత్ చేతుల మీదుగా ఆయ నకు నియామక పత్రాన్ని అందజేశారు. రంగారెడ్డి జిల్లా మైనారిటీ కాంగ్రెస్ విభాగం చైర్మన్ మహమ్మద్ లయాక్ జారీ చేసిన అధికారిక ఉత్తర్వుల మేరకు ఈ నియామకం చేపట్టారు. పార్టీ పట్ల నిబద్ధత, అంకి తభావంతో పనిచేస్తూ సంస్థాగత బలోపేతానికి కృషి చేస్తున్న హష్మత్ పాషాకు ఈ బాధ్యతలు అప్పగిం



చినట్లు నియామక ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. షాబాద్ మండలంలో మైనారిటీ కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు, పార్టీ విధానాలు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా హష్మత్ పాషా మైనారిటీ వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తూ, పార్టీ నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకు ంటూ ముందుకు సాగాలని నాయకులు ఆకాంక్షిం చారు. మండలంలో పార్టీ కార్యకలాపాలను విస్తృతం చేసి, కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి తనవంతు కృషి చేయాలని సూచించారు. పార్టీ తనపై ఉంచిన నమ్మ కాన్ని నిలబెట్టుకుంటూ, అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని హష్మత్ పాషాకు నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. ఆయన నియా మకంతో షాబాద్ మండలంలో మైనారిటీ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని పార్టీ వర్గాలు ఆశాభావం వ్యక్తం చేశాయి.

ఆర్నబ్ తుఫాను నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

-సూర్యాపేట జిల్లాకు ఆరెంజ్ అలర్ట్.. భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం
-ప్రజలు జాగ్రత్తలు పాటించాలి: జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్

సూర్యాపేట, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):

ఆర్నబ్ తుఫాను నేపథ్యంలో సూర్యాపేట జిల్లాకు ఆరెంజ్ అలర్ట్ జారీ అయినందున ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ ఐపీఎస్ సూచించారు. జిల్లాలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్న నేపథ్యంలో ప్రజలు, రైతులు, వాహనదా రులు తగిన జాగ్రత్తలు పాటించాలని కోరారు.

రైతులు ధాన్యాన్ని భద్రపరచుకోవాలి

వర్షాల కారణంగా వరి ధాన్యం తడవకుండా రైతులు టార్పాలిన్ కవర్లతో కప్పి భద్రపరచుకోవాలి. వీలైనంత వరకు వరి కోతలను వాయిదా వేసుకోవడం మంచిదని సూచించారు. ధాన్యం నిల్వ చేసే ప్రదేశాల్లోకి వర్షపు నీరు చేరకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు.

వాహనదారులు జాగ్రత్తగా ప్రయాణించాలి

భారీ వర్షాల సమయంలో రహదారులపై నీరు



నిలిచే అవకాశం ఉన్నందున వాహనదారులు నెమ్మదిగా, అప్రమత్తంగా వాహనాలు నడపాలి. అత్యవసరం కాని ప్రయాణాలను వాయిదా వేసుకోవాలి. విద్యార్థులు, పాఠశాల వాహనాల డ్రైవర్లు వాతావరణ పరిస్థితులను గమనిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలి.

విద్యుత్ ప్రమాదాలపై అప్రమత్తంగా ఉండాలి

విద్యుత్ స్తంభాలు, తీగలు, ట్రాన్స్‌ఫార్మర్లకు దూరంగా ఉండాలి. వర్షాల కారణంగా విద్యుత్ తీగలు తెగిపడితే వాటిని తాకకుండా వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలి. నీటితో నిండిన ప్రాంతాల్లో విద్యుత్ ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలి.

వాగులు, వంకలు దాటే ప్రయత్నం చేయవద్దు

భారీ వర్షాల సమయంలో వాగులు, వంకలు, కాలువల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున వాటిలోకి దిగరాదని, ప్రవాహాలను దాటేందుకు ప్రయత్నించరాదని ఎస్పీ సూచించా రు. అధికారులు జారీ చేసే హెచ్చరికలు, సూచనలను తప్పనిసరిగా పాటించాలని కోరారు.

అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేయండి

ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, వర్షాల నేపథ్య ంలో ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి ప్రమా దాలను నివారించేందుకు సహకరించాలని ఎస్పీ కె. నరసింహ సూచించారు. అత్యవసర పరిస్థితు లు ఎదురైతే వెంటనే డయల్ 112కు ఫోన్ చేసి పోలీసుల సహాయం పొందాలని తెలిపారు.

దూలపల్లిలో కూల్చివేతల డ్రామా!

-కిందిస్థాయి సిబ్బందిది కూల్చివేతల హడావుడి..
పైస్థాయిలో పైరవీల పర్వమా?
-ఎకరాకు పైగా విస్తీర్ణంలో రెండు భారీ షెడ్లు..
గోడలకే పరిమితమైన చర్యలు!

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 28:

అక్రమ నిర్మాణాలపై చర్యల పేరుతో అధికారులు హడావుడి చేస్తున్నారా? కిందిస్థాయి సిబ్బంది కూల్చివేతలు చేపడుతుంటే.. అక్రమ నిర్మాణదారులు మాత్రం పైస్థాయి అధికారుల వద్ద పైరవీల కోసం ప్రయత్నిస్తున్నారా? దూలపల్లి పరిధిలో భారీ షెడ్ల కూల్చివేతల తీరు ఇప్పుడు ఈ ప్రశ్నలకు తావిస్తోంది. ఎకరాకు పైగా విస్తీర్ణంలో నిర్మిస్తున్న రెండు వేర్వేరు భారీ షెడ్లపై టౌన్‌ప్లానింగ్ అధికారులు చర్యలు చేపట్టినా, అవి పూర్తిస్థాయిలో సాగకపోవడం చర్చనీయాంశంగా మారింది. కూల్చివేతల సమయంలో షెడ్ల యజమానులు అధికారులతో సుమారు గంట పాటు వాగ్వాదానికి దిగారు. పోలీసులు రంగంలోకి దిగడంతో పరిస్థితి సద్దుమణిగింది. ఆ తర్వాత అధికారులు షెడ్ల గోడలను మాత్రమే కూల్చివేసి





వెనుదిరిగారు. భారీ నిర్మాణాలపై చర్యలకు వచ్చిన అధికారులు పూర్తిస్థాయిలో కూల్చివేతలు చేపట్టకుండా వెనక్కి వెళ్లడం స్థానికంగా అనుమానాలను రేకెత్తిస్తోంది.

కిందిస్థాయిలో కూల్చివేతలు.. పైస్థాయిలో పైరవీలు?

అక్రమ నిర్మాణాలపై కిందిస్థాయి సిబ్బంది చర్యలు చేపడుతుంటే, వాటిని నిలిపివేయించేందుకు లేదా ఉపశమనం పొందేందుకు నిర్మాణదారులు పైస్థాయి అధికారుల వద్ద పైరవీల కోసం ప్రయత్నిస్తున్నారనే చర్చ స్థానికంగా వినిపిస్తోంది. అయితే, అటువంటి ప్రయత్నాలు జరిగాయా? కూల్చివేతలు మధ్యలోనే ఆగిపోవడానికి అసలు కారణాలేమిటి? అన్న విషయాలపై స్పష్టత రావాల్సి ఉంది. ఉన్నతాధికారుల నుంచి ఏవైనా ఆదేశాలు వచ్చాయా? లేక ఇతర కారణాలతో చర్యలు నిలిచిపోయాయా? అనేది సంబంధిత అధికారులు వెల్లడించాల్సి ఉంది. అక్రమ నిర్మాణాలపై చర్యలు చేపట్టడం అంటే గోడలు కూల్చి చేతులు దులుపుకోవడమేనా? నిబంధనలు ఉల్లంఘించిన నిర్మాణాలపై పూర్తిస్థాయిలో చర్యలు తీసుకుంటారా? లేక పలుకుబడి, పైరవీలకు అవకాశం కల్పిస్తారా? అన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కూల్చివేతల విషయంలో అధికారులు పారదర్శకంగా వ్యవహరించి, చర్యలు మధ్యలోనే నిలిచిపోవడానికి గల కారణాలను వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

టేకుమట్లలో శిలాఫలకాలకే పరిమితమైన అభివృద్ధి పనులు

-సిపిఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారపల్లి మల్లేష్..

జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి అక్టోబర్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని టేకుమట్ల మండలంలో అభివృద్ధి కార్యక్రమాలు శంకుస్థాపనలు, శిలాఫలకాలకే పరిమితమయ్యాయని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ జిల్లా కార్యదర్శి మారేపల్లి మల్లేష్, మండల కార్యదర్శి అశ్వద్ధామ విమర్శించారు. టేకుమట్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన శిలాఫలకాన్ని సందర్శించిన వారు మాట్లాడుతూ, అభివృద్ధి పేరుతో శిలాఫలకాలు ఏర్పాటు చేస్తూ ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. వివో ఆఫీస్ బిల్డింగ్ నిర్మాణంతో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన పనులు సైతం ఇప్పటివరకు ప్రారంభానికి నోచుకోలేదని వారు పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలు కల్పించాల్సిన పాలకులు, అధికారులు శంకుస్థాపనలు చేయడం,





శిలాఫలకాలు ఏర్పాటు చేయడానికే పరిమితమవుతున్నారని వారు విమర్శించారు. అభివృద్ధి పనుల పేరుతో ప్రచారం చేసుకోవడంపై చూపుతున్న శ్రద్ధను, పనులు ప్రారంభించి పూర్తి చేయడంలో చూపడం లేదని మండిపడ్డారు. ప్రజా ధనం, ప్రజా అవసరాలకు సంబంధించిన అభివృద్ధి కార్యక్రమాలను నిర్లక్ష్యం చేయడం సరైంది కాదని వారు అన్నారు. వివో ఆఫీస్ బిల్డింగ్‌తో పాటు అంగన్‌వాడీ కేంద్రాలకు సంబంధించిన పనులను వెంటనే ప్రారంభించి, నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. శిలాఫలకాలకే పరిమితం కాకుండా ప్రజల కు వాస్తవంగా ఉపయోగపడే అభివృద్ధి పనులను చేపట్టాలని సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ నాయకులు కోరారు.

పీఎం శ్రీ క్రీడోత్సవాల్లో పోత్కపల్లి విద్యార్థుల సత్తా

తెలంగాణ పత్రిక ఓదెల అక్టోబర్ 28

జిల్లా స్థాయిలో 8 మంది విద్యార్థులకు బంగారు పతకాలు.. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక వదల. పోత్కపల్లి: జిల్లా స్థాయి పీఎం శ్రీ పాఠశాలల క్రీడోత్సవాల్లో ఓదెల మండలం పోత్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు బంగారు పతకాలు సాధించి ప్రతిభ చాటారు. తమ క్రీడా నైపుణ్యంతో సత్తా చాటిన ఈ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పీఎం శ్రీ క్రీడా పోటీలకు ఎంపికయ్యారు. జిల్లా స్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి బంగారు పతకాలు సాధించడం పాఠశాలకు గర్వకారణంగా



నిలిచింది. విద్యార్థుల విజయంతో పాఠశాలలో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు విజేతలైన విద్యార్థులను ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ ఇదే ఉత్సాహంతో పాల్గొని మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులకు క్రీడల్లో శిక్షణనిస్తూ, వారి ప్రతిభను వెలికితీయడంలో కీలక పాత్ర పోషించిన పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు వేల్పుల హరికృష్ణను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ప్రత్యేకంగా అభినందించారు. ఉపాధ్యాయుల ప్రోత్సాహం, విద్యార్థుల కృషి, పట్టుదలతోనే ఈ విజయం సాధ్యమైందని పేర్కొన్నారు. జిల్లా స్థాయి పోటీల్లో బంగారు పతకాలు సాధించి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన ఎనిమిది మంది విద్యార్థులు భవిష్యత్తులోనూ ఉన్నత విజయాలు సాధించి పాఠశాలకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

సూర్యాపేట యువతిపై కత్తితో దాడి.. సెల్‌ఫోన్‌తో పరారీ!

-గడ్డిఅన్నారంలో పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న హేమలతపై దాడి.. యశోద ఆస్పత్రికి తరలింపు

సూర్యాపేట, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):

హైదరాబాద్‌లోని గడ్డిఅన్నారం ప్రాంతంలో సూర్యాపేటకు చెందిన యువతిపై కత్తితో దాడి చేసి, ఆమె సెల్‌ఫోన్‌ను తీసుకొని పరారైన ఘటన కలకలం రేపింది. మంగళవారం (అక్టోబర్ 27) సాయంత్రం మలక్‌పేట పోలీస్‌స్టేషన్ పరిధిలో ఈ ఘటన చోటుచేసుకున్నట్లు సమాచారం.

అద్దె గదిలోకి ప్రవేశించి దాడి

సూర్యాపేటకు చెందిన హేమలత మరో ఐదుగురు మహిళలతో కలిసి గడ్డిఅన్నారంలో అద్దె గదిలో ఉంటూ పోటీ పరీక్షలకు సిద్ధమవుతోంది. మంగళవారం సాయంత్రం ఆమె గదిలో ఉన్న సమయంలో గుర్తుతెలియని వ్యక్తి లోపలికి ప్రవేశించి, కూరగాయలు కోసే కత్తితో ఆమె కడుపులో పొడిచినట్లు



ప్రాథమిక సమాచారం. అనంతరం ఆమె సెల్‌ఫోన్‌ను తీసుకొని అక్కడి నుంచి పరారైనట్లు తెలుస్తోంది.

యశోద ఆస్పత్రికి తరలింపు

పక్క గదిలో ఉన్న స్నేహితులు ఘటనను గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న పోలీసులు గాయపడిన హేమలతను చికిత్స నిమిత్తం మలక్‌పేటలోని యశోద ఆస్పత్రికి తరలించారు. బాధితురాలి ఆరోగ్య పరిస్థితిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

నిందితుడి కోసం పోలీసుల గాలింపు

ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు సమాచారం. యువతిపై దాడికి పాల్పడిన వ్యక్తి ఎవరు? సెల్‌ఫోన్ చోరీ చేయడమే లక్ష్యమా? లేక దాడి వెనుక మరేదైనా కారణం ఉందా? అనే కోణాల్లో పోలీసులు విచారణ జరుపుతున్నారు. నిందితుడిని గుర్తించి పట్టుకునేందుకు చర్యలు చేపట్టారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

అద్దె గదుల్లో నివసించే యువతులు, మహిళలు అపరిచిత వ్యక్తుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. వ్యక్తుల వివరాలు తెలియకుండా తలుపులు తెరవకూడదు. గదులకు తగిన భద్రతా ఏర్పాట్లు చేసుకోవాలి. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా, ఏదైనా ప్రమాదం ఎదురైనా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి. అత్యవసర పరిస్థితుల్లో 112కు ఫోన్ చేసి సహాయం కోరాలి.

కరీంనగర్ బాయ్స్ 3 ని సందర్శించిన జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి. (ణవీజొ)



కరీంనగర్ అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక

కరీంనగర్ మండలంలోని మొగ్దుంపూర్ గ్రామ శివారులోని మైనారిటీ గురుకుల కళాశాల ను జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి జలాలుద్దీన్ అక్బర్ గారు ఆకస్మిక తనిఖీ చేశారు. కళాశాల ప్రాంగణం, వసతులు, ఆహార పదార్థాల నాణ్యతను, అన్ని రకాల రిజిస్టర్ లను పరిశీలించారు. విద్యార్థులను కలిసి వసతుల గురించి, ఆహారం నాణ్యత గురించి అడిగి తెలుసు కున్నారు. విద్యార్థులు చక్కగా చదువుకోవాలని, క్రమశిక్షణగా ఉండాలని చెప్పారు. తరువాత ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి ప్రభుత్వం మైనారిటీ పిల్లల కోసం ఏర్పాటు చేసిన గురుకులాలను రాష్ట్రంలోనే ఉన్నత స్థాయి కి తీసుకు రావాలని, విద్యార్థుల క్రమశిక్షణ పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, 100% హాజరు మరియు 100% ఉత్తీర్ణత సాధించాలని తెలియ జేశారు. ఎల్ నినో ప్రభావం ఉన్నందున నీటిని, విద్యుత్ ను పొదుపుగా వాడాలని తెలియ జేశారు. తరువాత కళాశాల ప్రిన్సిపాల్ పోరండ్ల చంద్రమోహన్ గారు వారికి గత విద్య సంవత్సరం ఫలితాలను, సాధించిన రాష్ట్ర స్థాయి ర్యాంకు లను, విద్యార్థులు సాధించిన క్యాంపస్ ప్లేస్మెంట్ గురించి వివరించగా ఆయన ఉపాధ్యాయులను, విద్యార్థులను అభినందించారు. అనంతరం ప్రిన్సిపాల్, స్టాఫ్ మరియు విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసారు. ఆహారం బాగున్నదని, నాణ్యత పాటిస్తున్నారని, పరిసరాలు శుభ్రంగా ఉన్నాయని, అన్నింటిని చక్కగా నిర్వహిస్తున్న ప్రిన్సిపాల్ చంద్రమోహన్ గారిని, స్టాఫ్ ను అభినందిస్తూ ఇకముందు కూడా ఇలాగే మైంటెన్ చేయాలని ఆకాంక్షిస్తూ, కళాశాల నిర్వహణ పట్ల పూర్తి సంతృప్తి ని వ్యక్తం చేసారు.

సంజీవని మెడికల్ స్టోర్‌ను ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే గండ్రవెంకటరమణారెడ్డి



జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి:(తెలంగాణ పత్రిక) అక్టోబర్, 28

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్ళపల్లి మండల కేంద్ర నికి చెందిన రావిశెట్టి రమేష్ నూతనంగా ఏర్పాటు చేసిన సంజీవని మెడికల్ స్టోర్‌ను భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా నూతనంగా మెడికల్ స్టోర్‌ను ఏర్పాటు చేసిన రావిశెట్టి రమేష్ ని అభినందించి, వ్యాపారాభివృద్ధి జరగాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పర్లపల్లి గ్రామ సర్పంచ్ జోరుక సదయ్య (మాజీ జెడ్పిటిసి) చిట్యాల వ్యవసాయ మార్కెట్ మాజీ చైర్మన్ కోడారి రమేష్ యాదవ్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని తనిఖీ చేసిన ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల

కోరుట్ల (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 28



కోరుట్ల ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే డా. సంజయ్ కల్వకుంట్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ విభాగాలను పరిశీలించి, వైద్య సదుపాయాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.100 పడకల ఆసుపత్రిని వెంటనే పూర్తిస్థాయిలో అందు బాటులోకి తీసుకువచ్చి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. అత్యాధునిక ఆపరేషన్ థియేటర్ ఉన్నప్పటికీ దాదాపు మూడేళ్లుగా నిరుపయోగంగా ఉండటం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు.రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే నిధులు మంజూరు చేసి, అవసరమైన వైద్య సదుపాయాలు, ఆపరేషన్లు, వైద్య పరీక్షలను అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. పేద, మధ్యతరగతి ప్రజలకు ప్రభుత్వ ఆసుఎ్రత్రిలోనే నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశారు.

మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

కల్వకుర్తి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక



రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి జన్మదినం సందర్భంగా కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి తెలంగాణ రాష్ట్ర సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో సత్కరించి హార్దిక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.నిత్యం ప్రజాసేవలో నిమగ్నమవుతూ రాష్ట్రాభివృద్ధికి పాటుపడుతున్న మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు ప్రసాదించాలని ఆకాంక్షించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

నీట్ లీకేజీని పట్టించుకోని పాలకులు, అధికారులు!

పాలకుర్తి అక్టోబర్ 28(తెలంగాణ పత్రిక):



రాబోయే ఎనిమిది నెలలు ఎల్ నీనో ప్రభావంతో రాష్ట్రంలో తీవ్ర నీటి ఎద్దడి పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తు ందని, నీటిని పొదుపుగా వాడుకుం టూ, జాగ్రత్తలు వహించా లని, ప్రభుత్వం ప్రతిరోజు ఆయా శాఖల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ, పాలకుర్తి మండలంలోని శాతపురం గ్రామంలో మాత్రం, ప్రభుత్వం సూచనలు పట్టించుకోవడం లేదు. మా రూటే సపరేటు అన్నట్లుగా ఆ గ్రామ సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి వ్యవహరిస్తున్నారని, ఏ మాత్రం చీమకుట్టినట్లు లేదని, ప్రజలు తెలిపారు. 15 రోజులుగా బస్టాండ్ సమీపంలో మంచినీళ్ల పైపు లికేజీ అయి ప్రధాన రహదారి బస్టాండ్ నుండి స్కూలు వరకు, ఉదయం 3 పేస్ కరెంటు వచ్చినప్పటి నుండి సాయంత్రం వరకు వరదల పారుతూ నీళ్లు వృధాగా పోతున్నప్పటికీ, పట్టించుకోవడం లేదని, గ్రామస్తులు తెలిపా రు... ఇప్పటికైనా మండల అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని, పైపు లీకేజీ మరమ్మతులు చేయించి నీళ్లు వృధాగా పోకుండా అరికట్టాలని గ్రామస్తులు కోరారు.

లిపెద్ద కోమటిపల్లి గ్రామం లొ 20 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు, 12 ఇండ్లు పూర్తి

-ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కృషితో ప్రతి గ్రామానికి ఇండ్లు..

-మెరుగు సురేష్ గౌడ్..

జయ శంకర్ భూపాలపల్లి జిల్లా ప్రతినిధి(తెలంగాణ పత్రిక) అక్టోబర్, 28



బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉన్నా పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూం ఇల్లు కూడా ఇవ్వలేదని, కేవలం హామీలతోనే కాలం వెళ్లదీసిందని కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు మెరుగు సురేష్ గౌడ్ తీవ్రంగా మండిపడ్డారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా మొగుళ్లపల్లి మండలంలోని పెద్ద కోమటిపల్లి గ్రామంలో బుధవారంఆయన మీడియాతో మాట్లాడారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద పెద్ద కోమటిపల్లి గ్రామానికి 20 ఇండ్లు మంజూరు అయ్యాయని, అందులో ఇప్పటికే 12 ఇండ్లు నిర్మాణం పూర్తి చేసుకున్నాయని తెలిపారు. మిగిలిన ఇండ్లు కూడా శరవేగంగా నిర్మాణం జరుగుతున్నాయన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం పదేళ్ల పాలనలో డబుల్ బెడ్ రూం ఇండ్ల పేరుతో పేదలను మభ్యపెట్టిందే తప్ప ఒక్క గ్రామంలో కూడా పూర్తి స్థాయిలో ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని విమర్శించారు. పేదవాడి సొంతింటి కలను బీఆర్ఎస్ ప్రభుత్వం కల్లల పాలజేసిందని ఆరోపించారు. కానీ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాట ప్రకారం ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తూ పేదల ఆత్మగౌరవాన్ని నిలబెడుతోందని కొనియాడారు. మొగుళ్లపల్లి మండలంలోని ప్రతి గ్రామానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయడానికి కృషి చేస్తున్న భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనా రాయణ రావు కి, నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో అర్హులైన ప్రతి ఒక్కరికీ ఇందిరమ్మ ఇండ్లు వస్తాయని, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాత ప్రభుత్వమని స్పష్టం చేశారు.

నేడు అంతర్జాతీయ సంరక్షణ , సహాయకదినోత్సవం

-లెక్చరర్ ఉమాశేషారావు

కామారెడ్డి ,అక్టోబర్ 28,(తెలం గాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



అమూల్యమైన మానవసంబం ధాలకు, సమాజానికి వెన్నెము కగా నిలిచే సంరక్షణ సేవలకు గౌరవ సూచకంగా ప్రతి సంవ త్సరం అక్టోబర్ 29న అంతర్జా తీయ సంరక్షణ మరియు సహా యకదినోత్సవంజరుపుకుంటారు. సమాజ నిర్మాణంలో సం రక్షణసే వలేకీలకంకుటుంబంలో పిల్లలను సాకడం నుంచి వృద్ధులు, అనారోగ్యంతో బాధ పడేవారికి అండగా నిలవడం వరకు ప్రతిరోజూ నిస్వార్థంగా సేవలందిస్తున్న సంరక్షణ ప్రాముఖ్యతను ప్రపంచానికి చాటిచెప్పేందుకు ఐక్యరాజ్య సమితి ఈ ప్రత్యేక దినోత్స వా నికి రూపకల్పన చేసింది. సమాజంలో సంరక్షణ మరి యు సహాయక పనులన్నీ ఎక్కువగా మహిళలు, అన ధికారిక కార్మికులపైనే భారంగా మారుతున్నాయి. వీరికి తగిన గుర్తింపు, వేతనా లు, రక్షణ కల్పించాలనే ఉద్దేశంతో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ 2023 సంవత్సరంలో ఈ దినోత్సవాన్నిఅధికారికంగా ప్రకటించింది. అప్పటి నుండి ప్రతి సంవత్సరం అక్టోబర్29న ఈవేడుకలను నిర్వహిస్తున్నారు.సమాజంలో వేతనంతో కూడుకున్న మరియు వేతనం లేని సంరక్షణ పనుల మధ్య ఉన్న వ్యత్యాసాన్నితగ్గించడం. సంరక్షణ రంగంలో పనిచే స్తు న్న కార్మికుల హక్కులను కాపాడటం, వారికి మెరుగైన పనివాతావరణా న్నికల్పించడం. అందరికీ లింగ సమాన త్వం మరియు సుస్థిరమైన సంరక్షణవ్యవస్థ అందుబాటులో ఉండేలా ప్రభుత్వాలు, సం స్థలు చర్యలు తీసుకునేలా ప్రేరేపించడం, మనుషుల్లో మానవత్వాన్ని ప్రేరేపించి ఒక్కరికి ఒక్కరు అందరికి అందరం గా మాల్చుకోవడమే దీని ప్రధాన ఉద్దేశ్యం.

వేములవాడ శ్రీ భీమేశ్వర స్వామి ఆలయ హుండీ ఆదాయం రూ. 1.38 కోట్లు







వేములవాడ, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థాన అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలోని హుండీల లెక్కింపు ప్రక్రియ పూర్తయింది. గత 40 రోజులకు గాను భక్తులు సమర్పించిన కానుకల ద్వారా రూ. 1,38,24,600 నగదు ఆదాయం లభించినట్లు ఆలయ అధికారులు తెలిపారు. నగదుతో పాటు కానుకల రూపంలో: మిశ్రమ బంగారం: 66 గ్రాముల 200 మిల్లీగ్రా ములు మిశ్రమ వెండి: 5 కిలోల 550 గ్రాములు లభించినట్లు వెల్లడించారు. ఈ హుండీల లెక్కింపు ప్రక్రియను ఆలయ ఈవో శ్రీమతి రమాదేవి గారు, కరీంనగర్ దేవాదాయ శాఖ ఏసీ కార్యాలయ పరిశీలకులు రాజమౌళి , ఆలయ డీఈవో నవీన్ కుమార్ దగ్గరుండి పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారులు, పర్యవేక్ష కులు, ఆలయ సిబ్బంది, ఔట్‌సోర్సింగ్ సిబ్బంది, పోలీసుల. శ్రీ శివరామకృష్ణ భజన మండలి సేవాస మితి సభ్యులు పాల్గొన్నారు.ఈ సమాచారాన్ని జారీ చేసిన వారు ఆలయ పిఆర్ఓ పెరిక శ్రీనివాస్

తెలంగాణ ప్రజల గొంతుకగా 'హలో తెలంగాణ'!





-హరీశ్ రావు చేతుల మీదుగా సోషల్ మీడియా యాప్ ప్రారంభం

-స్థానిక వార్తల నుంచి ఉపాధి అవకాశాల వరకు

-తెలంగాణ ప్రజలను, ప్రాంతాలను, ఆలోచనలను అనుసంధానించడమే లక్ష్యం

నంగునూరు, అక్టోబరు 28(తెలంగాణ పత్రిక):

తెలంగాణ ప్రజలకు స్థానిక సమాచారం అందించడంతో పాటు, ప్రజల మధ్య సమాచార మార్పిడిని మరింత సులభతరం చేసే లక్ష్యంతో రూపొందించిన 'హలో తెలంగాణ' సోషల్ మీడియా యాప్‌ను మాజీ మంత్రి, సిద్ధిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు బుధవారం సిద్ధిపేటలో ప్రారంభించారు. తెలంగాణ ప్రజలను, ప్రాంతాలను, ఆలోచనలను ఒకే వేదికపైకి తీసుకు రావాలనే ఉద్దేశంతో హైదరాబాద్‌కు చెందిన పెండ్లి ఉదయ్ కిరణ్ రెడ్డి, పీసరి మహేందర్ రెడ్డి ఈ యాప్‌ను రూపొందించారు. స్థానిక వార్తలు, ప్రజా సమస్యలు, వ్యాపార సమాచారం, ఉద్యోగ అవకాశాలు వంటి అనేక అంశాలకు వేదికగా నిలవనున్న ఈ యాప్ ప్రారంభంతో తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేకమైన డిజిటల్ వేదిక అందుబాటులోకి వచ్చింది.

తెలంగాణకు ప్రత్యేకమైన డిజిటల్ వేదిక

సామాజిక మాధ్యమాల వినియోగం రోజురోజుకూ పెరుగుతున్న నేపథ్యంలో, తెలంగాణ ప్రాంత ప్రజలకు ఉపయోగపడే సమాచారాన్ని ఒకే వేదికపై అందించాలనే ఆలోచనతో 'హలో తెలంగాణ' యాప్‌ను రూపొందించారు. మన ప్రాంతంలో జరిగే సంఘటనలు, స్థానికంగా చోటుచేసుకునే ముఖ్యమైన పరిణామాలు, ప్రజలకు అవసరమైన సమాచారం ఇందులో పంచుకునే అవకాశం ఉంటుంది. తెలంగాణ సంస్కృతి, ప్రాంతీయ ఆలోచనలు, స్థానిక అవసరాలకు ప్రాధాన్యం ఇస్తూ ప్రజలను అనుసంధానించడమే ఈ వేదిక ప్రధాన ఉద్దేశం. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేయడానికి, సమాచారాన్ని పంచుకోవడానికి ఈ యాప్ ఉపయోగపడనుంది.

స్థానిక వార్తలకు ప్రాధాన్యం

ప్రధానంగా స్థానిక వార్తలు, ప్రజా సమస్యలు, ప్రాంతీయ పరిణామాలకు ఈ యాప్ ద్వారా ప్రాధాన్యం లభించనుంది. తమ ప్రాంతంలో జరిగే కార్యక్రమాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, ప్రజలకు సంబంధించిన అంశాలను పంచుకోవచ్చు. స్థానికంగా జరిగే ముఖ్యమైన పరిణామాలను ఇతర ప్రాంతాల ప్రజలకు కూడా చేరవేయవచ్చు.

గ్రామాలు, పట్టణాల్లోని సమస్యలను వెలుగులోకి తీసుకు రావడానికి, ప్రజల అభిప్రాయాలను విస్తృతంగా పంచు కోవడానికి ఇది ఒక వేదికగా ఉపయోగపడే అవకాశం ఉంది. ఫొటోలు, పోస్టులు, అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు ఇతరులతో చర్చించే సదుపాయాలు కూడా ఈ యాప్‌లో అందుబాటులో ఉండనున్నాయి.

ప్రజల సమస్యలకు డిజిటల్ వేదిక

ప్రజలకు సంబంధించిన సమస్యలు, స్థానిక అవసరాలు, సామాజిక అంశాలను వెలుగులోకి తీసుకు రావడంలో సోషల్ మీడియా కీలక పాత్ర పోషిస్తోంది. ఈ నేపథ్యంలో 'హలో తెలంగాణ' ద్వారా ప్రజలు తమ ప్రాంత సమస్యలను ఇతరుల దృష్టికి తీసుకెళ్లవచ్చు. ప్రజల గొంతుకగా నిలుస్తూ, స్థానిక అంశాలపై చర్చలకు అవకాశం కల్పించడంలో ఈ వేదిక ఉపయోగపడనుంది. అయితే ప్రజలు పంచుకునే సమాచారం వాస్తవమైనదిగా, బాధ్యతాయుతంగా ఉండటం కూడా కీలకం. విశ్వసనీయమైన సమాచార మార్పిడితో ఈ వేదిక మరింత ప్రయోజన కరంగా మారే అవకాశం ఉంది.

స్థానిక వ్యాపారాలకు ప్రోత్సాహం

చిన్న, మధ్యతరహా వ్యాపారాలకు తమ ఉత్పత్తులు, సేవలు, ప్రత్యేక ఆఫర్లను ప్రజలకు పరిచయం చేసుకునేందుకు ఈ యాప్ ఉపయోగపడనుంది. స్థానిక వ్యాపారులు తమ వ్యాపార వివరాలను పంచుకోవడం ద్వారా వినియోగదారులకు చేరువయ్యే అవకాశం ఉంటుంది. తద్వారా స్థానిక వ్యాపారాల ప్రచారానికి, ప్రాంతీయ ఆర్థిక కార్యకలాపాలకు తోడ్పాటు లభించవచ్చు.


ఉద్యోగ సమాచారం.. స్థానిక సేవలు


ఉపాధి అవకాశాల కోసం ఎదురు చూస్తున్న యువతకు ఉద్యోగ సమాచారాన్ని తెలుసుకునే అవకాశం కల్పించడం కూడా ఈ యాప్‌లోని ముఖ్యమైన అంశాల్లో ఒకటి. ఉద్యోగాలకు సంబంధించిన వివరాలతో పాటు అద్దె ఇళ్లు, ఇతర స్థానిక సేవల సమాచారాన్ని తెలుసుకోవడానికి కూడా ఇది ఉపయోగపడనుంది. ప్రజలకు అవసరమైన సమాచారాన్ని సులభంగా అందుబాటులోకి తీసుకు వచ్చి రోజువారీ అవసరాలకు డిజిటల్ వేదికగా నిలవాలన్నది యాప్ రూపకర్తల ఆలోచనగా ఉంది. తెలంగాణ ప్రజలను అనుసంధానించే లక్ష్యం ప్రాంతీయ సమాచారం, ప్రజల అభిప్రాయాలు, స్థానిక వ్యాపారాలు, ఉపాధి అవకాశాలను ఒకే వేదికపైకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రారంభమైన 'హలో తెలంగాణ' యాప్‌పై ఆసక్తి నెలకొంది. ప్రజలకు ఉపయోగపడే విశ్వసనీయ సమాచారాన్ని అందించడం, స్థానిక సమస్యలకు గుర్తింపు తీసుకురావడం, తెలంగాణ ప్రాంతాల మధ్య సమాచార అనుసంధానాన్ని పెంపొందించడం వంటి అంశాల్లో ఈ యాప్ ఎంతవరకు ప్రభావం చూపుతుందనేది రానున్న రోజుల్లో తేలనుంది. తెలంగాణ ప్రజల సమాచారం.. తెలంగాణ ప్రజల వేదిక.. తెలంగాణ ఆలోచనలకు డిజిటల్ అనుసంధానం --- ఇదే 'హలో తెలంగాణ' యాప్ లక్ష్యం. యాప్ ప్రారంభ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ రాజనర్సు, సుడా మాజీ చైర్మన్ రవీందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మచ్చ వేణుగోపాల్ రెడ్డి, గుండు భూపేశ్, పాల సాయిరాం, కొండం సంపత్ రెడ్డి, పోచబోయిన శ్రీహరి యాదవ్, ఎడ్ల సోమిరెడ్డి, కుంభం ఎల్లారెడ్డి, రమేశ్ గౌడ్, బెదురు తిరుపతి, కనకరాజు తదితరులు పాల్గొన్నారు. అవని దిన పత్రిక సంపాదకుడు కూతురు రాజిరెడ్డి, జర్నలిస్టులు ఆకుల శ్రీనివాస్ రెడ్డి, రమణారావు, రంగ దాంపల్లి శ్రీనివాస్ గౌడ్ తదితరులు హాజరయ్యారు.

శంషాబాద్ లో నే ఓ నా సిద్ధయ్యా రిలీజ్

-కార్యక్రమం లో పాల్గొననున్న రియల్ హీరో సోను సూద్.

రాజేంద్రనగర్ ప్రతినిధి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక.





కందకట్ల క్రియేషన్స్ బ్యానర్ పై రూపొందుతున్న ఓ నా సిద్దయ్య ఫ్రీ రిలీజ్ జరిగిన విషయం తెలిసిందే ఇప్పుడు పూర్తి పాటను రిలీజ్ చేయడానికి శంషా బాద్ పట్టణంలోని ప్రభుత్వ పాఠశాల గ్రౌండ్ ని ఎంపిక చేసుకున్నట్లు బుధవారం నాడు మీడియా సమావేశంలో కందకట్ల సిద్దిరెడ్డి తెలిపారు . కంద కట్ల సిద్దు రెడ్డి హీరోగా ఈ పాటలో నటించబోతున్న విషయం తెలిసిందే ఈ కథలో సిద్ది రెడ్డి తోపాటు కథానాయకగా కాత్యాయని నటించారు. దర్శకుడు రామ్ ఆదాన్ చిత్రీకరణలో ఈ పాట కానసాగింది. సందర్భంగా సిద్దు రెడ్డి మాట్లాడుతూ పాట చిన్నదై నప్పటికీ ఈవెంట్ చాలా పెద్దదిగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు . భార్యాభర్తల మధ్య సాగే అనుబంధాన్ని కళ్లకు కట్టినట్లు చిత్రీకరించినట్లు తెలిపారు. ఒక్క పాటలోనే సినిమా చూసిన తృప్తి లభిస్తుందని అన్నారు ప్రతి ఒక్కరు ఈ పాటను కుటుంబ సమేతంగా వీక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమం శుక్రవారం నాడు సాయంత్రం శంషాబాద్ లోని ప్రభుత్వ పాఠశాల ఆవరణలో ఓ నా సిద్దయ్య పాట రిలీజ్ చేయ నున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రియల్ హీరో సోను సూద్, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ స్థానిక నాయకులు సినిమా నటులు జబర్దస్త్ బృందం పాల్గొననున్నట్లు తెలిపారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

మహిళల ఆర్థిక స్వావలంబన, గ్రామీణాభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట

-రాష్ట్ర శిశు సంక్షేమ శాఖ మంత్రి సీతక్క

కామారెడ్డి, అక్టోబర్ 28 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా బాన్సువాడ నియోజకవర్గం లో పాలుఅభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారం భోత్సవాలు చేసిన రాష్ట్ర మంత్రి సీతక్క మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు, ఉపాధి అవకాశాలతో ఆర్థిక భరోసా రాష్ట్ర మంత్రి అనసూయ సీతక్క బాన్సువాడ నియోజకవర్గంలో రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి అనసూయ సీతక్క మంగళవారం పర్యటించి పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ నియోజకవర్గానికి చేరుకున్న మంత్రి సీతక్కకు ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ స్వాగతం పలికారు. పర్యటనలో భాగంగా కొయ్యగుట్ట తాండ లో నూ తన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి, మహిళా సంఘ భవనానికి, శంకుస్థాపన, చేశారు, అనంతరం బాన్సువాడ పట్టణంలోని మూడో వార్డులో మహిళా సమాఖ్య భవనాన్ని ప్రారంభించారు. తదుపరి బోర్లం గ్రామంలో నూతన విద్యుత్ 33/11 ఉపకేంద్రాన్ని ప్రారంభించి, స్థానికంగా విద్యుత్ సరఫరా వ్యవస్థను మరింత మెరుగుపరిచేందుకు చేపట్టిన చర్యలను వివరించారు. అనంతరం జరిగిన సభలో మంత్రి సీత క్క మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృ ద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

మహిళల ఆర్థిక స్వావలంబనే ప్రభుత్వ లక్ష్యం

మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించి స్వయం సమృద్ధి సాధించేలా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని మంత్రి సీతక్క తెలిపారు. మహిళలు సంతోషంగా ఉంటే కుటుంబాలు సంతోషంగా ఉంటాయని, కుటుంబాలు బాగుంటే వ్యవసాయం సహా అన్ని రంగాల్లో అభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. మహిళా సంఘాల సభ్యులకు వడ్డీలేని రుణాలు అందిస్తూ వారి ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. బ్యాంకుల ద్వారా రుణాలు అందించడంతోపాటు మహిళలకు స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు పలు కార్యక్ర మాలు అమలు చేస్తున్నట్లు వివరించారు. మహిళా సంఘాల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరిచేందుకు బస్సుల నిర్వహణ ద్వారా ఆదాయం సమకూర్చే కార్యక్రమాలను చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా వచ్చే అద్దె ఆదాయాన్ని మండల సమాఖ్య ఖాతాలో జమ చేసే విధంగా చర్యలు తీసుక ంటున్నట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఇందిరమ్మ మ హిళా క్యాంటీన్ల ఏర్పాటుతో మహిళలకు ఉపాధి కల్పి ంచడంతోపాటు ప్రజలకు అందుబాటు ధరల్లో భోజన ం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని వివరించారు.

మహిళలకు ఆర్థిక భద్రత, పేదలకు ఇళ్ల నిర్మాణం

మహిళా సంఘాల సభ్యులకు ఆర్థిక భద్రత కల్పిం చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటోందని మంత్రి తెలిపారు. మహిళా సంఘాల సభ్యులు రుణాలు తీసుకున్న సందర్భాల్లో అనుకోని పరిస్థితులు ఎదు రైతే, నిబంధనలకు అనుగుణంగా రుణ భారం తగ్గించడంతోపాటు బీమా సదుపాయాలు కల్పించే అంశాల ద్వారా కుటుంబాలకు భరోసా కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో పేద కుటుంబాలకు సొంత ఇళ్లు కల్పించి, గుడిసెలు లేని పరిస్థితిని తీసుకురా వడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. అర్హులైన పేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయడంతో పాటు గ్రామాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు.

గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధి

నవంబర్, డిసెంబర్ నెలల్లో గ్రామాల్లో వివిధ అభివృ ద్ధి పనులు చేపట్టనున్నట్లు మంత్రి సీతక్క వెల్లడిం చారు. గ్రామీణ ప్రాంతాల్లో మట్టి రహదారుల అభి వృద్ధి, సోలార్ ప్లాంట్ లో మహిళా సంఘాలకు పెట్రో ల్ పంపులు, సోలార్ విద్యుత్, ఆర్టీసీ బస్సులను, మురుగునీటి కాలువల నిర్మాణం, మహిళా సంఘాల కు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రత్యేక దృష్టి సారి స్తున్నట్లు తెలిపారు. చెరువుల్లో గడ్డి పెంపకం వంటి కార్యక్రమాల ద్వారా కూడా మహిళా సంఘా లకు ఆదాయ మార్గాలు కల్పించే అవకాశాలను పరిశీలిస్తు న్నట్లు వివరించారు. గ్రామాల అభివృద్ధి, మహిళల ఆర్థిక స్వావలంబన, పేద కుటుంబాల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన ప్రాధాన్యాలని మంత్రి సీతక్క స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీ సురేష్ శెట్కార్, జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, స్థానిక ప్రజాప్రతిని ధులు, సర్పంచులు, మార్కెట్ కమిటీ చైర్మన్లు, ఆర్డీఓ రవీందర్ రెడ్డి, విద్యుత్ శాఖ అధికా రులు మోహన్ రావు, సల్య నాయక్, ఇతర అధిక¬ారులు, ప్రజాప్ర తినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐఎఫ్‌డబ్ల్యూజే కీలక పాత్ర

- జర్నలిస్టులకు రక్షణ చట్టం.. సీనియర్ పాత్రికేయులకు జాతీయ పెన్షన్ పథకం అమలు చేయాలి

-టిడబ్ల్యూజేఎఫ్‌లో చేరండి.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి పోరాడుదాం

- జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముశం హరి ప్రసాద్

- జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో బ్రెడ్లు, పండ్ల పంపిణీ ఘనంగా ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

- జర్నలిస్టులకు అండగా ఉంటా: కొప్పుల వేణారెడ్డి



సూర్యాపేట జిల్లా,తెలంగాణ పత్రిక,అక్టోబర్28:

జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, ఉద్యోగ భద్రత, వృత్తిపరమైన స్వేచ్ఛ కోసం ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ (ఐఎఫ్‌డబ్ల్యూజే) నిరంతరం పోరాడుతోందని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య, కార్యదర్శి ముశం హరి ప్రసాద్ అన్నారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పాత బ్లూసి కేఫ్ సెంటర్‌లో ఐఎఫ్‌డబ్ల్యూజే ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ హాస్పిటల్లో రోగులకు పండ్లు మరియు బ్రెడ్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం జిల్లాలోని ప్రింట్, ఎలక్ట్రానిక్, కేబుల్ టీవీ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో టిడబ్ల్యూజేఎఫ్‌లో చేరాలని పిలుపునిచ్చారు. జర్నలిస్టుల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సంఘానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని కోరారు. గతంలో అనేక సంవత్సరా లుగా వివిధ సంఘాలకు నాయకత్వం వహించిన వారిని చూశారని, అయినప్పటికీ జర్నలిస్టుల సమస్యలు పూర్తిస్థాయిలో పరిష్కారమయ్యాయా లేదా అన్నది ప్రతి ఒక్కరూ ఆలోచించాలని అన్నారు. యువ నాయకత్వంతో జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడు తున్న టిడబ్ల్యూజేఎఫ్‌ను జిల్లా వ్యాప్తంగా బలోపేతం చేయాలని సూచించారు. జర్నలిస్టు లకు ఇళ్ల స్థలాలు, వారి పిల్లలకు ఉచిత విద్య, వైద్య సదుపాయాలు కల్పించేందుకు సంఘటిత ంగా పోరాడాల్సిన అవసరం ఉందన్నారు. జాతీయ స్థాయిలో ఐఎఫ్‌డబ్ల్యూజే సహకారంతో జర్నలిస్టుల హక్కుల సాధనకు కృషి చేస్తున్నామని తెలిపారు. మీడియా రంగం కులమతాలకు అతీతంగా ఉండాలని, ప్రజా సమస్యలను వెలుగులోకి తీసుకువస్తూ జర్నలిస్టులు ప్రజాస్వామ్య పరిరక్షణలో తమ బాధ్యతను నిర్వర్తించాలని పేర్కొన్నారు. టిడబ్ల్యూజేఎఫ్ ఏ రాజకీయ పార్టీకి, ఏ పత్రికకు అనుబంధంగా లేదని, జర్నలిస్టుల సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యంగా పనిచేస్తోందని స్పష్టం చేశారు. రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య నాయకత్వంలో గల్లీ నుంచి ఢిల్లీ వరకు జర్నలిస్టుల సమస్యలపై అనేక ఉద్యమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జర్నలిస్టుల పక్షాన నిలబడి వారి హక్కుల కోసం పోరాడే సంఘంలో చేరాలని విజ్ఞులైన పాత్రికేయులకు పిలుపునిచ్చారు.దేశవ్యాప్తంగా జర్నలిస్టుల హక్కుల సాధనలో ఐఎఫ్‌డబ్ల్యూజే కీలక పాత్ర పోషిస్తోందని వారు పేర్కొన్నారు. 1950 అక్టోబర్ 28న న్యూఢిల్లీలో ఏర్పాటైన ఈ సంస్థ దేశవ్యాప్తంగా జర్నలిస్టులను ఐక్యం చేస్తూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తోందన్నారు. వేతనాల పెంపు, మెరుగైన సేవా నిబంధనలు, పని గంటల క్రమబద్ధీకరణ, ఉద్యోగ భద్రత వంటి అంశాల్లో జర్నలిస్టుల హక్కుల సాధనకు సంస్థ అనేక పోరాటాలు చేసిందని గుర్తుచేశారు. వర్కింగ్ జర్నలిస్టుల చట్టం, వేతన సవరణలు, పత్రికా రంగానికి సంబంధించిన వివిధ కమిటీల్లో జర్నలిస్టులకు ప్రాతినిధ్యం కల్పించే విషయంలో పాత్రికేయ సంఘాల పోరాటాలు కీలకంగా నిలిచాయని వివరించారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులపై దాడులు, హత్యలు, బెదిరింపులు, అక్రమ కేసుల ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయని జిల్లా అధ్యక్షుడు పాల్వాయి జానయ్య అన్నారు. ప్రజా సమస్యలను వెలుగులోకి తెచ్చే క్రమంలో విధులు నిర్వహిస్తున్న జర్నలిస్టులకు రక్షణ కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం ప్రత్యేక చట్టాన్ని తీసుకురా వాలని డిమాండ్ చేశారు. ఐఎఫ్‌డబ్ల్యూజే చాలాకాలంగా చేస్తున్న ఈ డిమాండ్‌ను కేంద్ర ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుని జర్నలిస్టులకు చట్టపరమైన భద్రత కల్పించాలని కోరారు.దేశవ్యాప్తంగా వివిధ పత్రికలు, వార్తా సంస్థలు, ఎలక్ట్రానిక్ మీడియాల్లో పనిచేస్తున్న జర్నలిస్టుల వివరాలను ధ్రువీకరించి జాతీయ స్థాయిలో రిజిస్టర్ రూపొందించాలని సూచించారు. దీనివల్ల అర్హులైన జర్నలిస్టులను గుర్తించడంతోపాటు సంక్షేమ పథకాల అమలు, ప్రభుత్వ సహాయ కార్యక్రమాల రూపకల్పన సులభతరమవుతుందని పేర్కొన్నారు.అరవై ఏళ్లు దాటిన సీనియర్ జర్నలిస్టులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు దేశవ్యాప్తంగా అమలయ్యే జాతీయ పెన్షన్ పథకాన్ని ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు గతంలో అందుబాటులో ఉన్న రైల్వే ప్రయాణ రాయితీ పాస్‌లను పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. జర్నలిస్టుల కుటుం బాల సంక్షేమం, వైద్య సదుపాయాలు, సామాజిక భద్రతకు ప్రాధాన్యం ఇవ్వాలని అన్నారు. జర్నలిస్టులకు అండగా ఉంటా అని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి ఫోన్‌లో మాట్లాడుతూ అనారోగ్య కారణాల వల్ల కార్యక్రమానికి హాజరై జర్నలిస్టులను కలవలేక పోయానని తెలిపారు. త్వరలో వారందరినీ కలుస్తానని, జర్నలిస్టులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని అన్నారు. వారి సమస్యలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఐఎఫ్‌డబ్ల్యూజే 76వ ఆవిర్భావ దినోత్సవ శు భాకాంక్షలు తెలియజే శారు.పలువురు జర్నలిస్టులకు సన్మానం చేశారు. ఈ సందర్భంగా సీనియర్ జర్నలిస్టు, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఒగ్గు సోమన్న, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి నందిపాటి సైదులు, జిల్లా ఉపాధ్యక్షులు గూడపూరి ప్రభాకర్, వంగాల వెంకన్న, షేక్ ఆసిఫ్, చివ్వేంల మండల అధ్యక్షు డు కొంగల సతీష్, మోతే మండల అధ్యక్షుడు కలగాని గణేష్, పెన్‌పహాడ్ మండల అధ్యక్షుడు జయరామకృష్ణ, జర్నలిస్టులు సందీప్, ఎల్. నాగేశ్వరరావు, ఆర్టిస్ట్ అసోసియేషన్ అధ్యక్షుడు గుడిగుండ్ల గోవర్ధన్ తదితరులను ఘనంగా సన్మానించారు.

దివ్యాంగుల న్యాయమైన సమస్యలన్నింటినీ వెంటనే పరిష్కరించాలి

-బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్

మిర్యాలగూడ ప్రతినిధి//అక్టోబర్ 28:(తెలంగాణ పత్రిక):-



దివ్యాంగులకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలన్నింటిని అమలు చేయాలని కోరుతూ ఈరోజు సోషల్ జస్టిస్ పార్టీ అధ్యక్షుడు కె.వి గౌడ్ ఆధ్వ ర్యంలో హైదరాబాదు లోని దివ్యా ంగుల సహకార సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ కార్యాలయం వద్ద జరిగిన ధర్నాలో బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ పాల్గొని సంఘీభావం ప్రకటించారు ఈ సం దర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని వారి సంక్షేమం, ఆర్థిక భద్రత, ఉపాధి అవకాశాలు, గౌరవప్రదమైన జీవనం కోసం ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయకుండా దివ్యాంగులను నిర్లక్ష్యం చేయడం సమంజసం కాదన్నారు. దివ్యాంగులకు అందాల్సిన సంక్షేమ పథకాలు,ఆర్థిక సహాయం, ఉపాధి అవకాశాలను సకాలంలో అందించాలని వారి సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

మాదక ద్రవ్య రహిత భారతదేశాన్ని తయారు చేద్దాం

-రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ర్యాలీ,వ్యాసరచన కార్యక్రమం



కామారెడ్డి, అక్టోబర్ 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తెలంగాణ రాష్ట్ర గవర్నర్ సూచనల మేరకు ఈ రోజు నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా కామారెడ్డి జిల్లా కేంద్రంలోని నిజాంసాగర్ చౌరస్తా నుండి ర్యాలీ కార్యక్రమం నిర్వహించి, విద్యార్థులతో ప్రతిజ్ఞ ను చేయించడం జరిగింది. కర్షక్ బి.ఎడ్ కళాశాలలో మాదక ద్రవ్య రహిత భారతదేశం అనే అంశంపై వ్యాసరచన పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా రెడ్ క్రాస్ జిల్లా చైర్మన్. సంజీవరెడ్డి, స్టేట్ ఎం సిమెంబర్ .జైపాల్ రెడ్డి లతో పాటు అతిథులుగా జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ ముకుందరెడ్డి, సీఐ నరహరి లు మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని ఎక్కడైనా మాదక ద్రవ్యాలకు సంబంధించిన సమాచారం ఉన్నట్లయితే పోలీసు శాఖకు మరియు ఎక్సైజ్ శాఖకు 1908 టోల్ ఫ్రీ నెంబర్ కు తెలియజేయాలని సూచించారు.కుటుంబ సభ్యులకు కూడా వీటికి దూరంగా ఉండే విధంగా ప్రయత్నించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పైన ఉందని, ప్రభుత్వమే కాకుండా ప్రతి ఒక్కరూ వీటి పైన అవగాహన పెంపొందించుకొని దేశాన్ని మాదక ద్రవ్య రహిత భారత్ గా తయారు చేయాలని సూచించారు. తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ ప్రతాప్ శుక్లా నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ బాలు,రమేష్ రెడ్డి, నాగరాజు గౌడ్,గోవర్ధన్, కృష్ణ, కిరణ్, దత్తాత్రి, విజయ్,నవీన్, లింగం, బాయ్స్ హై స్కూల్ హెచ్ఎ ంమాధవి కర్షక్ బి.ఎడ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ యస్.కె.రషీద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కరీంనగర్‌లో మూడు రోజుల ఫిజికల్ ఎడ్యుకేషన్ శిక్షణ కార్యక్రమం విజయవంతం

కరీంనగర్ అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక



ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్‌తో పాటు జిల్లా డీఆర్‌పీలకు PETA-TS ఆధ్వర్యంలో ఘన సన్మానం కరీంనగర్ జిల్లాలో మూడు రోజుల పాటు నిర్వహించిన ఫిజికల్ ఎడ్యుకేషన్ (శారీరక విద్య) శిక్షణ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. ఈ సందర్భంగా శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడంలో కీలక పాత్ర పోషించిన ప్రముఖులను ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ స్టేట్ (PETA-TS), కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (SGF) జిల్లా కార్యదర్శి బన్సీలాల్ గారితో పాటు జిల్లా రిసోర్స్ పర్సన్లుగా (DRP) వ్యవహరించిన సమ్మయ్య, జ్యోతి, రమేష్, శ్రీనివాస్, సంతోష్ గారిని PETA-TS కరీంనగర్ జిల్లా పక్షాన శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.మూడు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణ కార్యక్రమంలో శారీరక విద్య ఉపాధ్యాయులకు క్రీడా నైపుణ్యాలు, ఆధునిక శిక్షణ పద్ధతులు, విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను వెలికితీసే విధానాలపై అవగాహన కల్పించడం అభినందనీయమని పేర్కొన్నారు.ఈ సందర్భంగా PETA-TS ప్రతినిధులు మాట్లాడుతూ, విద్యార్థుల సమగ్ర వికాసంలో శారీరక విద్య కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు శారీరక విద్య ఉపాధ్యాయుల వృత్తిపరమైన నైపుణ్యాలను మరింత మెరుగుపరుస్తాయని తెలిపారు. శిక్షణ కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేసిన ఎస్‌జీఎఫ్ కార్యదర్శి బన్సీలాల్ గారికి, జిల్లా డీఆర్‌పీలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి శిక్షణ కార్యక్రమాలు నిర్వహించి జిల్లాలో క్రీడల అభివృద్ధికి కృషి చేయాలని ఆకాంక్షించారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA
TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

బాలల భద్రతే సమాజ బాధ్యత : యశ్వంత్ సింగ్



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ఫోక్సో చట్టం బాలలను లైంగిక నేరాల నుంచి రక్షిస్తుందని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి సీనియర్ సివిల్ జడ్జి యశ్వంత్ సింగ్ తెలిపారు ఈరోజు సురక్షిత్ బచ్చన్ అభియాన్ లో భాగంగా మంకమ్మ తోట లోని ధనగర్ వాడి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో సివిల్ జడ్జి మాట్లాడారు బాలలపై వేధింపులు జరిగితే వెంటనే అధికారులకు సమాచారం అందించాలని పిల్లల భద్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని వారు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక పోలీస్ డిపార్ట్మెంట్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

డీపీఆర్ఓ చేతుల మీదుగా జర్నలిస్టు కుటుంబానికి

రూ.1.77,200 లక్షల ఆర్థిక సాయం

-మానవత్వం చాటిన గ్రామస్తులు, ఫౌండేషన్, సొసైటీ, మిత్రులు, జర్నలిస్టులు


-ఐక్యత మానవత్వం చాటిన దాతల సేవలును అభినందించిన ఁ డిపిఆర్ఓ పసునూరి రాజేంద్రప్రసాద్



పెద్దవంగర, అక్టోబర్ 28:తెలంగాణ పత్రిక

కష్టకాలంలో ఉన్న దివంగత జర్నలిస్టు కుటుంబానికి అండగా నిలవడం అభినందనీయమని జిల్లా పౌర సంబంధాల అధికారి (డీపీఆర్ఓ) పి. రాజేంద్ర ప్రసాద్ అన్నారు. మహబూబాబాద్ జిల్లా పెద్దవంగర మండలం గంట్లకుంట గ్రామానికి చెందిన దివంగత జర్నలిస్టు చింతల ఐలయ్య కుటుంబాన్ని బుధవారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా గ్రామ ప్రజలు, తోటి జర్నలిస్టులు, మిత్రులు, వివిధ సంఘాలు, వాట్సాప్ గ్రూపుల సభ్యులు కలిసి సేకరించిన రూ.1,77,200 ఆర్థిక సహాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ సందర్భంగా డీపీఆర్ఓ మాట్లాడుతూ జర్నలిస్టులు సమాజ అభివృద్ధికి దోహదపడే వార్తలను ప్రజలకు అందించాలని సూచించారు. సమాజంలో మానవ సంబంధాలకు విలువలు తగ్గుతున్న ప్రస్తుత పరిస్థితుల్లో, మరణించిన జర్నలిస్టు కుటుంబానికి గ్రామస్తులు, మిత్రులు, జర్నలిస్టులు ఐక్యంగా అండగా నిలవడం ఆదర్శనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ఇతరులకు స్ఫూర్తినిస్తాయని పేర్కొన్నారు. జిల్లాలో పనిచేస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ ప్రత్యేక చొరవ తీసుకుంటున్నారని తెలిపారు. బాధిత కుటుంబానికి భవిష్యత్తులోనూ అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని భరోసా ఇచ్చారు.ఈ ఆర్థిక సాయంలో బెస్ట్ ఫ్రెండ్స్ సొసైటీ రూ.46,000, ఫ్రెండ్లీ కేర్ ఫౌండేషన్ రూ.10,500, ఎస్ఎస్సీ 2007--08 బ్యాచ్ మిత్రులు రూ.36,000, గంట్లకుంట సూపర్ కింగ్స్ వాట్సాప్ గ్రూప్ రూ.22,500, పెద్దవంగర జర్నలిస్టులు రూ.38,500, గంట్లకుంట 7వ తరగతి మిత్రులు రూ.23,700 అందించారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, జర్నలిస్టులు రామ్మూర్తి, సదానందం, బుచ్చన్న, వేణు, రాజు, మధు,బాలాజీ, సతీష్, రత్నాకర్ రెడ్డి, రాజు, సమ్మయ్య, శ్రీకాంత్ మల్లేష్, శ్రీనాథ్ శ్యామ్ తో పాటు గ్రామస్తులు రాజు, సోమన్న, సతీష్, అశోక్, ప్రవీణ్, నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు పట్టుబడిన నాటు సారా



కామారెడ్డి, అక్టోబర్ 28 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లారామారెడ్డి మండలం నందు జిల్లా ఎక్సైజ్ టాస్క్ ఫోర్స్ ఇన్స్పెక్టర్ వి. శ్రీనివాసులు ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేయుచుండగా సదరు కన్నాపూర్ రామారెడ్డి రోడ్డు వద్ద గల సాయిలు పౌల్ట్రీ ఫారం వద్ద కాట్రోత్ మహిపాల్ వయస్సు 28 సంవత్సరాలు కన్నాపూర్ తాండ నివాసి తన టీవీఎస్ బైక్ పై రెండున్నర లీటర్ల సారా రవాణా చేయుచుండగా పట్టుకోవడం జరిగింది సదరు వ్యక్తిని అరెస్టు చేసి అతని వద్ద నుండి సారాను , టీవీఎస్ బైకును జప్తు చేసి స్టేషన్కు తరలించడం జరిగింది సదరు దాడులందు టాస్క్ ఫోర్స్ సిబ్బంది ఎం శంకర్, అమృత రెడ్డి ,రాజు , మహిళా కానిస్టేబుల్ శిరీష లు పాల్గొన్నారు జిల్లా పరిధి నందు ఎవరైనా ఎక్సైజ్ నేరంలకు పాల్పడినచో వారి వాహనాలు జప్తు చేయడమే కాకుండా వారిని స్థానిక మండల ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ ముందు బైండోవర్ చేస్తామని, బైండోవర్ నియమాలు ఉల్లంఘించినచో, భారీ జరిమానాలు విధించబడతాయని జరిమానాలు చెల్లించనిచో జైలు శిక్షలు పడేలా చర్యలు ఉంటాయని జిల్లా మధ్య నిషేధ మరియు ఎక్సైజ్ అధికారి బి ముకుంద రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు స్థానిక ప్రజలు సదరు నాటుసారా గంజాయి అక్రమం అమ్మకాలు తయారీ రవాణా వంటిపై సమాచారం ఇవ్వాలని సదరు సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని కూడా ఆయన తెలిపారు.

నూతన బోర్ మోటార్ అదజేత



భీమారం, అక్టోబర్ 28, తెలంగాణ పత్రిక:

భీమారం మండల కేంద్రం లోని ఐదవ వార్డు లో మోటర్ మోటార్ కాలిపోయి వాటర్ లేక ఇబ్బంది పడుతు పడుతున్నారని తెలియడం తో బుధవారంరోజు భీమారం సర్పంచ్ లయన్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నశీ చంద్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... నీరు ఎంత అవసరమో అంతే వాడుకోవాలని వాటర్ ని వృధా చేయకూడదని పవర్ పొదుపుగా వాడుకోవాలని సూచనలు చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో గ్రామపంచాయతీ సెక్రటరీ మల్లేష్, నాయకులు ఉష్క మల్ల శ్రీనివాస్ వార్డ్ సభ్యులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

అటవీ శాఖకు పోలీసు శాఖ పూర్తి సహకారం అందించాలి

-అటవీ శాఖ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం

-జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర




కామారెడ్డి ,అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి కలెక్టరేట్లోని మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ శ్రీ రాజేష్ చంద్ర, జిల్లా అటవీ అధికారి శ్రీ నీరజ్ కుమార్ టిబ్రేవాల్, ఐఎఫ్ఎస్ ఆధ్వర్యంలో అటవీ, పోలీసు శాఖల మధ్య సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ అధికారి అటవీ శాఖకు సంబంధించిన వివిధ అంశాలను, క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న సమస్యలను జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ దృష్టికి తీసుకువచ్చారు. అటవీ ప్రాంతాల పరిరక్షణ, అటవీ సంపద సంరక్షణ, అటవీ శాఖ సిబ్బంది విధుల నిర్వహణలో ఎదురయ్యే సమస్యలు, వాటి పరిష్కారానికి పోలీసు శాఖ అందించాల్సిన సహాయ సహకారాలపై సమావేశంలో విస్తృతంగా చర్చించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శ్రీ ఆశిష్ సంగ్వాన్, జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర సానుకూలంగా స్పందిస్తూ, అటవీ శాఖకు, ఆ శాఖ సిబ్బందికి అవసరమైన సహాయ సహకారాలు అందించేందుకు పోలీసు శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలిపారు. క్షేత్రస్థాయిలో విధుల నిర్వహణ సమయంలో ఎదురయ్యే సమస్యలను సంబంధిత శాఖల సమన్వయంతో పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రభుత్వ శాఖల మధ్య సమన్వయం, పరస్పర సహకారం ఎంతో ముఖ్యమని పేర్కొంటూ, అటవీ ప్రాంతాల పరిరక్షణ, అటవీ సంపద సంరక్షణ, అటవీ సిబ్బంది భద్రతకు ప్రాధాన్యతనిస్తూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సూచించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ విక్టర్, రెవెన్యూ డివిజనల్ అధికారులు , ఫారెస్ట్ డివిజనల్ అధికారులు , ఫారెస్ట్ రేంజ్ అధికారులు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

అమరుల త్యాగాలు మరువలేనివి

-ముధోల్ పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

ముధోల్:28అక్టోబర్(తెలంగాణ పత్రిక)



దేశ రక్షణ,ప్రజల భద్రత కోసం ప్రాణాలను అర్పించిన పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని ముధోల్ సీఐ రవీందర్ నాయక్ అన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా బుధవారం రాత్రి ముధోల్లో పోలీసుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా అమరవీరుల సేవలను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పించారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలు సమాజానికి ఎల్లప్పుడూ స్ఫూర్తిదాయకమ న్నారు. ప్రజల రక్షణ, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీసులు నిరంత రం కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. కొవ్వొత్తుల ర్యాలీ ద్వారా అమరవీ రుల సేవలను గుర్తుకు చేసుకుంటూ అమరవీరులైన పోలీసుల సేవలు జోహార్లు ..జోహార్లు అంటూ నినా దాలు చేశారు.ఈ కార్యక్రమంలో పోలీసు అధికారులు, ఆశ్రమ పాఠశాల విద్యార్థులు,నాయకులు పాల్గొన్నారు



నూతన బోర్ మోటార్ అదజేత



భీమారం, అక్టోబర్ 28, తెలంగాణ పత్రిక:

భీమారం మండల కేంద్రం లోని ఐదవ వార్డు లో మోటార్ కాలిపోయి వాటర్ లేక ఇబ్బంది పడుతు పడుతున్నారని తెలియడం తో బుధవారం రోజు న భీమారం సర్పంచ్ లయన్ ఉష్కమల్ల విజయలక్ష్మి పున్నశీ చంద్ అందజేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.... నీరు ఎంత అవసరమో అంతే వాడుకోవాలని వాటర్ ని వృధా చేయకూడదని పవర్ పొదుపుగా వాడుకోవాలని సూచనలు చేయడం జరిగింది. ఈ ప్రోగ్రాం లో గ్రామపంచాయతీ సెక్రటరీ మల్లేష్, నాయకులు ఉష్క మల్ల శ్రీనివాస్ వార్డ్ సభ్యులు ప్రజలు పాల్గొనడం జరిగింది.

దోమకొండలో పిచ్చి మొక్కల మధ్య గల బోరు మోటర్

కామారెడ్డి ,అక్టోబర్ 28 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లా దోమకొండ మండల కేంద్రంలోని సుభాష్ విగ్రహం దగ్గర వేముల బాలరాజు ఇంటి వెనకాల బోరు మోటారు వాటర్ ట్యాంక్ చెడిపోయి పిచ్చి మొక్కలతో కూరుకుపోయింది. ఈ బోరు మోటారు వాటర్ ట్యాంకును పట్టించుకున్న నాధుడు కరువయ్యారు. ఒకవైపు కరువుతో నీరు దొరికే పరిస్థితి లేదని ప్రభుత్వం చెబుతూ నీటిని పొదుపుగా వాడుకోవాలని కరెంటును పొదుపుగా వాడుకోవాలని స్వయంగా ముఖ్యమంత్రి చెబుతున్నారు. నిరుపయోగంగా ఉన్న బోరు మోటర్ ను బాగు చేయించి ఉపయోగం లోకి తెచ్చిన ట్టయితే ఆ ప్రాంతంలో నీటి ఇబ్బంది లేకుండా చేసిన వారవుతారని ఆ ప్రాంత వాసులు యువకులు అధికారులను కోరుతున్నారు. బోరు మోటార్ చెట్టు గల చెట్ల పొదలను తీసివేసి పరిశుభ్రంగా ఉంచాలని ఈ రోడ్డు గ్రామానికి ప్రధాన రహదారి అయిన ఎవరు పట్టించుకోకపోవడం శోచనీయంగా యువకులు భావిస్తున్నారు. ఇప్పటికైనా గ్రామ కార్యదర్శి చొరవ తీసుకొని మోటార్ బోర్డును బాగు చేయించి వినియోగంలోకి తేవాలని కోరుతున్నారు.

సాధ్యమైత తొందరగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నీ నూతన భవనంలో కి మార్చాలి

-నిర్మాణ పనులు వేగవంతం చేయాలి

-ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందే చర్యలు తీసుకోవాలి


-కామారెడ్డి శాసన సభ్యులు కాటిపల్లి వెంకట రమణ రెడ్డి

కామారెడ్డి ,అక్టోబర్ 28 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా కేంద్రంలో మెడికల్ కళాశాల భవన నిర్మాణ పనులను కామారెడ్డి శాసన సభ్యులు శ్రీ కాటిపల్లి వెంకట రమణ రెడ్డి బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో మాట్లాడుతూ సాధ్యమైత తొందరగా జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి నీ నూతన భవనంలోని మార్చాలని అన్నారు. కాంట్రాక్టర్ లు నిర్మాణ పనులు వేగవంతం చేయాలనీ అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నూతన భవనంలోకి మారక ముందే ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ముందే చర్యలు తీసుకోవాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సూపరిండెంట్, మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్, రోడ్డు భవనాల శాఖ అధికారులు, కాంట్రాక్టర్ లు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే సాగునీటి కొరత: పల్లా

వేలేరు , అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):



వేలేరు మండలం సోడాశపల్లిలో వేలేరు, ధర్మసాగర్, చిల్పూరు మండలాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఓటరు నమోదు సన్నాహక సమావేశం బుధవారం నిర్వహించారు. ఈ సం దర్భంగా జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యంతోనే రాష్ట్రంలో సాగునీటి కొరత ఏర్పడిందని విమర్శించారు. గ్రామాల్లో పట్టభద్రుల ఓటరు నమోదు వేగవంతం చేయాలని పిలుపునిచ్చారు. కడియం శ్రీహరి బీఆర్ఎస్కు నమ్మకద్రోహం చేశారని ఆరోపించారు. బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే వినయ్ భాస్కర్ సైతం కడియం శ్రీహరిపై విమర్శలు చేశారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య, కార్పొరేటర్ ఆలువాల రాధికా రెడ్డి, కేశిరెడ్డి మనోజ్ రెడ్డి, మూడు మండలాల పట్టభద్రుల ఎమ్మెల్సీ నియోజకవర్గ ఇన్ఛార్జీలు, తదితరులు పాల్గొన్నారు.

కామారెడ్డి బాలసదనం నుంచి చిన్నారిని దత్తత తీసుకున్న మదనపల్లె దంపతులు

-చిన్నారులకు కుటుంబ ప్రేమ, సంరక్షణ, భద్రత కల్పించడమే దత్తత లక్ష్యం

కామారెడ్డి, అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కామారెడ్డి బాలసదనంలో ఉన్న ఒక చిన్నారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని అన్నమయ్య జిల్లా, మదనపల్లెకు చెందిన దంపతులకు బుధవారం నిబంధనల ప్రకారం దత్తతకు అందజేశారు. చిన్నారులకు ప్రేమపూర్వక మైన కుటుంబ వాతావరణాన్ని కల్పించి, వారి సమగ్ర అభివృద్ధికి తోడ్పడాలనే లక్ష్యంతో ప్రభుత్వం దత్తత ప్రక్రియను అమలు చేస్తోంది. సంబంధిత చట్టాలు, నిబంధనలకు అనుగుణంగా దత్తత ప్రక్రియను పూర్తి చేసి చిన్నారిని దత్తత తల్లిదండ్రులకు అప్పగించారు. ఈ సందర్భంగా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు మాట్లాడుతూ, దత్తత తీసుకున్న చిన్నారు లకు కుటుంబ ప్రేమ, ఆప్యాయత, రక్షణతో పాటు మెరుగైన విద్య, ఆరోగ్య సంరక్షణ అందించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేయాలని సూచించారు. చిన్నారి సంక్షేమానికి ప్రాధాన్యత ఇవ్వాలని దత్తత తల్లిదండ్రులకు తెలిపారు. దత్తత తీసుకున్న దంపతులకు శుభాకాంక్షలు తెలియజేశా రు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారి వెంకటేష్, సూపర్డెంట్ అరుణ్ భాస్కర్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

జనాభా గణన 2027ను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించాలి

-తహసీల్దారులు, ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్లకు జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశం

కామారెడ్డి ,అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డిజిల్లాలో జనాభా గణన 2027 ప్రక్రియను పారదర్శకంగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ అధికారులను ఆదేశించారు. జనాభా గణన నిర్వహణకు సంబంధించి తహసీలా రులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జనాభా గణన ద్వారా సేకరించే సమాచారం భవిష్యత్తులో ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలు, మౌలిక సదుపా యాల కల్పన, ప్రజల అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి ప్రణాళికల రూపకల్పనకు ఎంతో కీలకమని తెలిపారు. జనాభా గణనలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా, నిబంధనల ప్రకారం సమాచారాన్ని సేకరించి నమోదు చేయాలని సూచించారు. జనాభా గణనకు సంబంధించిన విధివిధానాలపై అధికారు లకు పూర్తి అవగాహన ఉండాలని, క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన చర్యలపై ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలని పేర్కొన్నారు. సంబంధిత శాఖల అధికా రులు పరస్పర సమన్వయంతో పనిచేస్తూ, జనాభా గణన ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేయాలని ఆదేశించారు. అంతకుముందు జనాభా గణన 2027 లో భాగంగా రెండో దశ జనాభా లెక్కింపునకు సంబ ంధించి రెండు రోజులపాటు ప్రత్యేక శిక్షణ కార్యక్ర మం నిర్వహించారు. ఈ శిక్షణలో మాస్టర్ శిక్షకులు డాక్టర్ భుక్య రవి కుమార్, ఏ.ఆర్. యుగంధర్ బాబు క్షేత్రస్థాయిలో సమాచార సేకరణ, నమోదు విధానం, సాంకేతిక అంశాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్ర మంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ), విక్టర్ ,జిల్లా రెవెన్యూ అధికారి.పాండు, బాన్సువాడ ఆర్డీవో రవీందర్, రెడ్డి, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, ముఖ్య ప్రణాళిక అధికారి రఘునందన్, సంబంధిత అధి కారులు, జిల్లాలోని 25 మండలాలు, 4 మున్సిపా లిటీలకు చెందిన తహసీల్దారులు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, మున్సిపల్ కమిషనర్లు, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యం







-జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ దేవసేన

-క్షేత్ర స్థాయిలోని ప్రతి సమస్యను ఎన్నికల సంఘం మార్గదర్శకాల ప్రకారం పరిష్కరించాలి.

-ఈఆర్ఓ లతో ఎలక్టోరల్ రోల్ పై సమీక్షించిన ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్.


భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక అక్టోబర్ 28

ప్రతి అర్హత కలిగిన పౌరుడి ఓటు హక్కును పరిరక్షించడమే ప్రధాన లక్ష్యమని జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. దేవసేన తెలిపారు. బుధవారం నాడు ఇల్లందు మున్సిపల్ కార్యాలయం సమావేశ మందిరంలో ఎస్ఐఆర్ కార్యక్రమంపై జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. దేవసేన, జిల్లా కలెక్టర్ అంకిత్ తో కలిసి ఈఆర్ఓ లతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా ఎలక్టోరల్ రోల్ అబ్జర్వర్ ఎ. దేవసేన మాట్లాడుతూ ఎలక్టోరల్ తయారు ఎన్నికల ముఖ్య ఘట్టమని అన్నారు. ఎలక్టోరల్ ప్రక్రియలో స్వీకరించిన ఫారం 6, 6 ఏ, 7, 8 ల పరిష్కార ప్రక్రియలో జిల్లా ఎన్నికల అధికారి, ఈఆర్ఓ ల తనిఖీలు చేయాలన్నారు. ఎన్ఆర్ఐ ల నుండి వచ్చిన దరఖాస్తులు నిబంధనల మేరకు పరిష్కరించాలన్నారు. బూత్ స్థాయి అధికారులతో డోర్ టు డోర్ సర్వే ప్రక్రియ పకడ్బందీగా చేపట్టాలన్నారు. బూత్ స్థాయి అధికారులు క్షేత్ర పరిశీలనలో గుర్తించిన సవరణలు ఎలక్టోరల్ రోల్ చేయాలన్నారు. రోల్ డాటా బేస్ లో మార్క్ ఓటర్ల గుర్తింపు చేయాలన్నారు. పోలింగ్ కేంద్రాల్లో అత్యధిక చేర్పులు, అత్యధిక తొలగింపులు చేసిన 20 పోలింగ్ కేంద్రాలను ప్రతి నియోజక వర్గంలో పునఃపరిశీలన చేయాలన్నారు. నోటీసుల జారీ ప్రక్రియ సక్రమంగా చేయాలన్నారు. హియరింగ్ ప్రక్రియకు తగిన సమయం ఇవ్వాలన్నారు. ప్రతి దరఖాస్తుకు సంబంధించి రికార్డు భద్రపరచాలన్నారు. సరిహద్దు జిల్లాల వద్ద ద్వంద నమోదులు తనిఖీ చేయాలన్నారు. ఎపిక్ కార్డుల పంపిణీపై దృష్టి పెట్టాలన్నారు. ప్రింట్ అయి వచ్చిన కార్డులను సంబంధిత ఓటర్లకు చేరేలా చూడాలన్నారు. యువ ఓటర్ల నమోదు పట్ల దృష్టి సారించాలన్నారు. ఓటర్ల ఫిర్యాదుల పరిష్కారంపై పర్యవేక్షణ చేయాలన్నారు. ఖచ్చితమైన ఎలక్టోరల్ రోల్ రూపకల్పనకు ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎలక్టోరల్ అబ్జర్వర్ తెలిపారు. సమీక్షలో జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, జిల్లాలో మొత్తం 5 శాసనసభ నియోజకవర్గాలలో భద్రాచలం, ఇల్లందు, పినపాక మహబూబాబాద్ పార్లమెంట్ మరియు కొత్తగూడెం, అశ్వరావుపేట ఖమ్మం పార్లమెంటరీ నియోజకవర్గం పరిధిలో ఉన్నా యని, దీనికి సంబంధించి 30 మంది ఏఈఆర్ ఓలు, 28 మంది అదనపు ఏఈఆర్ఓలు,123 మంది సూప ర్వైజర్లు, 1127 బీఎల్ఓలు బాధ్యతలు నిర్వహిస్తు న్నారని తెలిపారు. జిల్లా వ్యాప్తంగా మొత్తం ఓటర్ల సంఖ్య 86,34,14 ఉండగా, ఎపిక్ కవరేజ్ 99. 99% పూర్తయిందని వివరించారు. జిల్లాలో 18-19 సంవత్సరాల వయస్సు గల యువ ఓటర్లు 5608 మంది, 85 సంవత్సరాలు పైబడిన వృద్ధులు 13, 130 మంది ఎన్నారై ఓటర్లు 28 ఉన్నట్లు పేర్కొన్నారు. ఫారం 6 లు 13119, ఫారం 6 ఏ లు 34, ఫారం 7 లు 800, ఫారం 8 లు 27033 దరఖాస్తులు పెండింగ్ లో ఉన్నాయని, పరిష్కారానికి చర్యలు వేగవంతం చేశామన్నారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు నిర్దిష్ట గడువులోగా ప్రక్రియ పూర్తయ్యేలా చర్యలు చేపట్టామని జిల్లా కలెక్టర్ అన్నారు. ఈ సమావేశంలో ఐటీడీఏ పిఓ బి రాహుల్, జాయింట్ కలెక్టర్ వేణుగోపాల్, ఆర్డిఓ మధు, ఈ ఆర్ ఓ లు, ఏ ఈ ఆర్ వో లు తహశీల్దార్లు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు

ఆలయాల నిర్మాణంలో కుల వివక్ష!

-బాధ్యులపై చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీకి మాల కులస్తుల ఫిర్యాదు

కామారెడ్డి,అక్టోబర్ 28,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)




కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామంలో ఆలయాల నిర్మాణం విషయంలో కుల వివక్ష చూపుతున్నారని ఆరోపిస్తూ మాల కులస్తులు బుధవారం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు. గ్రామంలో ఇతర గ్రామ దేవతల ఆలయాలతో పాటు మాల పోచవ్వ ఆలయాన్ని కూడా నిర్మించాలని కోరినా, కొందరు అడ్డంకులు సృష్టిస్తున్నారని వారు ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ సందర్భంగా మాల కులస్తులు మాట్లాడుతూ 2023లో గ్రామ దేవతల ఆలయాల నిర్మాణంలో భాగంగా మాల పోచవ్వ ఆలయాన్ని కూడా నిర్మించాలని రాతపూర్వకంగా తీర్మానం చేసినట్లు తెలిపారు. అయితే ప్రస్తుతం గ్రామ వీడీసీ కమిటీ సభ్యులు, మరికొందరు వ్యక్తులు మాల పోచవ్వ ఆలయాన్ని ఇతర ఆలయాలతో పాటు నిర్మించడం కుదరదని చెబుతున్నారని ఆరోపించారు. మీ ఆలయాన్ని మీరే ప్రత్యేకంగా నిర్మించుకోవాలని సూచించడం ద్వారా గ్రామంలో కుల వివక్షకు తావిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు ఉండాలని, దేవాలయాల నిర్మాణంలో కులం ఆధారంగా వివక్ష చూపడం తగదని వారు పేర్కొన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ఆరోపణలు నిజమని తేలితే బాధ్యులపై చట్టప్రకారం చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీని కోరారు.

భారతీయ హిందూ పరిషత్ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా సాంబారి కళావతి నియామకం

జగిత్యాల ప్రతినిధి, అక్టోబర్ 28,(తెలంగాణ పత్రిక,):





భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ జగిత్యాల జిల్లా అధ్యక్షురాలిగా శ్రీమతి సాంబారి కళావతి నియమితులయ్యారు. ధర్మ సేవ, గో సేవ, ధర్మ పరిరక్షణ, ఆలయాల పర్యవేక్షణతో పాటు సమాజ సేవా కార్యక్రమాల్లో ఆమె చూపుతున్న ఆసక్తి, అంకితభావాన్ని గుర్తించి సంస్థ ఈ బాధ్యతలను అప్పగించింది. ఈ నియామకాన్ని భారతీయ హిందూ పరిషత్ అంతర్జాతీయ సంస్థ నేషనల్ సెక్రెటరీ, తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కోల శివరామకృష్ణ ఆమోదించారు. ఈ సందర్భంగా కోల శివరామకృష్ణ మాట్లాడుతూ, జగిత్యాల జిల్లాలో ధర్మ పరిరక్షణ, గో సేవ, ఆలయాల అభివృద్ధి, హిందూ ధార్మిక కార్యక్రమాలు, సమాజ సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా ముందుకు తీసుకెళ్లాలని ఆకాంక్షించారు. జిల్లా అధ్యక్షురాలిగా నియమితులైన సాంబారి కళావతికి పలువురు అభినందనలు తెలియజేస్తూ, ఆమె నాయకత్వంలో సంస్థ మరింత బలోపేతం కావాలని, ధార్మిక, సామాజిక సేవా కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగాలని ఆకాంక్షించారు.

వరి పంట దిగుబడి అంచనా కోసం పంట కోత ప్రయోగం నిర్వహణ

-పంట దిగుబడి వివరాల సేకరణకు పంట కోత ప్రయోగాలు కీలకం

-వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి



కామారెడ్డి ,అక్టోబర్ 28, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లానాగిరెడ్డిపేట మండలం జాప్తి జానకంపల్లి గ్రామంలో జాతీయ గణాంక సంస్థ ఆధ్వర్యంలో వరి పంట దిగుబడిని అంచనా వేసేందుకు పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు. గ్రామానికి చెందిన రైతు గోపాల్ వ్యవసాయ క్షేత్రంలోని సర్వే నంబర్ 41లో 5ఐ5 మీటర్ల విస్తీర్ణంలో ప్లాట్‌ను ఎంపిక చేసి, వరి పంట దిగుబడిని అంచనా వేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి మోహన్ రెడ్డి మాట్లాడుతూ, పంటల దిగుబడిని శాస్త్రీయ పద్ధతిలో అంచనా వేయడానికి పంట కోత ప్రయోగాలు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ ప్రయోగాల ద్వారా సేకరించిన వివరాలు పంటల ఉత్పత్తి అంచనాలకు, వ్యవసాయ ప్రణాళికల రూపకల్పనకు దోహదపడతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జాతీయ గణాంక సంస్థ డిప్యూటీ డైరెక్టర్ శ్రీనివాసరావు, కన్సల్టెంట్ జీవరత్నం, ఎస్ఎస్ఓ రాకేష్, డిప్యూటీ ఎస్ఓ రమేష్, డీఎస్ఓ హేమావతి, వ్యవసాయ అధికారి సాయికిరణ్, ఏఈఓ రజిత, సర్పంచ్ వర్షిణి, ఉప సర్పంచ్ బాలరాజు, గ్రామ పంచాయతీ అధికారి రాజు, రైతులు పాల్గొన్నారు.

మానవత్వానికి ప్రతిరూపం జగిత్యాల పోలీస్

-డ్యూటీ లో సమయత్వం ప్రజా సేవలో ప్రణ త్యాగం

-రియల్ హీరో సుమన్ కి ప్రశంశల వర్షం జిల్లా ఎస్పి అశోక్ కుమార్.కృతజ్ఞతలు తెలిపిన తిరుపతి గౌడ్ కుటుంబసభ్యులు

-26వ సారీ రక్తదానం చేసిన సుమన్

తెలంగాణ పత్రిక ప్రతినిధి అక్టోబర్ 28-2026



జగిత్యాల లొ తిరుమల హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న ట్రాఫిక్ కానిస్టేబుల్ తిరుపతి గౌడ్ మాతృమూర్తి లక్ష్మి కి బి పాజిటివ్ రక్తం అవసరం అని డాక్టర్ గారు సూచించారు ఈ విషయం తిరుపతి గౌడ్, కానిస్టేబుల్ సుమన్ దృష్టికి తేవడం తో వెంటనే స్పందించి సుమన్ స్పందించి నేలవేల్లి బ్లడ్ బ్యాంకు కి వెళ్లి రక్త ధనం చేసి ప్రాణ దాత గా నిలిచాడు అత్యవసర పరిస్థితి లో వెంటనే స్పందించి రక్త ధనం చేసిన సుమన్ గారిని యాపత్ ప్రాణ దాతల తరుపున మరియు బ్లడ్ బ్యాంకు సిబ్బంది మరియు తిరుపతి రెడ్డి బ్లడ్ ఫౌండేషన్ వారి తరుపున హృదయ పూర్వకంగా ధన్యవాదలు తెలియజేశారు ఒక పోలీస్ కానిస్టేబుల్‌గా సమాజాన్ని రక్షించడమే కాకుండా, తన రక్తంతో ప్రాణాలను కాపాడటం నిజంగా అభినం దనీయం. “శాంతిభద్రతలను కాపాడటంలోనే కాదు... ప్రాణాలను కాపాడటం లోనూ నేను ముందుంటానని నిరూపించిన నిజమైన హీరో.” సుమన్ “యూనిఫామ్ ధరించి సమాజానికి రక్షణగా నిలిచారు... తన రక్తాన్ని ధారబోసి ఓ తల్లీ ప్రాణాలకు ప్రాణదాతగా నిలిచారు. 26 సార్లు రక్తదానం చేసిన మీ సేవా భావానికి కృతజ్ఞతలు. “ఖైదీలను పట్టుకోవడమే కాదు, చావు అంచుల్లో ఉన్నవారిని బ్రతికించడం కూడా పోలీసు విధి అని చాటిచెప్పిన మన కానిస్టేబుల్ సుమన్ అన్నగారికి సెల్యూట్.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలి ఎస్ఎఫ్ఐ



కరీంనగర్ జిల్లా అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

ప్రభుత్వ విద్య ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసి విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈరోజు ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కరీంనగర్ లోని గాంధీ చౌక్ వద్ద నిరసన నిర్వహించారు ఈ మేరకు ఎస్ఎఫ్ఐ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు దుర్గం భోగేశ్వర్ మాట్లాడుతూ బడ్జెట్లో విద్యకు 15% నిధుల హామీని నెరవేర్చాలని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించి ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని వారు డిమాండ్ చేశారు ప్రభుత్వ పాఠశాలను మూసివేసే ఆలోచనను ప్రభుత్వం విరమించుకోకుంటే రాష్ట్రమంతా ఆందోళనలు చేపడతామన్నారు.

కబడ్డీలో రాష్ట్రస్థాయికి పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల విద్యార్థిని



ధర్మసాగర్, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక):

హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని పీఎంశ్రీ జెడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాలకు చెందిన శ్రీస్మిత కబడ్డీ క్రీడలో జిల్లా జట్టుకు ఎంపికయ్యారు. హైదరాబాద్‌లో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి పోటీల్లో ఆమె పాల్గొననున్నారు. ఈ సందర్భంగా శ్రీస్మితను పాఠశాల ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, పీడీ శ్రీనాథ్, ఉపాధ్యాయ బృందం అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు..


వీధి కుక్కల బెడదకు చెక్.. 20వ వార్డులో చర్యలు

-ప్రజల భద్రతే లక్ష్యంగా కౌన్సిలర్ పినమోని గోపాల్ చొరవ



రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా,షాద్‌నగర్ పట్టణంలోని 20వ వార్డులో వీధి కుక్కల సమస్యను నియంత్రించేందుకు మున్సిపల్ సిబ్బంది చర్యలు చేపట్టారు. వార్డు కౌన్సిలర్ పినమోని గోపాల్ చొరవతో కాలనీల్లో సంచరిస్తున్న వీధి కుక్కలను పట్టించి తరలించే కార్యక్రమాన్ని నిర్వహించారు.వీధి కుక్కల కారణంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను గుర్తించి ఈ చర్యలు చేపట్టినట్లు తెలిపారు. ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు రహదారులపై ప్రయాణించే ద్విచక్ర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. వార్డులో పారిశుద్ధ్యం, ప్రజల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వీధి కుక్కల సమస్యపై నిరంతరం దృష్టి సారిస్తామని కౌన్సిలర్ పినమోని గోపాల్ తెలిపారు. సమస్య ఉన్న ప్రాంతాల ప్రజలు సమాచారం అందిస్తే మున్సిపల్ అధికారుల సహకారంతో తగిన చర్యలు తీసుకుంటామని ఆయన వెల్లడించారు.



రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం.. సన్న వడ్లకు రూ.500 బోనస్

-చెక్కపెల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

-రైతుకు మద్దతు ధర కల్పించడమే లక్ష్యం.. పంట కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధం

-రైతులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా పరిష్కరిస్తాం



వేములవాడ తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

రైతులు పండించిన ధాన్యానికి మద్దతు ధర కల్పించి, మధ్యవర్తుల దోపిడీ నుంచి రైతులను రక్షించడమే ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రధాన లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. బుధవారం చెక్కపెల్లిలో సింగిల్ విండో ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. రైతుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. 2006లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతులకు భరోసా కల్పించిందని ఆది శ్రీనివాస్ గుర్తుచేశారు. అప్పటి నుంచి ప్రభుత్వ ఆధ్వర్యంలో ఐకేపీ, పీఏసీఎస్, మార్కెట్ కమిటీలు, డీసీఎంఎస్ తదితర సంస్థల ద్వారా ధాన్యం కొనుగోలు చేస్తూ రైతులకు అండగా నిలుస్తున్నామని చెప్పారు కేంద్ర ప్రభుత్వం పంటలకు మద్దతు ధర ప్రకటించినప్పటికీ, కొనుగోళ్లలో తగిన భరోసా లేకపోతే రైతులు ప్రైవేటు వ్యాపారుల చేతుల్లో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితిని నివారించేందుకు కొనుగోలు కేంద్రాలు ఉపయోగపడుతున్నాయని వివరించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 బోనస్ అందిస్తూ రైతులకు ఆర్థిక ప్రయోజనం కల్పిస్తోందని ఆది శ్రీనివాస్ తెలిపారు. తెలంగాణ నేల స్వభావానికి అనుకూలమైన ఏడు రకాల సన్న వడ్లను సాగు చేయాలని ప్రభుత్వం రైతులకు సూచించిందని చెప్పారు. దీనివల్ల బహిరంగ మార్కెట్‌లోనూ మంచి ధర లభించే అవకాశం ఉంటుందని, ఒకవేళ మార్కెట్‌లో ఆశించిన ధర రాకపోతే ప్రభుత్వం మద్దతు ధరతో పాటు బోనస్ చెల్లించి ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.. ఏడు రకాల సన్న వడ్ల సాగుపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలను ప్రస్తావిస్తూ.. రైతులకు మేలు జరగాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. రైతు వేదికల వద్ద విత్తన మేళాలు నిర్వహించి, వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా రైతులకు అవగాహన కల్పించామని తెలిపారు... వీడియో కాన్ఫరెన్స్‌ల ద్వారా కూడా రైతులకు సాగు పద్ధతులు, విత్తన రకాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు చేపట్టినట్లు వివరించారు.రైతులకు ఉచిత విద్యుత్ అందించడం, ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం వంటి కార్యక్రమాలను గతంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిందని ఆది శ్రీనివాస్ అన్నారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా రైతుల సంక్షేమం కోసం అనేక చర్యలు తీసుకుంటోందని తెలిపారు. రెండు లక్షల రూపాయల వరకు పంట రుణమాఫీ పథకం ద్వారా రాష్ట్రంలో 25.25 లక్షల రైతు కుటుంబాలకు రూ.20,650 కోట్ల మేర ప్రయోజనం చేకూర్చినట్లు పేర్కొన్నారు.రైతును రాజుగా చేయాలన్నదే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, రైతు పండించిన పంటకు గిట్టుబాటు ధర లభించేలా ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని చెప్పారు. నకిలీ విత్తనాలను అరికట్టడంతో పాటు నాణ్యమైన విత్తనాలు రైతులకు అందేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రైతులను ఇబ్బందులకు గురిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు..ధాన్యం కొనుగోలు కేంద్రాలకు రైతులు నిబంధనలకు అనుగుణంగా, 17 శాతం తేమ పరిమితిని దృష్టిలో ఉంచుకుని ధాన్యాన్ని తీసుకురావాలని ఆది శ్రీనివాస్ సూచించారు. పీఏసీఎస్, ఐకేపీ కేంద్రాల నిర్వాహకులకు రైతులు సహకరించాలని కోరారు. బహిరంగ మార్కెట్‌లో మద్దతు ధర కంటే ఎక్కువ ధర లభిస్తే రైతులు అక్కడ విక్రయించుకోవచ్చని, ఆశించిన ధర లభించని పరిస్థితుల్లో ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలు అండగా ఉంటాయని భరోసా ఇచ్చారు.ధాన్యం కోతలు పూర్తయిన ప్రాంతాల్లో వెంటనే కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని జిల్లా కలెక్టర్‌కు సూచించినట్లు తెలిపారు. సిరిసిల్ల ప్రాంతంలోనూ కొనుగోలు ప్రక్రియ ప్రారంభమైందని, కోతలు పూర్తయిన గ్రామాల్లో దశలవారీగా కేంద్రాలను అందుబాటులోకి తీసుకొస్తామని చెప్పారు. కొనుగోలు ప్రక్రియలో రైతులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వ్యవసాయ శాఖ అధికారులు, కేంద్రాల నిర్వాహకుల దృష్టికి తీసుకురావాలని, తన దృష్టికి వచ్చిన సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించే బాధ్యత తీసుకుంటానని ఆది శ్రీనివాస్ హామీ ఇచ్చారు. రైతులు పండించిన ప్రతి పంటకు తగిన గిట్టుబాటు ధర లభించేలా, సన్న వడ్లకు బోనస్‌తో సహా ప్రభుత్వ ప్రయోజనాలు అందేలా కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలి

-పది వేలు రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలి.

-పట్టా పాస్ బుక్ నుంచి వెంచర్ల రిజిస్ట్రేషన్ కొరకు ఎదురు చూస్తున్న ప్రజలు.


-తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్.



సూర్యాపేట జిల్లా అక్టోబర్ 28 , తెలంగాణ పత్రిక


తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారుల సమస్యలు పరిష్కరించాలని పది వేలు రూపాయలు కట్టిన ఎల్ఆర్ఎస్ పై ప్రభుత్వం ఇప్పటికైనా స్పష్టత ఇవ్వాలని తెలంగాణ రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు, పంతంగి వీరస్వామి గౌడ్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సూర్యాపేట జిల్లా కేంద్రం నుండి విలేకరులతో మాట్లాడారు. పాత వెంచర్ల ప్లాట్ల రిజిస్ట్రేషన్ కొరకు ఎదురుచూస్తున్న ప్రజలు ప్రభుత్వం పది వేల రూపాయలు మీ సేవ ద్వారా ఎల్ఆర్ఎస్ కొరకు రియల్ ఎస్టేట్ వ్యాపారుల నుండి కట్టించుకొన్న ప్రభుత్వం నేటికీ దానిపై స్పష్టత ఇవ్వలేదన్నారు. పట్టా పాస్ బుక్ పై ఒక ఎకరం రెండు ఎకరాలు లోపు ఉన్న భూములను నాలా కన్వెన్షన్ మీద ప్లాట్ నెంబర్లు వేసి రిజిస్ట్రేషన్ చేసే విధంగా ప్రభుత్వం నూతన జీవో జారీ చేయాలని డిమాండ్ చేశారు. పేదలు వారి కుటుంబ అవసరాల నిమిత్తం,కూతుళ్ళ పెళ్లిళ్ల కోసం ఒక్కొక్క రూపాయి వెనకేసుకొని చిన్నపాటి భూములను కొనుగోలు చేశారన్నారు.అట్టి భూములపై కూడా ప్రభుత్వం రిజిస్ట్రేషన్ చేసేందుకు వెనకాడితే పేదలు మరింత ఆర్థిక కూబిలోకి వెళ్లే ఆస్కారం ఉందన్నారు. ఒక ఎకరం పైబడిన భూములపై నాలా కన్వర్షన్ మీద రిజిస్ట్రేషన్ చేయాలని చెప్పారు. భూముల కొనుగోలుపై రియల్ ఎస్టేట్ వ్యాపారులు అప్పులు తెచ్చి పెట్టుబడులు పెట్టి నేడు దీన స్థితికి దిగజారారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయేతర భూమిని తమ అవసరాల కోసం గ్రామపంచాయతీ పట్టా పాస్ బుక్ నుండి లేఔట్లలో ప్లాట్లకు నెంబర్ వేసి రిజిస్ట్రేషన్ చేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దానిని కూడా పునరాలోచించి యజమానులు తమకి అవసరం ఉన్నంత వరకే అమ్ముకునే వెసలుబాటు గతంలో ఉన్నట్లే కల్పించాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆందోళన చెందుతున్నారు అని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. హైదరాబాదు జిహెచ్ఎంసి పరిధిలో వంద గజాల ప్లాట్ లకు 18 వెడల్పు 20 వెడల్పు ఉన్నటువంటి ప్లాట్లకు పరిమిషన్ ఇవ్వడం లేదు అని ప్రభుత్వం పై మండిపడ్డారు. ప్రభుత్వం వీటిపై సానుకూల నిర్ణయం తీసుకోకపోతే కొందరు ఆత్మహత్య చేసుకునే పరిస్థితుల్లో కూడా ఉన్నారని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. సూర్యాపేట జిల్లాలో 14వ వార్డు లొ కృష్ణ కాలనీలో గత 20 సంవత్సరాల క్రితమే 8 గంటల స్థలం రిజిస్ట్రేషన్ ఆఫీస్ కోసం ప్రభుత్వానికి రిజిస్ట్రేషన్ చేయడం జరిగిందని పంతంగి వీరస్వామి గౌడ్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 142 సబ్ రిజిస్టర్ కార్యాలయాలకు కేవలం కొన్ని మాత్రమే సొంత భవనాలు ఉన్నాయన్నారు. మిగతావి అద్దె భవనాలకు ఉంటున్నాయి అన్నారు. కావున అన్ని రిజిస్ట్రేషన్ కార్యాలయాలకు పక్కా సొంత భవనాలు ఏర్పాటు చేయాలని అన్నారు. నూతన భవనాలు ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు. ధరణి వెబ్సైట్లో పాత డిజిటల్ ను యాప్ తీసేసారు.అలా తీయడం వల్ల రైతులకు పేర్లు ఆన్లైన్లో రావట్లేదు వాటిని కూడా రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి పంత ంగి వీరస్వామి గౌడ్ అన్నారు. పది వేల రూపా యలు కట్టిన ఎల్ ఆర్ ఎస్ ను పరిష్కరించాలి అన్నారు. వెంచర్ల ప్లాట్లను నాలా కన్వెన్షన్ కింద రిజిస్ట్రేషన్ అయ్యేటట్టు దీనిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు పునరాలోచించి మరో నూతన జీఓని విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట సూర్యాపేట రియల్ ఎస్టేట్ జిల్లా అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్, రాష్ట్ర కార్యదర్శి అమరవాది శ్రావణ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ గౌరవ సలహాదారుడు మాదిరె డ్డి గోపాల్ రెడ్డి జిల్లా కార్యదర్శి అయితగాని మల్ల య్య గౌడ్ వెంకన్న ఆకుల మారయ్య గౌడ్, రాష్ట్ర కార్యదర్శి, ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ పట్టణ కార్య దర్శి పట్టేటి కిరణ్ రాపర్తి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీగా సాగర్ల శివరావు



చిలుకూరు,అక్టోబర్ 28 , తెలంగాణ పత్రిక:

రాష్ట్ర రేషన్ డీలర్ల సంక్షేమ సంఘం జాయింట్ సెక్రటరీగా చిలుకూరు మండలం అర్లేగూడెం గ్రామ రేషన్ డిలర్ సాగర్ల శివరావు నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు నాయకోటి రాజు ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ప్రకటించిన నూతన కార్యవర్గంలో శివరావుకు ఈ బాధ్యతలు అప్పగించారు.శివరావు నియామకం పట్ల చిలుకూరు మండల రేషన్ డీలర్లు హర్షం వ్యక్తం చేస్తూ ఆయనకు అభినందనలు తెలిపారు. జిల్లా రేషన్ డీలర్ల అధ్యక్షుడు కనుమర్లపూడి శ్రీనివాసరావు, కార్యదర్శి ఖాజా మొయినుద్దీన్, కోదాడ ఐఎంజీ ప్రెసిడెంట్ ఆంజనేయులు, మండల రేషన్ డీలర్ల అధ్యక్షుడు పూర్ణచంద్రరావు, మండల ట్రెజరర్ నాగేశ్వరరావు,రెమిడాల ఆనందరావు, తిపిరిశెట్టి దశరథ, గూగులోతు నాగేశ్వరరావు, గజ్జి వెంకటేశ్వర్లు, నక్క నాగరాజు, శ్రీను, వెంకయ్య, వేమూరి పద్మావతి కృష్ణయ్య తదితరులు శివరావుకు శుభాకాంక్షలు తెలిపారు.రాష్ట్రస్థాయి కార్యవర్గంలో బాధ్యతలు చేపట్టిన శివరావు రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర కమిటీకి సాగర్ల శివరావు కృతజ్ఞతలు తెలిపారు.



అడవుల సంరక్షణతో పాటు జలవనరుల సద్వినియోగం చేసుకోవాలి







-ప్రజల తాగునీటి అవసరాలే లక్ష్యం

-అటవీ ప్రాంతాల్లో పర్యటించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

రాజన్న సిరిసిల్ల, తెలంగాణ పత్రిక అక్టోబర్ 28:

జిల్లాలోని కొనరావుపేట మండలం మరిమడ్ల, రుద్రంగి మండలం మానాల అటవీ ప్రాంతాల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్. పర్యటించారు. అటవీ ప్రాంతాల్లో సహజంగా లభించే జలవనరులు, వాగులు, చెరువులను పరిశీలిస్తూ వాటిని ప్రజల అవసరాలకు అనుగుణంగా ఎలా సద్వినియోగం చేసుకోవచ్చనే అంశాలపై అధికారులతో చర్చించారు. మరిమడ్లలోని జలవాగు నుంచి గ్రామానికి తాగునీరు అందించే అవకాశాలతో పాటు కొండెం చెరువు, ఊర చెరువు, బోటిమే జలవనరు తదితర ప్రాంతాలను పరిశీలించారు. అటవీ ప్రాంతాల్లో లభించే సహజ జలవనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడం ద్వారా గ్రామీణ ప్రజల తాగునీటి అవసరాలను తీర్చడంతో పాటు నీటి నిల్వలను పెంపొందించే అవకాశాలను అధికారులు వివరించారు. అడవుల్లో సహజంగా ప్రవహించే వాగులు, వంకలు, నీటి కుంటలు ప్రకృతి ప్రసాదించిన అమూల్యమైన సంపద అని, వాటిని సంరక్షించుకుంటూనే భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందని ఈ పర్యటన ప్రాధాన్యతను చాటిచెప్పింది. నీటి వనరుల పునరుద్ధరణ, వర్షపు నీటి సంరక్షణ, తాగునీటి లభ్యత పెంపు వంటి అంశాలపై సమగ్ర ప్రణాళికతో ముందుకు సాగాల్సిన అవసరాన్ని గుర్తించారు. ప్రజలకు తాగునీటి ఇబ్బందులు లేకుండా చూడటంతో పాటు అటవీ పర్యావరణానికి ఎలాంటి నష్టం కలగకుండా తగిన చర్యలు చేపట్టాలని అధికారులతో చర్చించారు. సంబంధిత శాఖల సమన్వయంతో క్షేత్రస్థాయిలో పరిస్థితులను అధ్యయనం చేసి, సాధ్యమైన పరిష్కారాల దిశగా చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించారు.ఈ పర్యటనలో డీఎఫ్‌వో సత్యనారాయణ, ఎఫ్‌ఆర్‌వో మాధవి సీతల్, ఇరిగేషన్ శాఖ అధికారులు పాల్గొన్నారు.







నీళ్లు రావాయే.. బాటిళ్లే దిక్కాయే..!

-సర్కారు బడుల్లో నీళ్ల తిప్పలు..

-హైదరాబాద్ పరిధిలోని 2,531 ప్రభుత్వ పాఠశాలల్లో నీటి కొరత

తెలంగాణ పత్రిక, (అక్టోబర్ 28) హైదరాబాద్ :

ఎండల తీవ్రత, భూగర్భజలాల మట్టం పడిపోవడం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఇబ్బందులు తెచ్చిపెడుతోంది. హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల పరిధిలోని 2,531 ప్రభుత్వ పాఠశాలల్లో తాగునీటి కొరత నెలకొంది. జలమండలి సరఫరా సరిపోకపోవడం, బోర్లు ఎండిపోవడం, కొన్ని చోట్ల ఆర్వో ప్లాంట్లు పనిచేయకపోవడంతో విద్యార్థులకు తాగునీరు అందించడం ఉపాధ్యాయులకు సవాలుగా మారింది. రంగారెడ్డి, మేడ్చల్ జిల్లాల్లోని కొన్ని ప్రాంతాలకు మూడు రోజులకోసారి మాత్రమే నీరు సరఫరా అవుతుండటంతో పాఠశాలల్లో సమస్య మరింత తీవ్రమవుతోంది. మేడ్చల్, కుత్బుల్లాపూర్, శేరిలింగంపల్లి, ఎల్బీనగర్, రాజేంద్రనగర్, ఉప్పల్ నియోజకవర్గాల్లోని పలు పాఠశాలల్లో బోర్లు అడుగంటాయి. నగరం నడిబొడ్డున ఉన్న ఖైరతాబాద్, బషీర్‌బాగ్, ఆబిడ్స్ ప్రాంతాల్లోనూ తాగునీటి కొరత తప్పడం లేదు. ఎం.ఎస్. మక్తాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు జలమండలి కనెక్షన్ ఉన్నప్పటికీ, నీటిని నిల్వ చేసుకునేందుకు సంపు లేకపోవడంతో దాని ప్రయోజనం అందడం లేదు. దాతలు ఏర్పాటు చేసిన ఆర్వో ప్లాంట్ ద్వారా బోరు నీటిని శుద్ధి చేసి విద్యార్థులకు అందించేవారు. అయితే, ఇటీవల ఆ ప్లాంట్ కూడా మరమ్మతులకు గురైంది. బషీర్‌బాగ్‌లోని మహబూబియా ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల, ఆలియా ఉన్నత పాఠశాలల్లో బోరు నీరే ప్రధాన ఆధారం. ఆలియా పాఠశాలకు నల్లా కనెక్షన్ ఉన్నా తగినంత నీరు రావడం లేదు. దీంతో విద్యార్థులు ఇంటి నుంచే తాగునీరు తెచ్చుకోవాలని ఉపాధ్యాయులు సూచిస్తున్నారు.

-విద్యార్థుల సంఖ్య ఎక్కువ.. నీరు తక్కువ

నాగారం పరిధిలోని రాంపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలల్లో కలిపి సుమారు 850 మంది విద్యార్థులు చదువుతున్నారు. రోజుకు దాదాపు 3,000 లీటర్ల నీరు అవసరం కాగా, జలమండలి సరఫరా సరిపోవడం లేదు. బోరు ఉన్నప్పటికీ భూగర్భజలాలు తగ్గడంతో సంపులోకి నీరు చేరడం లేదు. దీంతో పాఠశాల నిర్వాహకులు ట్యాంకర్లను ఆశ్రయిస్తున్నారు. దమ్మాయిగూడలోని ప్రభుత్వ ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో సుమారు 800 మంది విద్యార్థులున్నారు. వీరికి రోజుకు 2,500 లీటర్ల నీరు అవసరం. బోరు నుంచి నీటిని తోడేందుకు మోటారు పది నిమిషాలు నడిపితే, మళ్లీ నీరు రావడానికి మరో పది నిమిషాలు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది.

-ట్యాంకర్ల కోసం రోజూ ఖర్చు

దుండిగల్ పరిధిలోని బౌరంపేట ప్రాథమిక, ఉన్నత పాఠశాలలకు జలమండలి నల్లా కనెక్షన్ లేదు. అక్కడి బోరు పూర్తిగా ఎండిపోవడంతో తాగునీరు, మరుగుదొడ్లు, ఇతర అవసరాల కోసం ప్రైవేటు ట్యాంకర్లపైనే ఆధారపడుతున్నారు. ఇందుకోసం రోజుకు రూ.700



నుంచి రూ.1,000 వరకు ఖర్చు చేయాల్సి వస్తోంది. శంషాబాద్ జడ్పీ ఉన్నత పాఠశాలలో అధికారులు నల్లా కనెక్షన్ ఏర్పాటు చేసినా నీరు రావడం లేదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కిష్టారెడ్డి తెలిపారు. దీంతో సొంతంగా బోరు వేయించి, వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేసి విద్యార్థులకు శుద్ధి చేసిన నీటిని అందిస్తున్నామని చెప్పారు. మారేడ్‌పల్లి, అడ్డగుట్ట ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో సుమారు 900 మంది విద్యార్థులు చదువుతున్నారు. ఈ రెండు పాఠశాలల్లోనూ జలమండలి నీరు తక్కువ ఒత్తిడితో సరఫరా అవుతోంది. మరుగుదొడ్ల అవసరాలకు సైతం నీరు సరిపోకపోవడంతో ఇటీవల పవర్ బోర్లు వేయించారు. అయినప్పటికీ అవసరాలకు తగినంత నీరు అందడం లేదు. దీంతో విద్యార్థులకు తాగునీటి తోపాటు రోజువారీ అవసరాల కోసం నీటిని సమకూర్చడం పాఠశాలల యాజమాన్యాలకు భారంగా మారింది.

మధ్యాహ్న భోజన కార్మికుల ధర్నా

-పదివేల రూపాయల హామీని అమలు చేయాలి

-ఎమ్మెల్యే పోచారంకు వినతిపత్రం ఇచ్చిన ఏఐటియుసి నాయకులు

తెలంగాణ పత్రిక బాన్సువాడ అక్టోబర్ 28

తెలంగాణ రాష్ట్ర మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్ యూనియన్ ఎఐటియుసి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్త పిలుపుమేరకు బుధవారం బాన్సువాడ పట్టణ కేంద్రం లోని అంబేద్కర్ చౌరస్తా నుండి ర్యాలీగా బయలుదేరి స్థానిక ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి ఇంటి వద్ద ధర్నా నిర్వహించి డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని బాన్సువాడ శాసనసభ్యులు, వ్యవసాయ శాఖ సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి ఇవ్వడం జరిగింది, వంట కార్మికుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన హామీ ఇవ్వడం జరిగిం ది, ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు దుబాస్ రాములు



మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెండింగ్లో ఉన్న జూన్ జూలై ఆగస్టు పెండింగ్ వంట బిల్లులు వెంటనే విడుదల చేయాలి, సెంట్రలైజ్ కిచెన్ విధానం రద్దు చేయాలి అని ఆయన తెలిపారు, కాంగ్రెస్ అధికారం లోకి వచ్చిన తర్వాత వంట కార్మికులకు పదివేల రూపాయలు ఇస్తానన్న ఎన్నికల హామీని వెంటనే అమలు చేయాలని కోడిగుడ్లను, గ్యాస్ మరియు నిత్యవసర వస్తువులను ప్రభుత్వమే సరఫరా చేయా లని ఆయన ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు తెలియ జేశారు వంట



కార్మికులకు గుర్తింపు కార్డులు డ్రెస్ కోడ్ అమలు చేయాలని తెలియ జేశారు. వంట కార్మికులకు ప్రమాద బీమా పథకం అమలు చేయా లని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో మంద శంకర్, చెన్నం సురేష్, కమ్మరి రాము లు, కూసుకుంట్ల సాయిలు, బాల్‌రాజ్, ఎస్ స్వరూప, కృష్ణవేణి, సావిత్రి, నాగ గౌడ్, కిషన్, ఎండి హుస్సేన్ బి, సువర్ణ. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ప్రమోషన్ తో బాధ్యతలు పెరుగుతాయి

- ఎస్పీ నరసింహ

-నలుగురు కానిస్టేబుళ్లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసిన ఎస్పీ

-ప్రజల మన్ననలు పొందేలా విధులు నిర్వర్తించాలి - ఎస్పీ



సూర్యాపేట, అక్టోబర్ 28 ,తెలంగాణ పత్రిక :

సూర్యాపేట జిల్లాలో ఆర్మూడ్ రిజర్వ్ నందు కానిస్టేబుళ్లుగా పని చేస్తున్న రాంబాబు, రామారావు, అశోక్, బషీర్ లు నలుగురు ఏఆర్ హెడ్ కానిస్టేబుళ్లుగా పదోన్నతి పొందారు. ఈ మేరకు బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ కె.నరసింహ ఐపీఎస్ ప్రమోషన్ పొందిన హెడ్ కానిస్టేబుళ్లకు ప్రమోషన్ ఉత్తర్వులు అందజేసి, మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు. ఉద్యోగోన్నతితో పాటు బాధ్యతలు పెరుగుతాయని, బాధ్యతలకు అనుగుణంగా విధుల నిర్వహణలో అప్రమత్తంగా ఉండి ప్రజలకు ఉత్తమ సేవలు అందించి ప్రజల మన్ననలు పొందాలని, పోలీస్ శాఖకు మంచి పేరు తేవాలని కోరారు. క్రమశిక్షణతో మెలగాలని, తోటి సిబ్బందిని గౌరవించాలని, సమన్వయంతో ముందుకెళ్లాలని సూచించారు. ఆరోగ్యం పట్ల, కుటుంబాల పట్ల జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు. ఎస్పీ వెంట అదనపు ఎస్పీ రవీందర్ రెడ్డి, ఆర్మూడ్ డీఎస్పీ నరసింహా చారి, ఆర్ఐ ప్రవీణ్ కుమార్, పోలీస్ సంఘం అధ్యక్షులు రమేష్, కార్యదర్శి కిరణ్, సిబ్బంది ఉన్నారు.

హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ బి ఆర్ ఎస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా లక్ష్మీనరసింహారెడ్డి పేరు పరిశీలనలో

-ఉన్నత విద్యావంతుడు గ్రామ అభివృద్ధిలో తనదైన ముద్ర సర్పంచుల సమస్యలపై పోరాటం ప్రజాసేవలో ప్రత్యేక గుర్తింపు

కల్వకుర్తి అక్టోబర్ 28 తెలంగాణ పత్రిక



హైదరాబాద్ రంగారెడ్డి మహబూబ్నగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో బి ఆర్ ఎస్ పార్టీ సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు లక్ష్మీ నరసింహ రెడ్డి పేరు పరిశీలనలో ఉన్నట్లు సమాచారం అభ్యర్థిపై పార్టీ అధికార ప్రకటన వెలువడవలసి ఉన్నది లక్ష్మీ నరసింహ రెడ్డి న్యాయ శాస్త్రం జర్మలిజం కంప్యూటర్ విభాగంలో మాస్టర్స్ పట్టాలు పొందినట్లు సమాచారం 2019 నుంచి 2024 వరకు కడ్తాల్ గ్రామపంచాయతీ సర్పంచిగా పనిచేసిన ఆయన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని 18 రాష్ట్రాల ప్రజాప్రతినిధులు అధికారులు మల్టీవుల ప్రతినిధులు గ్రామాన్ని సదర్శించారని చెబుతున్నారు సర్పంచుల సంఘం అధ్యక్షుడిగా గ్రామ పంచాయతీల సమస్యలు సర్పంచుల హక్కులు పెండింగ్ బిల్లులపై పోరాటం చేశారని సమాచారం బిల్లుల విడుదల అప్పటి గవర్నర్ సిహెచ్ రాధాకృష్ణన్ ను కలసి వినతి పత్రం సమర్పించారని తెలిపారు సేవా కార్యక్రమంలో పాటు బి ఆర్ ఎస్ రాష్ట్ర మీడియా ప్యానలిస్టుగా టీవీ చర్చలలో పాల్గొంటూ రాష్ట్ర ప్రభుత్వ విధానాలు వైఫల్యాలపై తన అభిప్రాయాలు వెల్లడిస్తున్నారని సమాచారం.

నూతన గౌడ సంగం కార్యవర్గం ఏర్పాటు



కామారెడ్డి, అక్టోబర్ 28 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లాదోమకొండ మండలం సంగమేశ్వర్ గ్రామం నూతన గౌడ సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా బుధవారం ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నుకోబడిన గౌడ సంఘం అధ్యక్షుడు అధ్యక్షుడు గా గుర్రపు సాయ గౌడ్ ఉప అధ్యక్షుడు గా గుర్రపు చిన్న నారా గౌడ్ కార్యదర్శిగా గుర్రపు పెద్ద శ్రీనివాస్ గౌడ్, కార్యవర్గ సభ్యులుగాపల్లె రామ స్వామి గౌడ్ ,గుర్రపు బాల గౌడ్ గా ప్రకటించారు. ఈ సంఘ సమావేశంలో మరియు నూతన కార్యవర్గ సభ్యుల ఎన్నికలో గ్రామ గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా బిజినెస్

పట్టభద్రుల ఓటరు నమోదు, ఎస్ఐఆర్ ప్రక్రియ వేగవంతం చేయాలి

-రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష..
పెండింగ్ పనులు గడువులోగా పూర్తి చేయాలని ఆర్డీఓ ఆదేశం

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

పట్టభద్రుల ఓటరు నమోదు, ప్రత్యేక సమగ్ర ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియను నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని చేవెళ్ల డివిజన్ ఆర్డీఓ, ఈఆర్ఓ అధికారులు సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. 53-చేవెళ్ల అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియపై రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమీక్ష నిర్వహించి, పనుల పురోగతిని పరిశీలించారు. ఈ సందర్భంగా మండలాల వారీగా ఓటర్ల జాబితా సవరణ పురోగతి, నోటీసుల జారీ, విచారణలు, ఓటరు వివరాల ధ్రువీకరణ తదితర అంశాలపై సమీక్షించారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా అందిన ఫారం-6, ఫారం-7, ఫారం-8 దరఖాస్తులను ఏఈఆర్ఓ లాగిన్‌లలో పరిశీలించి, సంబంధిత బీఎల్ఓ లాగిన్‌లకు కేటాయించాలని సూచించారు. పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను



త్వరితగతిన పరిష్కరించి, ప్రక్రియను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.

పట్టభద్రుల ఓటరు నమోదుపై ప్రత్యేక దృష్టి

పట్టభద్రుల నియోజకవర్గ ఓటర్ల నమోదు కోసం చేపడుతున్న డి-నోవో ప్రక్రియపై అధికారులు రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. అర్హులైన పట్టభద్రులు ఓటరుగా నమోదు చేసుకునేలా విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. దరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, ధ్రువీకరణలో ఎలాంటి జాప్యం జరగకుండా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. పట్టభద్రుల ఓటరు నమోదుకు నవంబర్ 5, 2026 చివరి తేదీగా పేర్కొన్నారు.

క్షేత్రస్థాయిలో విస్తృత ప్రచారం చేపట్టాలి

గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డుల పరిధిలో విస్తృత ప్రచారం నిర్వహించి, అర్హులైన పట్టభద్రులను గుర్తించి ఓటర్లుగా నమోదు చేయించాలని అధికారులు సూచించారు. ఈ ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎంపీడీఓలు, మున్సిపల్ కమిషనర్లు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. ఓటరు నమోదు ప్రాధాన్యతపై ప్రజల కు అవగాహన కల్పిస్తూ, రాజకీయ పార్టీల ప్రతి నిధుల సహకారం తీసుకోవాలని తెలిపారు. ఎస్ఐఆర్ ప్రక్రియతో పాటు పట్టభద్రుల ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని ఆర్డీఓ, ఈఆర్ఓ అధికారులు సూచిం చారు. ఓటర్ల జాబితాలో తప్పులు లేకుండా, అర్హులైన ప్రతి ఒక్కరికీ అవకాశం కల్పించేలా క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని స్పష్టం చేశారు.

రేషన్ బియ్యం సరఫరాలో నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

-ఎంఎల్ఎస్ పాయింట్ల పనితీరుపై అధికారుల నిఘా
-నిల్వలు, రికార్డుల్లో తేడాలు ఉండకూడదు
అదనపు కలెక్టర్ చంద్రారెడ్డి,

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 28 (తెలంగాణ పత్రిక)

రంగారెడ్డి జిల్లా ప్రజా పంపిణీ వ్యవస్థలో రేషన్ బియ్యం సరఫరాను మరింత పటిష్టంగా నిర్వహిం చాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకు ండా సకాలంలో బియ్యం పంపిణీ జరిగేలా చూడాలని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) కె. చంద్రారెడ్డి అధికారులను ఆదేశించారు. బియ్యం రవాణా, నిల్వలు, పంపిణీ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావులేకు ండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ



సందర్భంగా మాట్లాడుతూ, ఎంఎల్ఎస్ పాయింట్ల నుంచి రేషన్ దుకాణాలకు బియ్యం తరలింపును నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ప్రతి కేంద్రంలో ఉన్న బియ్యం నిల్వల వివరాలను ప్రతిరోజూ నవీకరించాలని, రికార్డులను క్రమబద్ధంగా నిర్వహించాలని ఆదేశించారు. రానున్న రోజుల్లో ఎల్‌నినో ప్రభావంతో బియ్యానికి డిమాండ్ పెరిగే అవకాశాలను దృష్టిలో ఉంచుకుని ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు సూచించారు. బియ్యం నిల్వలు, రికార్డుల వివరాలు సరిపోలేలా చూడాలని, సరఫరాలో ఎలాంటి అంతరాయం కలగకుండా నిరంతరం పర్యవేక్షించాలని పేర్కొన్నారు. జిల్లాలోని ఎంఎల్ఎస్ పాయింట్లను ఆకస్మికంగా తనిఖీ చేస్తామని అదనపు కలెక్టర్ తెలిపారు. తనిఖీల్లో అక్రమాలు, అవకతవకలు బయటపడినా, విధుల్లో నిర్లక్ష్యం కనిపించినా సంబంధిత బాధ్యులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రజా పంపిణీ వ్యవస్థ పారదర్శకంగా, సమర్థవంతంగా పనిచేసేలా ప్రతి అధికారి తన బాధ్యతను సక్రమంగా నిర్వర్తించాలని ఆయన స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఎం సివిల్ సప్లయ్స్ ఎస్. స్వప్న, పి. రాము, ఏఎం (అకౌంట్స్), వివిధ ఎంఎల్ఎస్ పాయింట్ల ఇన్‌చార్జులు పాల్గొన్నారు.

రాష్ట్రంలో 365 కరవు మండలాలు ప్రకటన సహాయక చర్యలపై కలెక్టర్లకు ప్రభుత్వం ఆదేశాలు

తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్

తెలంగాణలో కరవు మండలాలను ప్రభుత్వం ప్రకటి ంచింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 365 మండలాల్లో కరవు ప్రభావం ఉన్నట్లు వెల్లడించింది. ఈ ప్రాంతాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ఆదేశించింది. రాష్ట్రంలోని 31 జిల్లాల్లోని 365 మం డలాల్లో కరవు ప్రభావం ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటి ంచింది. 111 మండలాల్లో తీవ్రంగా, 254 మండ లాల్లో మధ్యస్తంగా కరవు ఉన్నట్లు నిర్ధారించింది. వర్షపాతం 17 శాతం లోటు నమోదు కాగా, ఖరీఫ్‌లో వరి సాగు విస్తీర్ణం 18 శాతం తగ్గినట్లు వెల్లడించింది. కరవు మండలాల్లో సహాయక చర్యలు చేపట్టాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. రైతులను ఆదుకో వడంతో పాటు రుణాల రికవరీ కోసం ఒత్తిడి తేకుండా బ్యాంకులను కోరాలని కలెక్టర్లకు సీఎస్ తెలిపారు. కరవు సాయం కోసం వారం రోజుల్లో కేంద్రానికి వివరాలు పంపాలని విపత్తు నిర్వహణ శాఖను ప్రభుత్వం ఆదేశించింది. ఎల్‌నినో ప్రభావ ంతో రాష్ట్రవ్యాప్తంగా 31 జిల్లాల్లోని 365 మండలాల్లో కరవు పరిస్థితులు ఉన్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. రాష్ట్రంలో 111 మండలాల్లో తీవ్రంగా, మరో 254 మండలాల్లో మోస్తరుగా ప్రభావం ఉందని వెల్లడిం చింది. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు, క్షేత్రస్థాయి పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని కలెక్టర్లు పంపిన ప్రతిపాదనలను ఈ నెల 23న జరిగిన మంత్రివర్గ ఉపసంఘం చర్చించింది.

వర్షపాతం లోటు 17 శాతం

జూన్ 1 నుంచి సెప్టెంబర్ 30 వరకు వర్షపాతం, ప్రతీ మండలంలోని 10 శాతం గ్రామాల్లో భూగర్భ జలాలు, పంటల పరిస్థితులను పరిగణనలోకి తీసుకు న్నారు. ఎల్‌నినో పరిస్థితులు, బంగాళాఖాతంలో



అల్పపీడనాలు బలహీనపడటం, సుదీర్ఘ కాలం పొడి వాతావరణం, నైరుతీ రుతుపవనాల పై తీవ్ర ప్రభా వం చూపినట్లు ప్రభుత్వం తెలిపింది. రాష్ట్రంలో 740.6 మిల్లీమీటర్ల సాధారణ వర్షపాతం ఉండగా, 17 శాతం లోటుతో 615.5 మిల్లీ మీటర్ల వర్షమే కురిసిందని వెల్లడించింది. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో ఖరీఫ్ సాగు కోటీ 39 లక్షల 28వేల ఎకరాల్లో జరగాల్సి ఉండగా, కోటీ 26 లక్షలకే పరిమితమైంది. వరి సాగు 18 శాతం తగ్గింది. వరిసాగు 69 లక్షల 19వేల ఎకరాల నుంచి 57 లక్షల ఎకరాలకు తగ్గి ంది. రాష్ట్రంలోని మేజర్, మైనర్ రిజర్వాయర్ల సామ ర్థ్యం 585 టీఎంసీలు కాగా 179.63 టీఎంసీలే ఉన్న ట్లు ప్రభుత్వం తెలిపింది. తాగు, సాగు నీరు, విద్యుత్, పశుగ్రాసానికి తీవ్రమైన కొరత ఏర్పడే పరిస్థితులు ఉన్నట్లు కలెక్టర్లు ప్రభుత్వానికి నివేదిక పంపించారు. నిరంతరం పర్యవేక్షణ నివేదికలు పరిశీలించిన కేబినె ట్ సబ్‌కమిటీ 365 కరవు మండలాలు ప్రకటిం చాలని ప్రభుత్వానికి సిఫార్సు చేసింది. మంత్రివర్గ ఉపసంఘం సిఫార్సులను ఆమోదించిన ప్రభుత్వం కరవు మండలాలను ప్రకటిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. కరవు మండలాలుగా ప్రస్తుతం గుర్తించని మండలాల్లో పరిస్థితులను నిరంతరం పర్యవేక్షిం చాలని రానున్న రోజుల్లో ప్రభావం ఎక్కువైతే వాటిని కూడా చేరుస్తూ అనుబంధ నోటిఫికేషన్ ఇవ్వనున్నట్లు ఉత్తర్వుల్లో సీఎస్ సంజయ్ జాజు తెలిపారు.

వెంటనే సహాయక చర్యలు


కరవు మండలాల్లో వెంటనే సహాయక చర్యలను ప్రారంభించాలని కలెక్టర్లను ప్రభుత్వం ఆదేశించింది. పెట్టుబడి సాయం, తాగునీటి సరఫరా మెరుగుప రచడం, పశుగ్రాసం సమకూర్చడం అవసరమైతే పశు శిబిరాలు నిర్వహించడం, వీబీజీ రామ్‌జీ పథకం ద్వారా ఉపాధి కల్పించడం వంటి చర్యలు చేపట్టాలని ఉత్తర్వుల్లో ప్రభుత్వం పేర్కొంది. బ్యాంకర్లతో సమా వేశాలు పెట్టి వ్యవసాయ రుణాలు రీస్ట్రక్చర్ చేయిం చాలని రుణాల కోసం ఒత్తిడి చేయకుండా చర్యలు తీసుకోవాలని కలెక్టర్లకు తెలిపింది.కేంద్ర సాయం అందిన నెల రోజుల్లో నష్టపోయిన రైతుల బ్యాంకు ఖాతాల్లో ఇన్‌పుట్ సబ్సిడీ జమ చేయాలని వ్యవసాయ శాఖను ఆదేశించింది. ఎన్డీఆర్ఎఫ్ నిధుల నుంచి సాయం ఇవ్వాలని వారం రోజుల్లో కేంద్ర వ్యవసాయ, హోం శాఖలకు మెమోరాండం ఇవ్వాలని ప్రణాళిక, విపత్తు నిర్వహణ శాఖలను ప్రభుత్వం ఆదేశించింది. వ్యవసాయ, పశుసంవర్ధక, పౌరసరఫరాల శాఖల సమన్వయంతో సహాయక చర్యలను చేపట్టాలని కలె క్టర్లను ఆదేశించింది.

రూ. 20 వేల కోట్ల ప్రత్యేక కరవు ప్యాకేజీ

కేంద్ర పరిశీలన బృందాన్ని పంపించాలని ఎన్డీఆర్ఎఫ్ నిధులతో పాటు రూ.20 వేల కోట్ల ప్రత్యేక కరవు ప్యాకేజీ ఇవ్వాలని కేంద్రాన్ని కోరుతూ ఇప్పటికే శాసనసభ తీర్మానం చేసింది. రాష్ట్రానికి 1500 మెగా వాట్ల విద్యుత్, ఎరువులు కేటాయించాలని వీబీజీ రామ్‌జీ పథకం కింద అదనంగా 50 పని రోజులు కల్పించాలని, ఎఫ్ఆర్‌బీఎం పరిమితిని 3 నుంచి మూడున్నర శాతానికి పెంచాలని కేంద్రాన్ని అసెంబ్లీ కోరింది.


రూ.20 వేల లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్

తెలంగాణ పత్రిక ప్రతినిధి



యాదాద్రి భువనగిరి పెట్రోల్ బంకు ధ్రువీకరణ పత్రం, డైలీ సేల్స్ రిజిస్టర్ ఇవ్వడానికి ఫిర్యాదుదారుడి నుంచి రూ.20 వేల లంచం డిమాండ్ చేసిన లీగల్ మెట్రాలజీ ఇన్‌స్పెక్టర్ కె. వెంకటేశ్వర్లు, ఆయనకు సహకరించిన ప్రైవేట్ వ్యక్తి కాసారం రవీందర్‌ను అవినీతి నిరోధక శాఖ అధికారులు అరెస్ట్ చేశారు. ఇన్‌స్పెక్టర్ సూచనతో ప్రైవేట్ వ్యక్తి రవీందర్ హైదరాబాద్‌లోని ఎల్‌బీ నగర్ వద్ద ఫిర్యాదుదారుడి నుంచి రూ.20 వేలు స్వీకరిస్తుండగా ముందస్తు సమాచారంతో నిఘా పెట్టిన ఏసీబీ అధికారులు దాడులు చేసి నగదును స్వాధీనం చేసుకున్నారు. ఈ మొత్తంలో ఇన్‌స్పెక్టర్‌కు రూ.15 వేలు, ప్రైవేట్ వ్యక్తికి రూ.5 వేలు చెందేలా ఒప్పందం జరిగినట్లు అధికారులు తెలిపారు. ఇద్దరినీ అదుపులోకి తీసుకుని నాంపల్లిలోని ప్రత్యేక ఏసీబీ కోర్టులో హాజరుపరిచే ప్రక్రియ చేపట్టారు. ప్రభుత్వ ఉద్యోగులు ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ప్రజలు ఏసీబీ టోల్‌ఫ్రీ నంబర్ 1064కు ఫిర్యాదు చేయాలని అధికారులు సూచించారు..

తెలంగాణలో భారీగా ఐఏఎస్ ల బదిలీలు



GOVERNMENT OF TELANGANA
ABSTRACT

IAS – Transfers & Postings and FAC arrangements – Orders - Issued.

GENERAL ADMINISTRATION (SPL-A) DEPARTMENT

G.O.Rt.No.1553 Dated:28.10.2026.

*****

ORDER:

The following transfers & postings and FAC arrangements of IAS Officers are ordered, in the exigency of administration:-

1. Sri Jayesh Ranjan, IAS(1992), Special Chief Secretary to Government, Metropolitan Area & Urban Development (HMDA Limits) is transferred and posted as Special Chief Secretary to Government, EFS & T Department and also placed in FAC of the post of Director General, EPTRI vice Smt. Shailaja Ramaiyer, IAS(1997), transferred
2. Sri Vikas Raj, IAS(1992), Special Chief Secretary to Government, Transport, Roads & Buildings Department is transferred and posted as Special Chief Secretary to Government, Energy Department vice Sri Navin Mittal, IAS(1996), transferred.
3. Smt. A.Vani Prasad, IAS(1995), Special Chief Secretary to Government, YAT&C Department is placed in FAC of the posts of Special Chief Secretary to Government, Sports and Director, Heritage Telangana duly relieving Sri Jayesh Ranjan, IAS(1992) from FAC of the said posts.
4. On transfer, Sri Navin Mittal, IAS(1996), is posted as Special Chief Secretary to Government, PR & RD, RWS & RSAD Department vice Sri M. Dana Kishore, IAS(1996).
5. On transfer, Smt. Shailaja Ramaiyer, IAS(1997), is posted as Principal Secretary to Government, Revenue (Endowments) Department.
6. Sri Rahul Bojja, IAS(2000), Principal Secretary to Government, Revenue (DM) Department is placed in FAC of the post of Principal Secretary to Government, Tribal Welfare Department duly relieving Sri Sabyasachi Ghosh, IAS(1994) from FAC of the said post.


   Sri Rahul Bojja, IAS(2000), shall continue to hold the FAC post of Principal Secretary to Government, BC Welfare Department.
7. Sri Ilambarithi K., IAS(2005), is posted as Secretary to Government, Transport, Roads & Buildings Department vice Sri Vikas Raj, IAS(1992), transferred. The MoS is placed in FAC of the post of Commissioner, Transport.

   Sri Ilambarithi K., IAS(2005), shall continue to hold the FAC post of Secretary to Government, AH,DD&F Department.
8. Sri Sarfaraz Ahmad, IAS(2009), Metropolitan Commissioner, HMDA is placed in FAC of the posts of Secretary to Government, Metropolitan Area & Urban Development (HMDA Limits) and Special Officer for Greater Hyderabad Municipal Corporation, Cyberabad Municipal Corporation and Malkajgiri Municipal Corporation vice Sri Jayesh Ranjan, IAS(1992), transferred.
9. Smt. Shruti Ojha, IAS(2013), is posted as Spl. Secretary to Government, WCD & SC Department.
10. Sri Md. Musharraf Ali Faruqui, IAS(2014), Chairman and Managing Director, Telangana Rythu Power Distribution Company Ltd., is transferred and posted as Director, Health & Family Welfare and placed in FAC of the post of Director, Institute of Health & Family Welfare vice Dr.S.Sangeetha Satyanarayana, IAS(2015), transferred.

    Sri Md. Musharraf Ali Faruqui, IAS(2014), is also placed in FAC of the post of Chairman and Managing Director, Telangana Rythu Power Distribution Company Ltd.

p.t.o.

1. జయేష్ రంజన్ (IAS 1992):
ప్రస్తుతం ఎనీణాూ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్న జయేష్ రంజన్ ను పర్యావరణం, అటవీ, శాస్త్ర సాంకేతిక శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బదిలీ చేశారు. అదనంగా EPTRI డైరెక్టర్ జనరల్ బాధ్యతలు అప్పగించారు. షైలజా రామయ్యర్ ను ఈ బాధ్యతల నుంచి రిలీవ్ చేశారు.
2. వికాస్ రాజ్ (IAS 1992):
రవాణా, రోడ్లు-భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా ఉన్న వికాస్ రాజ్ ను ఇంధన శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీగా బదిలీ చేశారు. నవీన్ మిట్టల్ ను ఈ బాధ్యతల నుంచి రిలీవ్ చేశారు.
3. అవనీ ప్రసాద్ (IAS 1995):
ప్రస్తుతం YAT&C శాఖలో ఉన్న అవనీ ప్రసాద్ కు క్రీడా శాఖ డైరెక్టర్, తెలంగాణ క్రీడా ప్రాధికార సంస్థ డైరెక్టర్ జనరల్ బాధ్యతలను అదనంగా అప్పగించారు.
4. నవీన్ మిట్టల్ (IAS 1996):
రవాణా, రోడ్లు-భవనాలు, రెవెన్యూ శాఖల స్పెషల్ చీఫ్ సెక్రటరీగా నియమితులయ్యారు. ఎం. దానకిషోర్ ను ఈ బాధ్యతల నుంచి రిలీవ్ చేశారు.
5. షైలజా రామయ్యర్ (IAS 1997):
రెవెన్యూ (దేవాదాయ) శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీగా నియమితులయ్యారు.
6. రాహుల్ బొజ్జా (IAS 2000):
గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బాధ్యతలను అదనంగా అప్పగించారు. ప్రస్తుత బీసీ సంక్షేమ శాఖ బాధ్యతలను కొనసాగిస్తారు.
7. ఇలంబరితి కె. (IAS 2005):
రవాణా, రోడ్లు-భవనాల శాఖ కార్యదర్శిగా, అదనంగా రవాణా కమిషనర్ గా నియమితులయ్యారు.
8. సర్ఫరాజ్ అహ్మద్ (IAS 2009):
HMDA మెట్రోపాలిటన్ కమిషనర్ గా, GHMC, మల్కాజిగిరి మున్సిపల్ కార్పొరేషన్ల ప్రత్యేక అధికారిగా అదనపు బాధ్యతలు అప్పగించారు.
9. శృతి ఓజా (IAS 2013):
మహిళా, శిశు సంక్షేమ శాఖ స్పెషల్ సెక్రటరీగా నియమితులయ్యారు.
10. మహమ్మద్ ముషరఫ్ అలీ ఫరూఖీ (IAS 2014):
వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ గా, ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ గా నియమితులయ్యారు.
11. డా. ఎస్. సంగీత సత్యనారాయణ (IAS 2015):
మహిళా, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ గా నియమితులయ్యారు.
12. జితేష్ వి. పాటిల్ (IAS 2016):
TGSPDCL జవీణ గా కొనసాగుతూ, TGREDCO వైస్ చైర్మన్, వీణ గా అదనపు బాధ్యతలు నిర్వహిస్తారు.



-2-

11. On transfer, Dr. S.Sangeetha Satyanarayana, IAS(2015) is posted as Director, WCD & SC vice Smt. Shruti Ojha, IAS(2013), transferred.
12. Sri Jitesh V Patil, IAS(2016), Chairman and Managing Director, TGSPDCL is placed in FAC of the post of Vice Chairman & Managing Director, TGREDCO duly relieving Sri Md. Musharraf Ali Faruqui, IAS(2014) from FAC of the said post.

(BY ORDER AND IN THE NAME OF THE GOVERNOR OF TELANGANA)

SANJAY JAJU
CHIEF SECRETARY TO GOVERNMENT

To
The Officers Concerned.
All the Special Chief Secretaries / Principal Secretaries / Secretaries to Govt.
The Pay and Accounts Officer, Telangana, Hyderabad.
Copy to:
All the Heads of Departments.
The Chief Electoral Officer, Telangana.
All the Collectors and District Magistrates in the State.
The Secretary to GoI, DoP&T, North Block, New Delhi.
The Research Officer, Career Management Division, DOPT, New Delhi.
The Resident Commissioner, Telangana Bhavan, New Delhi-110 001.
The Spl. Chief Secretary to Governor, Lok Bhavan, Hyderabad.
The Accountant General (A&E), Telangana, Hyderabad.
The Prl.Secys./Secy./OSD to Chief Minister.
The PS to Deputy Chief Minister
The PS to all Ministers
The PS to Chief Secretary / Prl. Secretary (Poll.), GAD
The Commissioner of Printing, Stationery & Stores Purchase, Hyderabad.
The Secretary, TS IAS Officers' Institute, DGCR Bldg., Begumpet, Hyd.
The Commissioner of I&PR., Samachar Bhavan, AC Guards, Hyderabad.
The GA (Spl.C / Cabinet) Dept.
SF/SCs

//FORWARDED BY ORDER//

SECTION OFFICER